ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 171 పేజీలు: 10+4 వెల: 6.50

ఆగస్టు 3న ముఖ్యమంత్రి అమెరికా పయనం 2లో

ఆదాయంలో బిఆర్ఎస్ టాప్ ఖర్చులో వైసిపి రెండోస్థానం 7లో

పలు దేశాలలో స్తంభించిన
# ఆన్‌లైన్



మైక్రోసాఫ్ట్ విండోస్ సాంకేతిక లోపంతో ఎయిర్‌పోర్టుల్లో గందరగోళం

విమానాలు నిలిచిపోయి అవస్థలు పడిన ప్రయాణికులు

మార్కెట్లు, బ్యాంకులకు సైతం విఘాతం

పరిస్థితి మెరుగు పడుతోందన్న కేంద్ర ఐటిమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, జులై 19:** మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా అంతర్జాతీయంగా పలు సర్వీసులకు అంతరాయం కలిగింది. సూపర్‌మార్కెట్లనుంచి విమానసర్వీసులు, బ్యాంకింగ్‌కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలిగింది. మైక్రోసాఫ్ట్ కంపెనీలో తలెత్తిన సాంకేతిక విఘాతాలు ప్రపంచ వ్యాప్తంగా పలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. భారత్‌లోని విమాన సర్వీసులన్ని నిలిచిపోయాయి. విస్తారా, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ వంటిసంస్థలు సాంకేతిక సమస్యలు ఎదుర్కొన్నాయి. బుకింగ్, చెక్‌ఇన్,విమాన సర్వీసుల అప్‌డేట్లపై సాంకేతికపర సమాచారం ఇవ్వలేకపోయాయి.కస్టమర్లకు చేతితో రాసిన స్లిప్‌లను మాత్రం అందిస్తున్నారు. మాన్యువల్‌సేవలతో ప్రయాణీకులు ఎయిర్ పోర్టుల్లో తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. బోర్డింగ్‌పాస్‌లు కూడా మాన్యువల్‌గానే పలు సంస్థలు జారీచేసాయి. అంతేకాకుండా ఎయిర్‌పోర్టులకు ముందుగానే వచ్చి మాన్యువల్ పాస్‌లు తీసుకోవాలని తమతమ కస్టమర్లకు అలర్ట్‌లు జారీచేసాయి. >>2




చెన్నై, ఢిల్లీ ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణీకులు పడిగాపులు దృశ్యం

ప్రభుత్వ బడుల్లో
# కొత్త విధానం



శుక్రవారం ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్‌పై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్, డి.సిఎం భట్టి

4వ తరగతినుంచే సెమిరెసిడెన్షియల్ స్కూళ్లు

గురుకులాలన్నీ ఒకేచోట ఉండేలా నిర్మాణాలు

ప్లేస్కూలు తరహాలో అంగన్‌వాడీలో బోధనలు

తొలుత ఒకటి రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్

ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్‌పై సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై19:** ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టతకు సరికొత్త విధానంతో ముందుకెళ్లేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పభుత్వం యోచన చేస్తోంది. ఇదే సమయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌తో సమాంతరంగా ప్రభుత్వ సెమి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాశాఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ పాఠశాలల్లో ప్లేస్కూల్ తరహాలో మూడో తరగతి వరకు బోధించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పై అర్కిటెక్ట్స్ తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో శుక్ర వారంనాడు సమావేశమయ్యారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాస్టర్ ప్లాన్, ఇతర అంశాలపై చర్చించారు. కొడంగల్, మధిర నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ నమూనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు, విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ అంగనవాడీలో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని సూచించారు. నాలుగోతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా ఏర్పాట్లు ఉండాలన్నారు.

మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు, ప్రతిపాదనలు >>2

స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు సన్నద్ధం: సిఎం రేవంత్ 6లో



తాలిపేరు ప్రాజెక్టు 24 గేట్లు ఎత్తివేసినదృశ్యం



శుక్రవారం మేడిగడ్డ వద్ద వరద ఉధృతి

# ప్రాజెక్టులకు వరద బెడద

- భారీవర్షాలతో కృష్ణా, గోదావరి రిజర్వాయర్లకు జలకళ
- తాలిపేరు ప్రాజెక్టు 24గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్, జూరాలకు మొదలైన వరద
- పెద్దవాగుకు భారీ గండితో ఖాళీ అయిన ప్రాజెక్టు
- భద్రాచలం వద్ద 29 అడుగుల ఎత్తులో గోదావరి
- జూరాల నుంచి 37905 క్యూసెక్కుల వరద విడుదల

**హైదరాబాద్, జులై 19,ప్రభాతవార్త:** పశ్చిమ కనుమల్లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు బంగాళఖాతంలో ఓవైపు అల్ప పీనం మరోవైపు వాయుగుండం ఏర్పడటంతో కురుస్తున్న వర్షాల కారణంగా తెలంగాణలో కృష్ణా,గోదావరి నదులు,వాటి ఉపనదులపై ఉన్న జలాశయాలకు జలకళ వచ్చింది. గోదావరి జి9సబ్‌బేసిన్ నుంచి వరద వచ్చి ఉధృతి కొనసాగుతోంది. మధ్యగోదావరినుంచి ఎగువ సబ్‌బేసినలలో పెద్దగా వర్షాలు ఇప్పటివరకు కురువకపోవడంతో మానేరు, మంజీరా,పూర్ణ,ప్రవరా సబ్ బేసిలలోని గోదావరి జలాశయాలు కొద్దిపాటి వరదతో కళాహీనంగా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండంలోని తాలిపేరు ప్రాజెక్టు 24గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు.

చత్తీస్‌గడ్‌లో కురుస్తున్న వర్షాల కారణంగా తాలిపేరు ప్రాజెక్టులోకి 60297 క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతున్నది.అదే జిల్లాలోని చింతవాగు, పగిడి వాగుకూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మరోవైపు గురువారం గండి పడిన పెద్దవాగుప్రాజెక్టునుంచి నీరుపోయి >>2

# త్వరలో విద్యా కమిషన్

అన్ని విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యకు చర్యలు

త్వరలో విసిల నియామకం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జులై19:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుపర్చడానికి త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అంగన్ వాడి,ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్య బోధన,నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతంపై చర్చించేందుకు విద్యావేత్తలతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారంసాయంత్రం భేటీ అయ్యారు. విద్యావ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా 11వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం,టెట్ నిర్వహణ,ఏడాదికి రెండుసార్లు టెట్ నిర్వహించాలని నిర్ణయించడం, పాఠశాలలు తెరిచిన రోజే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందజేత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టిన విధానాన్ని సిఎం తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, విద్యావేత్తలు ఇచ్చే మంచి సూచనలు స్వీకరిస్తామని తెలియజేశారు. భేటీలో పాల్గొన్న ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం,పిఎల్ విశ్వేశ్వరరావు, శాంతా సిన్హా, అల్దాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ,మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ విద్యావ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డికి వివరించారు.

అంగన్‌వాడీల్లో కార్యకర్తలకు బోధించే నైపుణ్యం ఉండటం లేదని,సరైన వసతులు లేవని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిని ప్రీ స్కూల్స్‌గా మార్చి వాలంటీర్లను తీసుకొని వారికి శిక్షణ ఇచ్చి పూర్వ ప్రాథమిక విద్యకు అవసరమైన శిక్షణ ఇచ్చేలా తీర్చిదిద్దాలనే యోచన చేస్తున్నట్లు సిఎం తెలిపారు. 3వ తరగతి వరకు ప్రీస్కూల్‌లో బోధన అందేలా చూసి,నాలుగు నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సిఎం తెలిపారు.

పదేళ్లుగా యూనివర్సిటీల్లో బోధన సిబ్బంది నియామకం జరగలేదని, విసిలు లేరని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విసిల నియామకానికి ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేశామని, త్వరలోనే వీసీల నియామకం పూర్తవుతుందని సిఎం రేవంత్ తెలిపారు.

# 'హైడ్రా' చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్

జిహెచ్ఎంసి నుంచి ఓఆర్ఆర్ వరకు అధికార పరిధి

సభ్యులుగా మున్సిపల్, రెవెన్యూ శాఖల మంత్రులు, సిఎస్, డిజిపి, ప్రిన్సిపల్ సెక్రటరీ, మేయర్

హైడ్రా విధివిధానాలను ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై19:** హైదరాబాద్ ఆస్తుల పరిరక్షణ,విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్(హైడ్రా) విధివిధానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వ ఆస్తులు,విలువైన స్థలాలు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించేందు ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండన అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం శుక్రవారంనాడు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైడ్రా ఏర్పాటు, ఆ ఏజెన్సీ పరిధి,విధి విధానాల వివరాలను వెల్లడిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిహెచ్ఎంసితో పాటు ఓఆర్ఆర్ వరకు హైడ్రాకు అధికార పరిమితి పరిధిని అప్పగించింది. హెచ్ఎండిఏ పరిధితోపాటు ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధి విస్తరించి ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. హైడ్రా చైర్మన్‌గా ముఖ్యమంత్రి వ్యవహరించనున్నారు. హైదరాబాద్,రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు,సిఎస్,డిజిపి,జిహెచ్ఎంసీ మేయర్, రెవెన్యూ,మున్సిపల్ శాఖల మంత్రులు, ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా,హైడ్రా కమిషనర్ కన్వీనర్‌గా ఈ ఏజెన్సీ పనిచేస్తుందని వెల్లడించింది. హైడ్రాకు ప్రత్యేక బడ్జెట్‌తో పాటు ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపింది.

ఆక్రమణలను తొలిగించడం పార్కులు,లే అవుట్లు, స్థానిక సంస్థలు,ప్రభుత్వ ఆస్తుల రక్షించడం, బహిరంగ ప్రదేశాలు,ఆట స్థలాలు, చెరువులు, నాలాలు, రహదారులు ఆక్రమణలకు గురికాకుండా అడ్డుకోవడంతో పాటు కాజ్‌వేలు, ఫుట్‌పాత్ మొదలైనవి అక్రమిస్తే జిహెచ్ఎంసీ సమన్వయంతో ఆక్రమణలను తొలగించడం వీటిపని, హెచ్ఎండిఏ, నీటిపారుదల,రెవెన్యూ శాఖల ఆస్తుల పరిరక్షణ చేయడం,భారత వాతావరణ శాఖ,నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహా మొదలైన సాంకేతిక సంస్థల సమన్వయంతో సకాలంలో ముందస్తు హెచ్చరికలు చేసి ప్రజలను అప్రమత్తంగా ఉంచుతారు. డిఆర్ఎఫ్ బృందాల ద్వారా సహాయక చర్యలు కొనసాగించడం వంటి బాధ్యతలను హైడ్రా నిర్వహించింది. వరదలు,ప్రమాదాలు సంభవించినప్పుడే కాకుండా, నగర ప్రజలకు నిరంతర సేవలు అందించేలా ఈ హైడ్రా విభాగం పనిచేయనుంది. జిహెచ్ఎంసి పరిధిలోని చెరువులు,కుంటలను పరిరక్షించడం,నాలాలు,ప్రభుత్వ ఆస్తులు అక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగంలోని ప్రత్యేక బృందాలు చూసుకుంటాయి.

# జల విలయంలో విలవిల



వరదముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ బి. రోహిత్‌రాజ్, రెవెన్యూ అధికారులు

ఏగ్రామంలో చూసినా రోదనే..

వరదలో కొట్టుకు పోయిన పేట ఏజెన్సీ

పశు సంపదకూ తీవ్ర నష్టం

ప్రజలను ఓదార్చిన ఉన్నతాధికారులు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** తూర్పు ఈశాన్య ఏజన్సీ జలవిలయానికి బలైపోయింది. నారాయణ పురం మొదలుకుని గుమ్మడవల్లి, అనంతారం, కొత్తూరు, కమ్మరిగూడెం, కావడిగుండ్ల, కమ్మంపాడు, తదితర ఏజన్సీ గ్రామాలన్నీ అనాథలైపోయాయి. ఎంఎల్ఎ జారె.ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి బి.రోహిత్‌రాజ్, ఇతర ఇరిగేషన్ రెవెన్యూ యంత్రాంగమంతా వరదపీడిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు బాసటగా నిలిచారు. కలెక్టర్-ఎస్పి లైతే తెల్లవార్లూ అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్ నేతృత్వంలో వరద బాధితులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ విపత్తు అశ్వారావుపేట మండలాన్ని వందేళ్ల వెనక్కి >>7

# లారీని ఢీకొన్న కారు

ఔటర్ సర్వీస్ రోడ్డులో ఘటన, ముగ్గురు యువకులు మృతి

**దుండిగల్, జులై 19 ప్రభాతవార్త:** ఔటర్ రింగురోడ్డు సర్వీస్‌రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈప్రమాదంలో ఇద్దరు బిటెక్ విద్యార్థులతో పాటు మరో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఓ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అక్షయ్(19), అస్మిత్(19), జస్వంత్, నవనీత్‌లు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతూ బాచుపల్లిలోని ప్రైవేటు హాస్టల్‌లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం అక్షయ్, అస్మిత్, జస్వంత్, నవనీత్‌లు అక్షయ్ స్నేహితుడు హరి(20)తో >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

# గ్రూప్-2 పరీక్ష డిసెంబరుకు వాయిదా

ప్రకటించిన టిజిపిఎస్సీ

నిరుద్యోగులతో డి.సిఎం భట్టి చర్చలు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 7, 8 తేదిల్లో నిర్వహించాల్సిన గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం ప్రకటించింది. ఇందుకు సంబంధించి కమిషన్ కార్యదర్శి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వివిధ పోటీ పరీక్షలు కొనసాగుతున్నందున ఆగస్టు 7, 8 తేదిల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. తదుపరి గ్రూప్-2 పరీక్షలను డిసెంబర్‌లో నిర్వహించనున్నట్టు ప్రకటనలో తెలిపారు. అయితే డిసెంబర్‌లో నిర్వహించే తేదీల షెడ్యూల్‌ను తరువాత ప్రకటిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. డిఎస్సీ-2024 పరీక్షలు ఆగస్టు 5 వరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది డిఎస్సీ అభ్యర్థులు గ్రూప్-2కి దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో.. డిఎస్సీ పరీక్షలు ముగిసిన వెంటనే గ్రూప్-2 పరీక్షలను రాయలేమని.. పరీక్షలను >>2



పెదవాగుకు గండిపడడంతో ఛిద్రమైన రోడ్లు

# ప్రాజెక్టులకు వరద బెడద

>> అదిఖాళీ అయింది. ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాలో వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం, ఒంటిబండ, కోయమాదారం, కత్తపూచిరాల, పాతపూచిరాల, అల్లూరినగర్, సొందిగొల్లగూడెం, వసంతవాడ, గుళ్ళవాయి, వేలేరుపాడు గ్రామాలకు భారీగానష్టం జరిగింది. వేల ఎకరాల్లో పంట నష్టం కూడా జరిగింది. భద్రాచలం వద్ద 29 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహిస్తున్నది. ఇదిఇలా ఉంటే జయశంకర్ భూపాలపల్లిలోని మహాదేవపూర్ మండంలోని అంబట్‌పల్లి గ్రామంలోని మేడిగడ్డ బ్యారేజి వద్ద ప్రాణహిత నుంచి వస్తున్న వరద ఉధృతి పెరిగిపోతున్నది. 16.17 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన మేడిగడ్డ నుంచి 1,93,550 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది. బ్యారేజి 85 గేట్లు ఎన్‌డిఎస్‌ఏ సూచనల మేరకు ఎత్తివుంచారు. శ్రీరామసాగర్ ప్రాజెక్టులోకి 17వేల క్యూసెక్కుల నీరు శుక్రవారం మధ్యాహ్నాం నుంచి వచ్చి చేరుతోన్నది దీనితో 16.405టిఎంసిలకు నీరు వచ్చి చేరింది. గోదావరి బేసిన్‌లో సింగూర్‌లో గరిష్టంగా 29.917 క్యూసెక్కులకుగాను 13.36 క్యూసెక్కుల నీరు ఉంది. నిజామ్‌సాగర్‌లో 17.8టిఎంసిల సామర్థ్యంకుగాను3.10 టిఎంసిలు నీటినిల్వ సామర్థ్యం ఉంది. కడెంలో 4.98 టిఎంసిలు, శ్రీపాద ఎల్లంపల్లిలో 5.28టిఎంసిలు, ఉన్నాయి. ఎగువ, మిడ్‌మానేరు, దిగువ మానేరులు ఖాళీగా వున్నాయి. కృష్ణాబేసిల్‌లో ఎగువన మంచి వర్షాలు పడుతుండటంతో ఇప్పటి వరకు జూరాల వరకు వరద పోటెత్తుతున్నది. ఆలమట్టి ప్రాజెక్టు నుంచి 65వేల క్యూసెక్కుల నీటిని బయటకి వదలుతున్నారు. ఇక్కడ 101.18టిఎంసిల నీరు నిల్వఉంది. ఆలమట్టిలోకి 61వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతోంది.

నారాయణపూర్‌లో 34.74టిఎంసిలు నీరు నిల్వఉంది. ఇందులోకి 62వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరుతోంది. 68810క్యూసెక్కులు బయటకు వదలుతునాననరు ఉజ్జనిలో 50.32టిఎంసిల నీరు నిల్వఉంది. జూరాలలో 6.20టిఎంసిల నీరు నిల్వఉంది. అయితే 65వేల క్యూసెక్కులు వరద వస్తుంది. జూరాల నుంచి 37905 క్యూసెక్కులు వరద బయటకు వదలుతున్నారు. తుంగభద్రలో 59.8 టిఎంసిలు శ్రీశైలంలో 33.11 నాగార్జునసాగర్‌లో 123.34టిఎంసిలు, పులి చింతలో 0.74 టిఎంసిలు నీరుఉంది కృష్ణా ఎగువలో ప్రాజెక్టులకు జలకళ సంతరించింది.



శుక్రవారం భద్రాచలం వద్ద గోదవరి వరద ఉధృతి

# కొత్త విధానం

>> సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జనరల్ గురుకులా లన్నీ ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా చేపట్టాలన్నారు. ప్రతీ నియోజక వర్గంలో సుమారు 20ఎకరాల్లో వీటిని నిర్మించను న్నట్లు తెలిపారు. సొంత గ్రామాల్లోని విద్యార్థులు, చదువుకునేలా సదుపాయాలు కల్పిం చాలని సిఎం తెలిపారు. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకటిరెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్‌ఆర్ నిధులు సేకరించి విద్యా ర్థులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని సూచన చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 49 ఇంటిగ్రెటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం: సిఎస్ సమీక్ష**

సిఎంతో సమావేశం అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ సచివాల యంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. సిఎం రేవంత్‌రెడ్డి దార్శనికత కోసం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం, సమీకృత గురుకులాల నిర్మాణం కోసం వారం రోజుల్లో డిజైన్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే డిజైన్ ఉండా లని తెలిపారు. ఈ స్కూళ్లలో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు పిల్లలను కలవడానికి ప్రత్యేక గది తదితర సదుపాయాలు ఉండాలన్నారు. పనుల పురోగతిని పర్యవేక్షించేం దుకు ప్రభుత్వ సలహాదారుతో కమిటీని ఏర్పాటు చేయాలని సిఎస్ సూచించారు. కమిటీలో సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి నోడల్ అధికారిగా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉండాల న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 ఇంటిగ్రెటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దంగా ఉన్నాయని, అందులో ఈ ఏడాది ఎనిమిది పాఠశాలల పనులు ప్రారంభానికి సిద్ధమని తెలిపారు.

మరో 31 పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించాలని మిగిలిన 10 పాఠశాలల కోసం భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. సిఎస్ నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు అలుగు వర్షిణీ, తఫ్సీర్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల బదలీలు నిలిపివేసిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై19:** ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు కాబట్టి, అర్చ కుల బదలీలు చేయకూడదని ముఖ్యమంత్రి సెక్ర టరీ సీనియర్ ఐఎఎస్ అధికారి శేషాద్రికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. దేవా దాయ శాఖలో 5 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంపై పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

తెలంగాణ దేవాదాయ, ధర్మా దాయశాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ అర్చక ఉద్యోగ జెఎసి కన్వీనర్ డివిఆర్ శర్మ, జనరల్ సెక్రటరీ ఆనంద్ శర్మలు శుక్రవారంనాడు సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగులు సమస్యలు విన్నవించారు.

# లారీని ఢీకొన్న కారు

>>కలిసి స్కోడా కారు (టిఎస్08జిఇ0763)లో ఔటర్‌రింగురోడ్డు ఎగ్జిట్ నంబర్ 5 రోటరీ నుండి బౌరంపేట వైపు సర్వీస్‌రోడ్డులో వెళ్తుండగా మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ (ఎపి07 టిఎఫ్5799)ను ఢీకొట్టారు. ఈప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అవడంతో ఇద్దరు విద్యార్థులు అక్షయ్, అస్మిత్ మరో యువకుడు హరి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరు విద్యార్థులు జస్వంత్, నవనీత్‌లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం సూరారంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న విద్యార్థుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

మృతిచెందిన వారిని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కాగా ప్రమాదానికి అతి వేగామే కారణమని ప్రాథమికంగా బావిస్తున్నారు. గాయపడిన విద్యార్థులు కోలుకున్న తరువాత పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.



న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో గందరగోళ స్థితిలో ప్రయాణికులు

# స్తంభించిన ఆన్‌లైన్

>>ఇండిగో, విస్తారా సంస్థలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. బెంగళూరు ఎయిర్‌పోర్టులో అయితే 90శాతం సర్వీసులన్నీ నిలిచిపోయినట్లు తెల స్తోంది. అన్ని విమానయానసంస్థల సర్వీసుల్లోను జాప్యం జరిగింది. అలాగే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ప్రయాణీకులకు హెచ్చరికలు జారీచేసింది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఐటి సమస్య కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కొన్ని సర్వీసులు రద్దుచేసినట్లు వెల్లడించింది. హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేసి ప్రయాణీకులకు సమాచారం చేరవేసారు. పౌరవిమానయాన శాఖ మంత్రి కెరామ్మోహన్‌నాయుడు వెంటనే స్పందించారు. ఎయిర్‌పోర్టుల అథారిటీ మాన్యువల్ పద్దతుల్లో కొనసాగిస్తునాయని, సేవల అంతరాయాన్ని గణనీయంగా తగ్గిస్తునట్లు తెలిపారు. మైక్రోసాఫ్ట్ బ్లూ ఎర్రర్ కారణంగా అధ్వాన్నంగా ప్రభావితమైన దేశం ఆస్ట్రేలియా అన్ని ఎయిర్‌పోర్టుల్లోను సర్వీసులకు విఘాతం కలిగింది. ఇక లండన్ స్టాక్ ఎక్ఛేంజి సేవలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అధికారులు కూడా అనేక మేజర్ యుఎస్ ఎయిర్‌లైన్స్ అంటే డెల్టా, యునైటెడ్, అమెరిక్‌ఎయిర్‌లైన్స్ అన్ని నిలిచిపోయాయి. 911 అత్యవసర సర్వీసులు అనేక రాష్ట్రాల్లో దెబ్బతిన్నట్లు అమెరికా వెల్లడించింది. యూరోప్ దేశాలను కూడా మైక్రోసాఫ్ట్ సమస్య తాకిడి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్లకొద్దీ వినియోగదారులు బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ సమస్యనెదుర్కొన్నారు. కంప్యూ టర్లకు షట్‌డౌన్ లేదా రీస్టార్ట్‌చేసినా సమస్యలు అదేవిధంగా కొనసాగడంతో సేవలకు ఫుల్‌స్టాప్ పడింది. మైక్రోసాఫ్ట్ 365, మైక్రోసాఫ్ట్ అజూర్ వ్యవస్థలకు ఈ తీవ్రత మరింత ఎక్కువ ఉంది. బ్యాంకింగ్ రంగంలో భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులకు విఘాతం కలిగింది. ఇన్‌స్టాగ్రామ్, అమెజాన్, జిమెయిల్ సంస్థలకు కూడా ఈ సమస్య తాకిడి ఎక్కువగా ఉందని అమెరికా ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్ డిటెక్టర్ వెల్లడించింది.

**సాంకేతిక లోపం గుర్తించాం.అప్‌డేట్స్ విడుదలయ్యాయి:ఐటి మంత్రి అశ్వినీ వైష్ణవ్**

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంపై కేంద్ర ఐటిశాఖమంత్రి అశ్వినివైష్ణవ్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌తో నిరంతరం టచ్‌లో ఉందని, సాంకేతిక సమస్యకు మూలాలను గుర్తించినట్లు ఆయన ఎక్స్‌లో వెల్లడించారు. వీటిని పరిష్కరించేందుకు అప్‌డేట్‌లు విడుదలయ్యాయని ప్రకటించారు. నేషనల్ ఇన్‌ఫర్మేటిక్స్ నెట్‌వర్క్ ఎఉలాంటి ప్రభావానికి గురికాలేదని మంత్రి వెల్లడించారు. ఈ సమస్యకు సంబంధించి కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్) సాంకేతిక సలహాలను జారీచేస్తోందని తెలిపారు. విండోస్ హోస్ట్స్‌కు సంబందించిన క్రౌడ్ స్ట్రైక్ ఏజెంట్ ఫాల్కన్ సెన్సర్ రీసెంట్ అప్‌డేట్ మూలంగానే ఈ సమస్య తలెత్తిందని సెర్ట్ తన అడ్వయిజరీలో పేర్కొంది. క్రౌడ్ స్ట్రైక్ టీమ్‌మార్పులను రివర్ట్‌చేసిందని సెర్ట్ వివరించింది. మైక్రోసాఫ్ట్ విండోస్ బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ తలెత్తడంతో స్క్రీన్ ఒక్కసారిగా ఆఫ్ అయి డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. భారత్, అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా ఖండంలోని దేశాల్లో ఈ ఎఫెక్ట్ ఎక్కువ ఉండటంతో అత్యసవర సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది.

# శంషాబాద్‌లో 35 విమాన సర్వీసులు రద్దు

**శంషాబాద్, జులై19, ప్రభాతవార్త:** మైక్రోసాఫ్ట్ క్రష్ ప్రభావంతో ఏర్పడిన అంతరాయం వలన శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లాల్సిన 35 విమాన సర్వీసులను రద్దు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం జరిగిన మైక్రోసాఫ్ట్ క్రష్ కారణంగా శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జా తీయ విమానాశ్రయం సిగ్నలింగ్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. శుక్రవారం ఏర్పడిన ఈ అంతరాయం కారణంగా కొన్ని విమాన సర్వీసు లను నడిపినప్పటికీ ఏకంగా 35 సర్వీస్‌లను రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు ప్రక టించారు. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి ఆందో ళనకు గురయ్యారు. సాఫ్ట్‌వేర్ హాకింగ్ కారణంగా ఏర్ప డిన అంతరాయంతో వేలాదిమంది ప్రయాణి కులు ఇబ్బందులకు గురయ్యారు.

# ఆగస్టు 3న అమెరికాకు సిఎం రేవంత్

## 11న తిరిగి రాక, టూర్ షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై19:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో విదేశీ పర్యటన ఖరారైంది. తెలంగాణ సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఈ ఏడాది జనవరిలో స్విట్జర్లాండ్, అండన్, దుబాయ్ దేశాల్లో పర్యటిం చారు. ఇప్పుడు రెండో దఫా విదేశీ పర్యటనకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ఆయన ఆమెరికా పర్యటన ఖరారైనట్లు సిఎంఒ కార్యాలయం శుక్రవారం ప్రకటన జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 3వ తేదీన రాత్రి అమెరికా బయలేద్దరనున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం అమెరికా పర్యటన సాగనున్నట్లు తెలిపింది. అగ్రరాజ్యం లోని డల్లాస్ వంటి రాష్ట్రాల్లో ఈ బృందం పర్యటించనుంది. ఈసందర్భంగా సిఎం రేవంత్ అగ్రరాజ్యంలోని పలు కంపెనీల సిఇఒలు, పారిశ్రామికవేత్తలను కలవవున్నారు. వారిలో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిం దిగా కోరనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టు బడులు పెడుతున్న పలు కంపెనీల గురించి వారికి చెప్పి, ఇన్వెస్ట్‌మెంట్‌కు తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యంగా హైదరాబాద్ మహానగరం ఎంతటి భద్రమైన అనువైన ప్రాంతమో వివరించనున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణకు మరిన్ని పెట్టుబడులను ఆహ్వానించి పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నారు. దాదాపు 8 రోజుల పాటు అగ్రరాజ్యంలో పర్యటించనున్న రేవంత్‌రెడ్డి బృందం తిరిగి ఆగస్టు 11వ తేదీన హైదరాబాద్‌కు చేరుకోనుంది.

ఈ పర్యటనలో గతం కంటే ఎక్కువ పెట్టు బడులు ఆకర్శించాలని సిఎం టీమ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇక ఈ ఏడాది జనవరి నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్విట్జర్లాండ్, లండన్, దుబాయ్ వంటి దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ పర్యట నలో దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక ద్వారా భారీగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చారు. దాదాపు రూ.40వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఈ పర్యటనలో ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా మూసీ పునరుజ్జీవం, అభివృద్ధి కోసం లండన్‌లో థేమ్స్ నది అభివృద్ధిపై అధ్యయనం చేశారు.

# డిసెంబరుకు వాయిదా

>> వాయిదా వేయాలని గత కొద్ది రోజులుగా నిరుద్యోగులతోపాటు విద్యార్థి, యువజన సంఘాలు ఆందోళన చేశాయి. ఈ నేపథ్యంలో డిఎస్సీ పరీక్షల నేపథ్యంలో ఆగస్టు 7, 8 తేదిల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు. గ్రూప్-2 అభ్యర్థులతో ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క శుక్రవారం సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరీక్షలను వాయిదా వేసి.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలతోపాటు.. నవంబర్ 17, 18 తేదిల్లో గ్రూప్-3 పరీక్షలు ముగిసిన తరువాత డిసెంబర్‌లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని అభ్యర్థులు ప్రభుత్వానికి సూచించారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదే వేయడానికి పరిశీలించాలని ప్రభుత్వం తరపున టిజిపిఎస్సీని కోరగా.. అందుకు టిజిపిఎస్సీ పరిశీలించి పరీక్షలను వాయిదా వేసి.. డిసెంబర్‌లో నిర్వహించనున్నట్టు ప్రకటన జారీ చేశారు.

**అదనపు పోస్టులను చేర్చాలి: నిరుద్యోగులు**

ఆగస్టు 7,8 తేదిల్లో జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేసినందుకు నిరుద్యోగులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇప్పటికే జారీ చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌లో అదనపు పోస్టులను జతచేసి 2వేల పోస్టులకి నోటిఫికేషన్‌ను నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**783 పోస్టులకి గ్రూప్-2 నోటిఫికేషన్**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న జారీ చేసింది. 18 విభాగాల్లో మొత్తం 783 పోస్టుల భర్తీకి టిజిపిఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 28/2022ను జారీ చేసింది. గ్రూప్-2 దరఖాస్తులను 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించారు. గ్రూప్-2లో అత్యధికంగా జనరల్ అడ్మినిస్ట్రేషన్‌లోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 165 ఉండగా.. 126 మండల పంచాయత్ ఆఫీసర్ పోస్టులు.. 98 నాయబ్ తహాశీల్దార్ పోస్టులు ఉన్నాయి. దరఖాస్తు గడువు ముగిసే సరికి రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.6.00
పూర్వాషాఢ రా.1.48
వర్జ్యం మ.12.04-1.35
దు.ఉ.5.51-7.31
శుభసమయం : ఉ.7.45-8.20,
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పాత బాకీలు వసూలవుతాయి.

**మిథునం:** సంతానం నూతన ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వస్తు లాభం.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. ఉద్యోగాలలో అనుకూలత.

**కుంభం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం :** శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 621274
2nd Prize Rs.7000/- 77512
3rd Prize Rs.3500/-
21819 30812 34688 55872 57130
62914 77116 82595 88051 98704
4th Prize Rs.200/-
0557 2562 2794 3808 4306
5079 6113 6654 6835 9845
5th Prize Rs.100/-
0519 0733 2094 2511 3496
6544 6882 7240 7949 9794
6th Prize Rs.50/-
0025 1512 2773 4292 6379 8743
0081 1534 2910 4321 6839 8858
0143 1545 3107 4351 6905 8903
0174 1580 3142 4455 7179 8921
0251 1584 3274 4659 7238 9017
0382 1763 3343 4957 7313 9037
0470 1859 3463 4975 7514 9389
0832 1879 3544 5053 7586 9417
0862 1952 3606 5077 7820 9558
0905 1955 3676 5199 7877 9611
0993 2012 3695 5271 7885 9681
1035 2134 3723 5291 7985 9708
1043 2145 3821 5391 8136 9721
1201 2243 3928 5795 8289 9732
1247 2524 4019 6008 8348 9738
1305 2569 4049 6185 8614
1418 2685 4261 6297 8671

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 316092
2nd Prize Rs.7000/- 18082
3rd Prize Rs.3500/-
00109 02725 21906 39168 39702
44711 50754 59742 77291 88064
4th Prize Rs.200/-
1609 4006 4858 5632 6043
6121 6683 8184 9586 9903
5th Prize Rs.100/-
0019 1001 2017 3036 3325
6107 6235 6877 8542 9184
6th Prize Rs.50/-
0093 1554 3702 5856 7532 8962
0250 1736 3766 6022 7603 9104
0288 1847 3791 6109 7651 9300
0395 2634 3922 6152 7756 9304
0546 2729 4007 6297 7813 9322
0555 2821 4166 6350 7905 9369
0560 2956 4174 6404 7991 9407
0643 3018 4501 6598 8024 9413
0760 3042 4742 6600 8072 9426
1146 3065 4912 6870 8259 9486
1245 3119 4957 6930 8385 9500
1260 3142 5041 7010 8400 9741
1342 3279 5145 7020 8459 9754
1395 3441 5262 7325 8560 9772
1436 3517 5387 7346 8637 9973
1535 3554 5612 7422 8718
1541 3598 5770 7490 8907

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 612245
2nd Prize Rs.7000/- 90806
3rd Prize Rs.3500/-
08211 15370 28699 51642 54757
59708 62761 68893 82002 96059
4th Prize Rs.200/-
0034 0441 3499 3869 4289
4948 6343 8397 8636 8976
5th Prize Rs.100/-
0050 0080 2536 3521 7097
7844 8163 8835 9134 9489
6th Prize Rs.50/-
0003 1650 3331 5665 6801 8573
0044 1772 3404 5745 6898 8606
0148 1988 3498 5908 6989 8858
0176 2034 3526 6154 7309 8865
0202 2045 3549 6239 7564 9010
0212 2170 3689 6325 7594 9063
0267 2210 3925 6333 7626 9254
0459 2431 4027 6360 7831 9352
0629 2511 4308 6465 7853 9453
0723 2549 4343 6497 7891 9476
0841 2731 4566 6545 7906 9484
0920 2888 4602 6582 7942 9514
1033 2979 5020 6591 7965 9560
1192 3060 5038 6695 8174 9584
1252 3104 5066 6696 8487 9985
1472 3137 5154 6700 8526
1581 3277 5404 6718 8532

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 376716
2nd Prize Rs.7000/- 17571
3rd Prize Rs.3500/-
02010 19977 22941 27533 34129
41360 45514 57150 57890 67310
4th Prize Rs.200/-
0284 1871 3523 4204 5788
6102 6559 9215 9528 9851
5th Prize Rs.100/-
1218 1538 1653 2082 2548
3209 3587 5875 6890 9049
6th Prize Rs.50/-
0001 1906 3689 4897 6638 8350
0004 2217 3693 4928 6675 8544
0216 2336 3820 4931 6688 8577
0288 2375 3846 5344 6743 8645
0320 2473 3952 5423 7065 9053
0435 2571 4015 5505 7152 9152
0730 2696 4187 5623 7393 9165
0951 2773 4399 5727 7400 9426
0952 2894 4636 5822 7428 9477
1016 2916 4650 5841 7552 9530
1168 2917 4687 6034 7741 9583
1216 2944 4688 6097 7812 9609
1260 3311 4768 6107 7836 9686
1530 3455 4774 6128 7904 9717
1687 3517 4798 6175 8122 9926
1715 3542 4890 6217 8135
1752 3557 4892 6491 8165

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 284180
2nd Prize Rs.7000/- 20094
3rd Prize Rs.3500/-
22937 34891 43485 54047 65003
70333 78127 82070 95271 97646
4th Prize Rs.200/-
0240 0550 1018 1210 1378
1507 1877 1920 4649 6247
5th Prize Rs.100/-
1327 1756 2935 4224 6612
6618 7954 8160 8302 8328
6th Prize Rs.50/-
0276 1670 3049 4747 6840 8434
0397 1875 3271 4753 7043 8548
0506 1888 3358 5110 7156 8644
0542 2038 3636 5203 7193 8659
0620 2096 3767 5484 7341 8818
0789 2123 3807 5491 7365 8839
0861 2234 3855 5692 7622 8988
0978 2282 4069 5778 7639 9361
1033 2398 4083 5933 7650 9453
1080 2466 4100 5945 7672 9704
1105 2541 4147 6073 7688 9739
1157 2561 4382 6158 7759 9797
1221 2618 4420 6437 7928 9877
1226 2699 4483 6487 7983 9972
1432 2768 4546 6623 8023 9983
1531 2838 4571 6626 8267
1583 2898 4589 6740 8377

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 149861
2nd Prize Rs.7000/- 99637
3rd Prize Rs.3500/-
05749 08714 14398 30385 36403
52277 70553 72499 77087 96532
4th Prize Rs.200/-
1471 1601 2012 3713 4073
4642 5741 7470 7596 9099
5th Prize Rs.100/-
0620 1334 1461 1892 3084
4417 5022 7144 9950 9975
6th Prize Rs.50/-
0062 1478 3537 5011 6870 8609
0114 1588 3671 5047 6943 8660
0466 2157 3673 5159 6972 8814
0471 2238 3678 5308 7040 9021
0527 2263 3815 5311 7197 9127
0617 2290 3822 5383 7336 9184
0738 2468 3842 5568 7485 9207
0873 2646 3929 5576 7534 9371
0980 2810 3963 5608 7561 9403
1000 2876 4178 5667 7763 9423
1119 2886 4270 5706 8030 9491
1131 2978 4322 5805 8032 9550
1205 3111 4343 5902 8095 9572
1220 3132 4580 6148 8135 9854
1304 3185 4704 6273 8151 9982
1384 3220 4728 6486 8203
1470 3255 4954 6826 8548

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 837700
2nd Prize Rs.7000/- 78774
3rd Prize Rs.3500/-
14134 26207 26669 33081 39276
48865 54837 64729 69402 95317
4th Prize Rs.200/-
0133 2194 3648 4084 4332
4752 6509 6656 8524 9852
5th Prize Rs.100/-
0592 0739 0918 3152 3662
4139 4324 4671 4710 8512
6th Prize Rs.50/-
0371 1721 3000 4819 6824 8611
0463 1817 3035 4940 7243 8630
0597 1838 3088 4964 7271 8752
0776 1955 3319 5044 7483 8757
0884 2034 3322 5075 7606 8826
1235 2082 3403 5084 7645 9009
1318 2124 3443 5159 7650 9223
1385 2141 3657 5343 7827 9393
1424 2154 3940 5358 8136 9458
1461 2203 4005 5386 8174 9548
1541 2214 4111 5428 8244 9650
1587 2226 4240 5503 8283 9724
1594 2250 4326 5712 8338 9844
1644 2323 4452 5741 8375 9868
1665 2576 4552 5823 8399 9917
1666 2616 4739 6055 8429
1684 2697 4758 6488 8553

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 837342
2nd Prize Rs.7000/- 63471
3rd Prize Rs.3500/-
29943 37421 40463 51387 56427
67761 72992 86105 86925 88670
4th Prize Rs.200/-
1479 3694 4095 4475 4658
5414 5464 5474 6832 8571
5th Prize Rs.100/-
1279 2016 3017 3416 4227
4570 4636 6034 6198 7185
6th Prize Rs.50/-
0011 1355 2775 4300 6419 8325
0077 1365 2859 4367 6434 8582
0193 1401 2871 4374 6458 8707
0243 1428 2873 4426 6526 8851
0349 1660 2899 4523 6528 9024
0406 1697 3003 4814 6551 9050
0487 1769 3354 5050 6779 9146
0515 2009 3367 5175 6844 9247
0634 2167 3385 5289 7160 9261
0869 2209 3413 5441 7284 9271
1116 2312 3445 5500 7344 9419
1224 2332 3621 5641 7684 9521
1270 2359 3687 5719 8018 9679
1280 2410 3696 5860 8077 9953
1297 2542 3728 5984 8291 9998
1336 2559 4274 6273 8303
1341 2743 4279 6334 8321

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 321925
2nd Prize Rs.7000/- 54623
3rd Prize Rs.3500/-
19649 21445 32404 43379 54243
65260 65946 76230 87822 98600
4th Prize Rs.200/-
1373 1585 1887 3046 4029
4126 7980 8100 8159 9107
5th Prize Rs.100/-
1486 2252 3627 4410 6009
6400 6568 7909 8591 9402
6th Prize Rs.50/-
0074 1639 3184 4691 6484 8358
0436 1701 3206 4715 6580 8375
0524 1714 3282 4869 6608 8392
0607 1738 3301 4909 6707 8425
0633 1805 3423 5132 6860 8732
0723 1944 3670 5199 6980 8888
0932 2051 3870 5244 7329 8910
0936 2060 3873 5370 7363 9111
0938 2536 3924 5386 7447 9156
1098 2689 3997 5402 7507 9322
1120 2715 4019 5530 7525 9650
1156 2751 4185 5932 7575 9752
1163 2843 4215 5965 7609 9820
1188 2961 4228 6005 7769 9943
1363 2999 4437 6159 7831 9952
1577 3016 4496 6165 7949
1632 3143 4647 6370 8112

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 153916
2nd Prize Rs.7000/- 31536
3rd Prize Rs.3500/-
18235 29301 31900 42595 53587
64287 64708 75609 86532 97549
4th Prize Rs.200/-
0154 0995 5348 6920 7045
7144 7153 7623 8471 9866
5th Prize Rs.100/-
0447 1566 1732 1907 3142
3413 4019 5097 5825 7313
6th Prize Rs.50/-
0080 1516 4108 5226 7231 8852
0181 1678 4210 5374 7414 8856
0278 1930 4237 5432 7576 9122
0349 1991 4250 5564 7593 9162
0355 2156 4408 5599 7674 9272
0740 2199 4571 5621 7959 9411
0767 2347 4673 5712 7966 9441
0785 2474 4764 5762 8122 9443
0798 2543 4825 6169 8236 9454
0980 2588 4840 6271 8281 9509
0992 2980 4918 6470 8303 9552
1001 3049 4921 6475 8385 9592
1063 3250 4957 6789 8477 9694
1118 3478 4973 6953 8594 9876
1340 3527 5089 7022 8607 9917
1392 3597 5111 7025 8831
1487 4066 5114 7107 8845

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:19/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 488911
2nd Prize Rs.1000000/- 559385
3rd Prize Rs.7000/- 60983
4th Prize Rs.3500/-
23813 33358 39243 44701 45009
56041 56080 56798 72763 96751
5th Prize Rs.200/-
0092 1006 2586 4435 6569
6741 7127 8729 9342 9511
6th Prize Rs.100/-
0513 3603 4021 4073 4922
4971 9075 9411 9548 9751
7th Prize Rs.50/-
008 184 219 379 412
546 656 719 856 975
8st Prize Rs.100000/- 488911
9st Prize Rs. 50000/- 88911
10st Prize Rs. 30000/- 8911
11st Prize Rs. 1000/- 911
12st Prize Rs. 100/- 11
13st Prize Rs. 10/- 1

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 762306
2nd Prize Rs.1000000/- 819651
3rd Prize Rs.7000/- 05221
4th Prize Rs.3500/-
11872 37437 53166 55263 62259
75312 76242 79202 85403 97929
5th Prize Rs.200/-
0557 0736 1043 3381 6635
7128 7254 7686 8597 8990
6th Prize Rs.100/-
1229 1638 3694 3906 4949
5998 7441 8889 8905 9307
7th Prize Rs.50/-
060 145 239 369 450
598 626 753 874 970
8st Prize Rs.100000/- 762306
9st Prize Rs. 50000/- 62306
10st Prize Rs. 30000/- 2306
11st Prize Rs. 1000/- 306
12st Prize Rs. 100/- 06
13st Prize Rs. 10/- 6

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

### మావోయిస్టు మృతి

**చర్ల, ప్రభాతవార్త:** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని ఎలిమిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిమల్తోడి అటవి ప్రాంతంలో ఛత్తీస్‌ఘఢ్ డిఆర్జి తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. గ్రేహౌండ్స్ బలగాలు ఛత్తీస్‌ఘఢ్ పోలీసు బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఎలిమిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు.

ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఎదురుకాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో సోదించగా మావోయిస్టు మృతదేహం లభ్యమైంది. యూనిఫామ్ కార్బైన్ గ్రెనేడ్ షూష్ విప్లవ సాహిత్యం లభ్యమైయ్యాని సమాచారం. ఘటనా ప్రాంతం చుట్టుపక్కన కూబింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

# హైదరాబాద్ పోలీసుల పనితీరు ప్రశంసనీయం

## శాంతిభద్రతల నిర్వహణ, నేరాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ భేష్: డిజిపి జితేందర్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పోలీసుల పనితీరు భేషుగ్గా వుందని డిజిపి జితేందర్ కొనియాడారు. శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో సిటీ పోలీసులు ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తూ సాధిస్తున్న ఫలితాలు అద్భుతంగా వున్నాయని ఆయన అభినందించారు.

ఇదే సమయంలో పండగలకు, వివిఐపిల పర్యటనలకు బందోబస్తు ఏర్పాటు చేస్తున్న తీరు కూడా బాగుందని ఆయన తెలిపారు. బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్‌లో శుక్రవారం నాడు సిటీ పోలీసు అధికారులతో డిజిపి జితేందర్ భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా సిటీ పోలీసుల పనితీరు గతంతో పోలిస్తే చాలా మెరుగయ్యిందని, అనేక అంశాలలో మెరుగైన ఫలితాలను సాధించడం, ఒక పద్దతి ప్రకారం ముందుకు సాగుతుండడం, సమిష్టిగా వ్యవహరిస్తుండడం ఇందుకు కారణంగా ఆయన అభివర్ణించారు. శాంతి భద్రతల నిర్వహణతో పాటు నేరాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో టెక్నాలజిని వాడుతుండడం వల్ల మంచి ఫలితాలను సాధిస్తున్నందుకు ఆయన పోలీసు అధికారులను మెచ్చుకున్నారు. దేశంలో మెరుగైన జీవనం కలిగిన నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా వుండడం గొప్ప అంశమని ఆయన అన్నారు.

భవిష్యత్తులో టెక్నాలజిని మరింతగా వాడాలని ఆయన కోరారు. చలాన్ల జారీలో నగదు రహిత విధానం భేషుగ్గా వుందని ఆయన తెలిపారు. ప్రజలతో మరింత మమేకం కా వాలని, విజిబుల్ పోలీసింగ్ బాగుందని, దీనిని మరింత గా పెంచాలని డిజిపి సూచించారు. డ్రంకన్ డ్రైవింగ్‌ను కఠినంగా అమలు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివా రణకు ఇది దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

ప్రతీ పోలీసు అధికారి పనితీరును ప్రజలు మెచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), జాయింట్ సిపి పరిమళా హన్నా నూతన్ (పరిపాలన)తో పా టు అన్ని జోన్ల డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు పాల్గొన్నారు.

## యూ ట్యూబర్ ప్రణీత్‌పై డ్రగ్స్ కేసు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తండ్రీ కూతుళ్ల బంధాన్ని అపవిత్రం చేస్తూ కారుకూతలు కూసి చంచల్‌గూడ జైల్లో ఊచలు లెక్కపెడుతున్న యూ ట్యూబర్ ప్రణీత్ హనుమంతుపై డ్రగ్స్ కేసు నమోదయ్యింది. బెంగళూరులో ఇతన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వారం రోజుల క్రితం అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం రిమాండుకు తరలించారు. కాగా ఇతను గంజాయి, డ్రగ్స్ సేవించాడని తేలింది. డ్రగ్స్ అమ్మేవాడని తేలింది. దీంతో ఇతనిపై డ్రగ్స్ కేసును కేసు నమోదు చేయడంతో పాటు మూడు రోజుల కస్టడీ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.


**ఈశాన్య రైల్వే** — **టెండర్ ప్రకటన**

వెబ్‌సైట్: www.ner.indianrailways.gov.in, ఇ-మెయిల్: cos@ner.railnet.gov.in

**టెండర్ ప్రకటన నం.09 తేది: 18.07.2024**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌లకు ఆహ్వానం**

భారత రాష్ట్రపతి తరపున ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్-273012 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా ఈ క్రింది ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లు కోరుతున్నారు. ఐటమ్ యొక్క పూర్తి వివరణ మరియు ఇతర నిబంధనలు www.ireps.gov.in పై అందుబాటులో ఉన్నాయి.

| ఐటమ్ నం. | టెండర్ నంబర్ | గడువు | స్టోర్స్ యొక్క సంక్షిప్త వివరణ | వీటి నుంచి సేకరణకు రిజర్వ్ అయివున్నది |
|---|---|---|---|---|
| 1 | 22241073 | 26/08/24 | UIC టైప్ రబ్బర్ వెస్టి బ్యూల్ యొక్క సెట్ వగైరా. | MCF, ICF,RCF |
| 2 | 26245026 | 19/08/24 | 10mm థిక్ యొక్క సరఫరా మరియు తయారీ వగైరా. | RDSO |
| 3 | 29231038A | 19/08/24 | "Q" టైప్ రిలే కొరకు మోల్డింగ్ ఐటమ్ యొక్క సెట్ వగైరా. | ---- |
| 4 | 22241947 | 19/08/24 | LHB యొక్క CBC కొరకు స్పిరోలాస్టిక్ సైలెంట్ బ్లాక్ వగైరా. | ---- |
| 5 | 26245051 | 19/08/24 | CMS క్రాసింగ్ యొక్క తయారీ మరియు సరఫరా వగైరా. | RDSO |
| 6 | 24241249 | 14/08/24 | ఎలక్ట్రానిక్ బేస్డ్ మైక్రో ప్రోసెస్సర్ వగైరా. | CLW |
| 7 | 22242301 | 14/08/24 | JOP కార్డ్ ఎస్పార్ట్స్ మేక్ drg నం.3EB8242/4 వగైరా. | --- |
| 8 | 26245045 | 12/08/24 | 60 Kg కొరకు ఒక మీటర్ పొడవు ఫిష్ ప్లేట్ వగైరా. | RDSO |
| 9 | 26245012 | 12/08/24 | ఎలాస్టిక్ రైల్ క్లిప్ MK-V వగైరా. | RDSO |
| 10 | 22241558 | 08/08/24 | BOXN వ్యాగన్స్ యొక్క టాప్ సైడ్ బేరర్ లైనర్ వగైరా. | --- |
| 11 | 22241313 | 08/08/24 | స్పీడ్ సెన్సర్ కేబుల్‌తో వగైరా. | --- |
| 12 | 22242140 | 05/08/24 | LH & RH బ్రేక్ సిలెండర్‌ల యొక్క సెట్ వగైరా. | --- |
| 13 | 22241838 | 05/08/24 | 1400 కొరకు ఎయిర్ స్ప్రింగ్ సస్పెన్షన్ యొక్క కిట్ వగైరా. | RDSO |
| 14 | 26245023 | 05/08/24 | 52 Kg 10125mm యొక్క తయారీ మరియు సరఫరా వగైరా. | RDSO |
| 15 | 22241524A | 05/08/24 | KBI పార్ట్ నం.STN 31450/2కు స్పీడ్ సెన్సర్ వగైరా. | --- |
| 16 | 30231093 | 05/08/24 | 0.5 HP సెల్ఫ్ ప్రైమింగ్ మోనో బ్లాక్ పంప్ వగైరా. | --- |
| 17 | 26245019 | 05/08/24 | 6mm థిక్ యొక్క తయారీ మరియు సరఫరా వగైరా. | RDSO |

CPRO/S-41 — ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, N.E. రైల్వే గోరఖ్‌పూర్

"రైలు పై కప్పు మరియు ఫుట్ బోర్డులపై ఎన్నడూ ప్రయాణం చేయవద్దు"


# 30 నుంచి పిజి ఇసెట్-2024 కౌన్సెలింగ్

### నేడు నోటిఫికేషన్ జారీ

### ఆగస్టు 9 వరకు దరఖాస్తుకుఅవకాశం

### 12, 13 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు

### 17న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీ ఈ సెట్-2024 కౌన్సెలింగ్ ఈ నెల 30 నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(శనివారం) విడుదల చేయనున్నట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ ఈసెట్-2024 అడ్మిషన్ల కమిటీ సమావేశం శుక్రవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సమావేశమైంది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు పాల్గొన్నారు. మొత్తం 19 పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 9 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌తోపాటు.. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఆగస్టు 1 నుంచి 3 వరకు నిర్వహిం చను న్నారు. ఆగస్టు 10న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబి తాను ప్రకటిస్తారు. ఆగస్టు 12, 13 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 14న ఎడిట్ ఆప్షన్‌కి అవకాశం.. ఆగస్టు 17నమొదటి విడతసీట్ల కేటాయింపు చేయను న్నారు. సీటు పొందిన వారు ఆగస్టు 18 నుంచి 21 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో జాయిన్ కావ ల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌కి ఆగస్టు 20న వెబ్ నోటిఫికేషన్‌జారీ. 23వరకు రిజిస్ట్రేషన్‌కి అవ కాశం. 24నఅర్హుల జాబితా ప్రకటన.. 25, 26తేదీ ల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం. 27న ఎడిట్‌ఆప్షన్.. 30 రెండో విడత సీట్ల కేటాయింపు. సీటు పొందిన వారు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 3వరకు కాలేజీల్లో చేరాల్సి ఉం టుంది. క్లాసులను ఆగస్టు31నుంచి ప్రారంభించనున్నట్టు రమేష్‌బాబు తెలిపారు. పీజీ ఈసెట్- 2024 పరీక్షకి 22,712 మంది దరఖాస్తు చేసు కోగా.. వారిలో 20,626మంది హాజరయ్యారు. పరీక్ష లకు హా జరైన వారిలో 18,829 మంది అర్హత సా ధించారు. ఈ ఏడాది 91.28 శాతమే అర్హత సాధించారు.


**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్**

వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ

(వినియోగదారుల వ్యవహారాల విభాగం), భారత ప్రభుత్వం

మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్,

న్యూఢిల్లీ-110002

**ప్రకటన నం.01 (ME)/2024/HRD**

భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పాలనా అధీనం క్రింద ఒక చట్టబద్ధమైన సంస్థ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) భారతదేశం యొక్క జాతీయ ప్రమాణాల సంస్థగా ప్రమాణ రంగంలోని కార్యకలాపాలకు, ఉత్పత్తి మరియు విధాన ధృవీకరణ, అధికారయుత ప్రమాణ గుర్తు, ప్రయోగశాల పరీక్ష వగైరాలకు దేశంలో బాధ్యత వహిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణం మరియు ధృవీకరణకు BIS జవాబుదారీగా ఉంది.

2. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS), దానిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికపై **మేనేజిమెంట్ ఎగ్జిక్యూటివ్‌ల (ME)** నియామకానికి సమ్మతి మరియు అర్హత ఉన్న అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. క్రింద నిర్దేశిత విధంగా కావాల్సిన అర్హతలు మరియు అనుభవం ఉన్న వ్యక్తులు ఆన్‌లైన్ దరఖాస్తు చేయవచ్చు. ప్రకటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

| కేటగిరీ | విద్యా సంబంధిత అర్హత | అనుభవం | ఉద్యోగాల సంఖ్య | గరిష్ఠవయో పరిమితి | వేతనం |
|---|---|---|---|---|---|
| NITS కొరకు మేనేజిమెంట్ ఎగ్జిక్యూటివ్‌లు | ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ MBAతో (మార్కెటింగ్) | కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర పాలిత ప్రభుత్వం/చట్టబద్ధమైనవి/స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు/ప్రభుత్వ రంగ సంస్థ/పేరొందిన ప్రభుత్వ ఏజెన్సీ/ప్రైవేట్ రంగ సంస్థ దేశ వ్యాప్త నిర్వహణలతో సంబంధిత రంగాలతో 05 సంవత్సరాల అనుభవం | 03 | 45 సంవత్సరాలు | రూ. 1.5 లక్షలు (స్థిరంగా) |
| TNMD/SCMD కొరకు మేనేజిమెంట్ ఎగ్జిక్యూటివ్‌లు | ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ MBAతో (ఫైనాన్స్/మార్కెటింగ్/HR/జనరల్) | | 02 | | |
| IR & TISD కొరకు మేనేజిమెంట్ ఎగ్జిక్యూటివ్‌లు | ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ MBAతో (అంతర్జాతీయ రిలేషన్స్/అంతర్జాతీయ వ్యాపారంలో ప్రాధాన్యత) | | 02 | | |

3. సవివర ప్రకటన మరియు ఉద్యోగానికి దరఖాస్తు చేయడానికి BIS వెబ్‌సైట్ **www.bis.gov.in** దయచేసి దర్శించండి. అభ్యర్థులు **20.07.2024 నుండి 09.08.2024 (చివరి తేదీ)** వరకు BIS వెబ్‌సైట్ ద్వారా **ఆన్‌లైన్** దరఖాస్తు చేయవలసి ఉంది. ఎటువంటి పరిస్థితులలోను దరఖాస్తులు ఏ ఇతర సాధనం/పద్ధతి దాఖలు అంగీకరించబడదు.

తేది: 20.07.2024 — హెడ్ (HRD)

ప్రదేశం: న్యూఢిల్లీ — బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

CBC 08103/12/0003/2425


# పొంచి ఉన్న భారీవర్షాలు.. రిజర్వాయర్లపై అప్రమత్తంగా ఉండాలి

### స్పిల్‌వే, వరద గేట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేయండి

### నీటిమట్టం, ప్రవాహం తీరుతెన్నుల గణన ఎప్పటికప్పుడు అంచనా వేయండి: ఇఎన్‌సి అనిల్‌కుమార్

**హైదరాబాద్, జులై 19,ప్రభాతవార్త:** భారీ వర్షాలు రానున్న 48గంటల్లో కృష్ణా,గోదావరి బేసిన్‌లో పడే అవకాశం ఉందని రిజర్వాయర్ల నిర్వహణపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ నీటిపారుదల ఇఎన్‌సి అనిల్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం జలసౌధ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని కృష్ణా,గోదావరి బేసిన్‌లలోని నీటిపారుదల ఇంజనీర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణ బృందాలతో స్థానికంగా ఉన్న అవసరాలమేరకు సమన్వయం చేసుకొని ప్రజలకు పంటలకు,పశువులకు ఇతర జంతుజాలంకు ఎలాంటి ప్రమాదం జరగ కుండా చర్యలుతీసుకోవాలని కోరారు. అనీల్‌కుమార్ మాట్లాడుతూ రిజర్వాయర్ల, కాలువలు నదులలో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన కోరారు.స్పిల్‌వేలు, వరద గేట్లు, సక్రమంగా పనిచేస్తున్నాయా లేద గమనించండని అనిల్ సూచించారు. నీటిమట్టాల సమాచారం ఎప్పటి కప్పుడు వర్షాపాతానికి అనుగుణంగా గణన చేయాలని అత్యవసర పరిస్థితి సమాచారం కంట్రోల్‌రూమ్‌కు అందించాలని అనిల్‌కుమార్ తెలిపారు. ప్రాజెక్టులపై సందర్శకులను అనుమతించడం కూడా తగదని సెల్ఫీలు ప్రమాదకర విన్యాసాలతో ఫోటోలు తీసుకో కుండా స్థానికంగా ఉండే పోలీసుల సహక రంతో కఠినంగా కట్టడిచేయాలని కోరారు. స్పిల్‌వేలు పరిస్థితి, గేట్లు మొరా యించ కుండా గ్రీసింగ్ వంటి చేసుకోవాలని సూచించారు.గేట్లను ఒకసారి ఎత్తి తనిఖీ చేసుకోవాలని కూడా ఆయన వారికి సూచిం చారు. హైదరాబాద్ తెలంగాణలో భారీ అతి భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరికలు చేసిన నేపథ్యంలో అనిల్‌కుమార్ సమీక్ష చేశారు.

## సిడిపిఒ పరీక్షలు రద్దు

### పరీక్షల నిర్వహణ తేదీలపై త్వరలో ప్రకటన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గత ఏడాది జనవరి3, 8న నిర్వహించిన సీడీపీవో పరీక్షలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. మహిళా శిశు సంక్షేమ శాఖలోని సీడీపీవో పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 11-2022ను ఆగస్టు 27,2022న మరో నోటిఫికేషన్ నంబర్ 13-2022ను సెప్టెంబర్ 5, 2022న జారీ చేశారు. వాటికి గత యేడాది జనవరి 3, 8వ తేదిల్లో పరీక్షలను నిర్వహించారు. అయితే ఆ ప్రశ్నాపత్రాలు లీకైనట్టు అభ్యర్థులు ఆరోపించారు. దీంతో స్పెష ల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) విచారణ జరిపి ఇచ్చిన నివేదిక ఆధారంగా పరీక్షను రద్దు చేస్తున్నట్టు టీజీపీఎస్సీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. తదుపరి పరీక్షలను ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని తెలిపింది.


**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీ చేయబడిన నోటీసు**

(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 19-07-2024

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు 2018 యొక్క నిబంధనలకు లోబడి **"యుగ తులసి పార్టీ"** అధ్యక్షులు అయిన **శ్రీ కె. శివకుమార్** గారు తమ పార్టీని **"రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా"** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) **శ్రీ కె. లక్ష్మయ్య** ఉపాధ్యక్షులు, (2) **శ్రీమతి కె. శైలజ గారు** ప్రధాన కార్యదర్శి (3) **శ్రీ జె. రమేశ్** గారు కోశాధికారి, మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము ఇ.నెం. 5-9-296, ఫ్లాట్ నెం. 310, ప్రసాద్ అపార్ట్‌మెంట్, గన్‌ఫౌండ్రి, అబిడ్స్, హైదరాబాద్ - 500001. తెలంగాణ. సదరు పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, పిటిఐ బిల్డింగ్ ఎదురుగా, A.C. గార్డ్స్, హైదరాబాద్-500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను (15) రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రంలో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు **"యుగ తులసి పార్టీ"**ని ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

**కె. శివకుమార్**

అధ్యక్షులు

యుగ తులసి పార్టీ


## ఇస్రో ఛైర్మన్‌కు మద్రాస్ ఐఐటి డాక్టరేట్



**చెన్నై, జులై 19:** ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్‌మద్రాసు ఐఐటినుంచి పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. శుక్రవారం ఐఐటి మద్రాస్‌లో జరిగిన 61వ స్నాతకోత్స వంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆయన డాక్టరేట్‌ను పొందారు. 60 ఏళ్ల వయసులో ఆయన పిహెచ్‌డి పట్టా అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా సోమనాథ్‌మాట్లాడుతూ మద్రాస్ ఐఐటివంటి ప్రతిష్టాత్మక సంస్థ నుంచి పిహెచ్‌డి పట్టా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒక పల్లెటూరిలోపుట్టిన తాను టాపర్ అయినప్పటికీ ఐఐటి ప్రవేశపరీక్ష రాసే ధైర్యం కూడా చేయలేదని ఇక్కడినుంచి గ్రాడ్యుయేషన్ చేయాలనే కోరికమాత్రం ఉండేద న్నారు. ఆ కల ఇప్పుడు నెరవేరింది. గతంలో ఐఐటి బెంగళూరునుంచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్నానని, విక్రమ్ సారాభాయ్ స్పేస్‌సెంటర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడే నాజీవితంలో సాధించాల్సి న విషయాలపై శ్రద్ధపెట్టాలనివాటిని నెరవేర్చుకునేందుకు నిరంతరం ప్రయత్నించాలనినిర్ణయించుకున్నట్లు సోమనాథ్ తెలిపారు. కేరళలోని అళప్పుజ జిల్లాలోజన్మించిన సోమనాథ్ అదే జిల్లాలోని ఆరూర్‌లోని సెయింట్ అగస్టీన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత కొల్లంలోని టికెఎం కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెన్స్‌లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ పూర్తిచేసారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్3 ప్రయోగం ఆయన సారథ్యంలోనే జరిగింది.


**తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి**

ప్రాంతీయ కార్యాలయం, రామచంద్రాపురం, 25-35/11, తులసి రెడ్డి కాంప్లెక్స్, 2వ అంతస్తు, మండల్ ఆఫీస్ దగ్గర, రామచంద్రాపురం, సంగారెడ్డి జిల్లా

**పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన**

పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, వారిచే జారీచేయబడిన తేదీ 14 సెప్టెంబర్, 2006 నాటి EIA నోటిఫికేషన్ S.O. 1533 నెంబరుకు అనుగుణంగా మరియు దాని యొక్క సవరణలు అనుసరించి ప్రకటించునదేమనగా మెస్సెర్స్ హెప లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్-I, సర్వే నెంబర్ 301 (పార్ట్), నవాబుపేట గ్రామము శివంపేట్ మండల్ మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో 1.1533 హెక్టార్ల (2.85 ఎకరాలు) విస్తీర్ణంలో సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ (బల్క్ డ్రగ్ మరియు ఇంటర్మీడియేట్) రోజుకి 4 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమ స్థాపించాలని ప్రతిపాదించింది. మరియు సదరు విస్తరణ ప్రాజెక్టు కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడుతున్నది.

ప్రాజెక్ట్ యొక్క వివరాలు దిగువన ఇవ్వబడ్డాయి:

| | | | |
|---|---|---|---|
| 1 | కంపెనీ యొక్క పేరు, టెలిఫోన్ నెంబరుతో రిజిస్టర్ ఆఫీసు యొక్క చిరునామా | : | మెస్సెర్స్ హెప లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్-I, # 1008, 10వ ఫ్లోర్, మంజీరా ట్రినిటీ కార్పొరేట్, కె పి హెచ్ బి, హైదరాబాద్-500072, తెలంగాణ రాష్ట్రం, ఇండియా. మెయిల్ : info@hepapharma.com ఫోన్ +91 40-23171234. |
| 2 | ప్రాజెక్ట్ స్థానం: | : | సర్వే నెంబర్ 301 (పార్ట్), నవాబుపేట గ్రామము, శివంపేట్ మండల్, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం |
| 3 | చిరునామా మరియు ఫోన్ నెంబరుతో సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు | : | శ్రీ. పి సదానందం జనరల్ మేనేజర్ ఫోన్ నం: 8074606186 |
| 4 | ప్రాజెక్ట్ కన్సల్టెంట్/ఎన్విరాన్ మెంటల్ కన్సల్టెంట్ యొక్క పేరు | : | టీమ్ లాబ్స్ మరియు కన్సల్టెంట్స్, B-115, 116, 117 మరియు 509 అన్నపూర్ణ బ్లాక్, ఆదిత్య ఎన్‌క్లేవ్, అమీర్‌పేట్, హైదరాబాద్500038, ఫోన్ 04023748555/616 సంప్రదించవలసిన వ్యక్తి: టి రవి కిరణ్, హోదా- పర్యావరణ సలహాదారు. మెయిల్: teamlabs@gmail.com |
| 5 | ప్రాజెక్ట్ యొక్క మూలధన వ్యయం | : | రూ.16 కోట్లు |
| 6 | కార్యకలాపాల స్వభావం/ప్రాజెక్ట్ యొక్క ఉత్పత్తి సామర్థ్యం | : | సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ (బల్క్ డ్రగ్ మరియు ఇంటర్మీడియెట్) రోజుకి 4 టన్నులు |
| 7 | పబ్లిక్ హియరింగ్ తేదీ/సమయం/వేదిక | : | తేదీ: 20.08.2024 (మంగళవారం) ఉదయం 11.00 గంటలకు వేదిక: ప్రతిపాదిత ప్రాజెక్ట్ స్థలం వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో |

ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క కార్యనిర్వహణసారాంశం (తెలుగు & ఇంగ్లీష్) మరియు ముసాయిదా EIA, EMP నివేదికను ప్రజల కోసం అందుబాటులో ఉంచు ప్రభుత్వ కార్యాలయాలు.

1. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మెదక్ కలెక్టరేట్ మెదక్ జిల్లా. 2. ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్, మెదక్ జిల్లా. 3. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణం, అటవీ శాస్త్రసాంకేతికశాఖ, తెలంగాణ సచివాలయం, హైదరాబాద్. 4. సభ్యకార్యదర్శి వారికార్యాలయం, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యవరణ భవన్, ఏ 3-ఇండస్ట్రియల్ ఎస్టేట్ సనత్ నగర్, హైదరాబాద్-500018. 5. పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, (MoEF&CC) ఇంటిగ్రేడ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ 3వ అంతస్తు, అరణ్యభవన్, ఎదురుగా RBI, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004. 6. అదనపు కలెక్టరు మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, (రెవెన్యూ), కార్యాలయం, మెదక్ కలెక్టరేట్, మెదక్ జిల్లా. 7. సంయుక్త ముఖ్య పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయం, R.C.పురం, 25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్స్, 2వ అంతస్తు, మండల కార్యాలయం దగ్గర, R.C.పురం, సంగారెడ్డి జిల్లా. 8. జిల్లా పరిశ్రమల కేంద్రం, జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, మెదక్ జిల్లా. 9. రెవెన్యూ డివిజనల్ అధికారివారి కార్యాలయం, నర్సాపూర్ డివిజన్, మెదక్ జిల్లా. 10. తాశీల్దార్ వారి కార్యాలయం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా. 11. గ్రామపంచాయతీ కార్యాలయం, నవాబుపేట గ్రామము, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా. 12. పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, R.C.పురం, 25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్స్, 2వఅంతస్తు, మండల కార్యాలయం దగ్గర, R.C.పురం, సంగారెడ్డి జిల్లా.

ప్రాజెక్ట్ స్థలం నిర్వాసితా స్థలాలు ప్రభావితమవడానికి అవకాశం ఉండే స్థలాల వద్ద గుర్తింపు గల నివాసితులు పర్యావరణ బృందాలు ఇతరులతో సహా వ్యక్తులందరి నుండి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30రోజుల్లోపు పైన పేర్కొన్న ప్రాజెక్టు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇతరుల నుంచి పర్యావరణ సమస్యలపై ప్రజల యొక్క సూచనలు, అభిప్రాయాలు వ్యాఖ్యలు ఆహ్వానించబడతాయి. ప్రచురితమైన తేదీ నుంచి వ్యక్తులు అందరూ కూడా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి యొక్క దిగువ సంతకం చేయబడ్డ లిఖితపూర్వక సూచనలను కూడా సమర్పించవచ్చు.ఆసక్తిగల వ్యక్తులు పైన పేర్కొన్న తేదీ మరియు వేదికపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనవచ్చు.

స్థలం : రామచంద్రాపురం

తేదీ : 19.07.2024 — సం/- పర్యావరణ ఇంజనీర్

DIPR.No.1916-PP/CL/Advt/1/2024-25, తేది: 19.07.2024


# నేడు సింగరేణి పరీక్షలకు సర్వం సిద్ధం

## 272 పోస్టులకు 18,665 మంది పోటీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షలకు సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 20వ తేదీ నుండి కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు మొదలు కానున్నాయి. సింగరేణి సంస్థ మార్చి 1న విడుదల చేసిన నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 10 కేటగిరీలలో 272 ఎక్స్టర్నల్ పోస్టుల భర్తీకి ఈ నెల 20, 21 తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సంస్థ సిఎండి ఎన్ బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు మొత్తం 18,665 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారన్నారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు సింగరేణి చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలను జరుపుతున్నాని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఈడిసిఐఎల్ నేతృత్వంలో ఇవి జరుగనున్నాయని వెల్లడిం చారు. ఈ పరీక్షల నిర్వహణకై హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో 12 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షకు గంటన్నర ముందు కేంద్రానికి చేరుకోవాల న్నారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే కేంద్రం గేట్లు మూసివేయబడతాయని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ అడ్మిటీ కార్డులతో పాటు, ఏదేని ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్ పోర్టు ఫోటోలను తీసుకు రావాలన్నారు. ఇక పోస్టుల భర్తీ విషయంలో మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు. ఎవరైనా పోస్టులు ఇప్పిస్తామని మాయమాటలు చెబితే వారి వివరాలను సంస్థ విజిల్స్ విభాగం, పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.


**సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్**

ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం

**మాతో చేరండి**

**శాస్త్రీయ మరియు సాంకేతిక స్థానాలు**

మేం అద్దె ప్రాతిపదికన స్వీకరిస్తున్నాం

**ప్రాజెక్ట్ అసోసియేట్ (ఫ్రెషర్స్)**
**ప్రాజెక్ట్ ఇంజనీర్**
(0-4 సం॥ల యొక్క అనుభవం)

**ప్రాజెక్ట్ మేనేజర్ / ప్రాజెక్ట్ డెలివరీ మేనేజర్ / ప్రోగ్రాం మేనేజర్ / నాలెడ్జ్ పార్ట్నర్**
(9-15 సం॥ల యొక్క అనుభవం)

**సీనియర్ ప్రాజెక్ట్ ఇంజనీర్ / ప్రాజెక్ట్ లీడ్ / మోడ్యూల్ లీడ్**
(3-7 సం॥ల యొక్క అనుభవం)

**విద్యార్హత**

1. BE/B.Tech లేదా సమాన డిగ్రీ
2. సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ/ కంప్యూటర్ అప్లికేషన్/MBA
3. ME/M.Tech లేదా సమాన డిగ్రీ
4. Ph.D

**నాన్-టెక్నికల్ స్థానాలు**

**ప్రాజెక్ట్ సపోర్ట్ స్టాఫ్ / ప్రాజెక్ట్ ఆఫీసర్**

**విద్యార్హత**

1. 50% కనీస మార్క్‌లతో గ్రాడ్యుయేట్
2. పోస్ట్ గ్రాడ్యుయేట్
3. CA/LLM/CS
4. రెండు సంవత్సరాల పూర్తి కాలం MBA/ సంబంధిత రంగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ వృత్తిరీత్యా అర్హత



**ప్రతిభావంతుల కోసం అన్వేషణలో ఉత్తేజవంతమైన మరియు పోటాపోటీ నియామకాలు**

**ప్రదేశం: భారతదేశం అంతటా**

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ - ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి ప్రారంభమయ్యే 20వ రోజు

**సవివర ప్రకటనకు మరియు దరఖాస్తు పెట్టుకోవడానికి WWW.CDAC.IN యొక్క "CAREERS" పేజ్ దర్శించండి.**

Corporate Communications/CORPHRD/C-DAC Pune/2024

CBC 06132/12/0007/2425

ప్రకటన నం.CORP/JIT/02/2024 — జాతి అభివృద్ధి కొరకు సాంకేతికతా పురోగతి — కార్పొరేట్ HRD

వార్త

ప్రకృతి అంతా త్యాగంతో, ప్రేమతో మనల్ని సేవిస్తుండగా, మనం ప్రకృతిపట్ల, సాటి ప్రాణుల పట్ల ఎలా ఉంటున్నామో ఆలోచించాలి.

-ఎమ్. షాగిన్వ్యాన్

# పాత్రధారులే కాదు సూత్రధారులూ మూలమే

**మాదకద్రవ్యాలను నిరోధించడం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. వినియోగం, ఉత్పత్తి, నిల్వ, వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్ని దేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, సింగపూర్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్షలు విధిస్తున్నాయి. పాలకులు కూడా అలాంటి కఠిన శిక్షల వైపు దృష్టి సారించాలి. ఇందులో భాగస్వామ్యమైతే ఏ పరిస్థితుల్లోనూ చట్టం, శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం ఏర్పడాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.**

దామెర్ల సాయిబాబ

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజమనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయబలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవజాతిని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతూనే ఉన్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు కాదు వేలాది టన్నుల మాదకద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నది. అప్పుడప్పుడు మత్తుపదార్థాలు పట్టుబడుతున్నా బాధ్యులపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది అత్యంత స్వల్పమనేది నిఘా వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. నిత్యం దేశంలో కోట్లాది రూపాయల విలువైన ఈ మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. నిందితులు దొరుకుతూనే ఉన్నారు. జైళ్లకు వెళ్లి వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు.తాజాగా ఆఫ్రికా దేశాల నుంచి కొకైన్ తీసుకువచ్చి భారత దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్న అంతర్జాతీయ సిండికేట్ లింకును తెలంగాణ యాంటినార్కోటిక్ బ్యూరో పోలీసులు పట్టుకున్నారు. నైజీరియాలోని డాన్ ఆదేశాల మేరకు ఒక మహిళ తరుచుగా డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాద్‌లోని పెడ్లర్లకు విక్రయిస్తున్నట్లు బయటపడింది.ఆ మహిళతోపాటు ఒక ఫ్లాట్‌లో ఉంటున్న నలుగురిని అరెస్టు చేసి వారివద్ద నుంచి ముప్పైఐదు లక్షల విలువైన దాదాపు రెండువందల గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారివద్ద డ్రగ్స్ కొంటున్న పదమూడు మంది వినియోగదారులను కూడా గుర్తించారు. అందులో ప్రముఖ సినీనటి సోదరుడు కూడా ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందులో ప్రధాన నిందితురాలు బ్లెస్సింగ్ రైళ్లు, విమానాల్లో ప్రయాణిస్తూ ఇప్పటి వరకు ఇరవైసార్లకుపైగా డ్రగ్స్ హైదరాబాద్‌కు తీసుకువచ్చినట్లు దర్యాప్తులో బయటపడింది. ఆమెతోపాటే పోలీసులకు చిక్కిన మరొకవ్యక్తికి పదమూడు లక్షలకుపైగా కమిషన్ అందినట్లు గుర్తించారు. అంటే ఆ వ్యక్తి గత ఏడు నెలల్లో రెండున్నర కిలోల కొకైన్ సరఫరా చేసినట్లు అంచనా వేస్తున్నారు. ఇక చెన్నై, ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో పట్టుబడుతున్న హెరాయిన్ విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంతకుముందు కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో నాలుగువేల కోట్లరూపాయలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఏదో ఒకవ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నది కాదు. నావికాదళం అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో చిక్కుతున్నదే. ఇటీవల ఇద్దరు మహిళలు సూట్‌కేసుల్లో రహస్యంగా వైరుబండిళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. కస్టమ్స్ అధికారులు అప్రమత్తంగా ఉండడంతో కనుగొనగలిగారు. మరికొందరు శరీరంలోని రహస్య భాగాల్లో డ్రగ్స్‌ను దాచుకొని తీసుకువస్తున్న వారు కూడా పట్టుబడడం దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణా, పంపిణీ చేస్తున్న బాగోతం అసోం,పంజాబ్‌లలో ఇటీవల వెలుగుచూసింది.


## ఒక్క మాట

మహారాష్ట్ర, పంజాబ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ముంబాయి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ కూడా అంగీకరించక తప్పడంలేదు. అధికారుల కళ్లుగప్పి ఎన్ని వందల టన్నుల మాదకద్రవ్యాలు భారత్‌లోకి తరలిస్తున్నారో అంచనాలకే అందవు. ఇంకొక పక్క గంజాయి సాగుదేశంలో అనేకరాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లోకూడా భారీగానే సాగుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ నెలలవ్యవధిలోనే యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో సాగుచేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతులు కూలీలపై కేసులు పెడుతున్నారు. అటు గంజాయి కానీ, ఇటు అత్యంతకీలకమైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే అసలైన సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాలను యధావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదకద్రవ్యాలు అఫ్ఘనిస్థాన్ నుండి భారత్‌కు చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నది. ఈ సరఫరా ముఠాలపై నిఘావేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్‌బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర పోలీసు విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. సిబ్బంది కొరత కూడా మరొక కారణంగా చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రా లతోపాటు దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు పదిహేనువందల టన్నుల కుపైగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలనుబట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. ఎన్నోసార్లు పట్టుబడినప్పుడు కొందరి పెద్దల పేర్లుకూడా బయటకు వచ్చాయి.గతంలో ఒకసారి హైదరాబాద్ నగరంలో భారీఎత్తున డ్రగ్స్ పట్టుబడడంతో అప్పటి పోలీసు ఉన్నతాధికారి విలేకరుల సమావేశం పెట్టి ఇందుకు సంబంధించి కొందరిని అరెస్టుచేశామని, మరికొందరి అరెస్టుకు రంగం సిద్ధంచేశామని, దర్యాప్తు జరుగుతున్నది గనుక పేర్లు వెల్లడించలేమని, ఆధారాలు లభిస్తే వివరాలు ప్రకటించి ఎంతటి పెద్దవారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో, ఆ పెద్దలు ఎవరో ఇప్పటికీ తెలియకుండాపోయింది.లక్షలాది రూపాయల విలువైన కొకైన్ సరఫరా చేస్తూ ఎన్నోసార్లు నైజీరియన్లుపట్టుబడ్డారు. గతంలో కూడా భారత్‌లో ఇలానే మత్తుపదార్థాలు అమ్ము తూ పట్టుబడి జైళ్లకు వెళ్లి తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీమళ్లీ పట్టు బడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొన్నటి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా బయటకు వచ్చిన డ్రగ్స్ కుంభకోణంలో పలు సినీ ప్రముఖులు పేర్లు వెలుగు చూశాయి. వారిని విచారణకు పిలిపించేటప్పుడు పెద్దఎత్తున ప్రచారం చేశారు.కానీ ఆ తర్వాత ఆ కేసు కూడా షరామామూలే. ఇలా పట్టుబడప్పుడు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ ఆ తర్వాత ఆ కేసులు ఏమవుతున్నాయి? ఎంత మందికి శిక్షలుపడుతున్నాయి?తదితర వివరాలు ఏమీ చెప్పడం లేదు. వాస్తవంగా చూస్తే అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. సమర్థవంతంగా దర్యాప్తు లేకపోవడం, చట్టాల్లో ఉన్న లోపాలను ఆసరా చేసుకొని నిందితులు సులభంగా బయటకు రాగలుగుతున్నారు. గత ఐదేళ్లలో ఎంతమంది పట్టుబడ్డారు? ఎన్ని కేసులు పెట్టారు? ఎందరికి శిక్షలు పడ్డాయని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎన్నో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. మొత్తంమీద ఈ జాడ్యంపెరిగిపోతున్నది. వ్యూహం ప్రకారం ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న పిల్లలను కూడా ఈ వ్యసనంలోకి దింపుతున్నారు. మాదకద్రవ్యాలను నిరోధించ డం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. వినియోగం, ఉత్పత్తి, నిల్వ, వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్నిదేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, సింగపూర్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్షలు విధిస్తున్నాయి.పాలకులు కూడా అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టిసారించాలి. ఇందులో భాగస్వామ్యమైతే ఏ పరిస్థితుల్లోనూ చట్టం, శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం ఏర్పడాలి. పాత్రధా రులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది. ●

# పతనం అంచున ప్రజారోగ్యం?

ఏవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో రకరకాల వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే రాబోయే ఎన్నికల గూర్చి కొందరు, ఉన్న ప్రభుత్వాలను ఎలాకూలదోయాలని మరికొందరు,పదవుల కోసం పరితపిస్తూ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేసే ఇంకొందరు రాజకీయ నేతలు కాలం గడుపుతున్నారు.దేశంలో డెంగ్యూ,చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా మరెందరో ఆస్పత్రిపాలవుతున్నారు. ప్రజారోగ్యం ఇంతటి తీవ్ర పరిస్థితుల్లో ఉన్నా బాధ్యత కలిగిన రాష్ట్రాల పాలకులకు కానీ, కేంద్ర పెద్దలకు కానీ ప్రజల పరిస్థితి పట్టించుకునే తీరిక, ఓపిక ఉన్నట్లు కన్పించడం లేదు.ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అన్నింటికంటే మించి ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా ఇరవైఐదేళ్లలోపు ఉన్న యువకులతో సహా ఎందరో గుండెజబ్బులతో పరలోకానికి పయనం కడుతున్నారు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరూ అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడు తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. మొన్నటి కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుండి ఇప్పటికీ కొందరు కోలుకోలేకపోతున్నారు. కరోనా చికిత్సకు వాడిన మందుల ప్రభావం నేటికీ కొందరిపై తీవ్రంగానే చూపుతున్నది. మామూలు మనుషులు కాలేకపోతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో కొత్తమందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాలు చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది వర్షాలు కొంత ఆలస్యంగా ఆరంభమైనా జ్వరాలుమాత్రం విజృంభించాయనే చెప్పొచ్చు. అవి ఎందుకు వస్తాయో? ఎలా వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి అలా ఉంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఒకటి, రెండు రోజుల కాదు. వారాల తరబడి మంచం వదల్లేకపోతున్నారు. చికెన్‌గున్యా లాంటి వ్యాధి సోకినవారు అయితే కొన్ని రోజులు కాలకృత్యాలకు కూడా మరొకరి సహాయం లేకుండా తీర్చుకోలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఈ వ్యాధి తగ్గినట్లు కన్పించినా ఈ యేడాది మరింత విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. వాస్తవంగా చికెన్‌గున్యా ఇప్పటికిప్పుడు పుట్టింది కాదు. 1953లోనే టాంజేనియాలో దీనిని కనుగొన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. మన దేశానికి సంబంధించి 1955లో కోల్‌కతాలో కన్పించింది. ఆ తర్వాత 1962 ప్రాంతంలో కేరళ, తమిళనాడులోకి వ్యాపించి ఆంధ్రప్రదేశ్‌లో కూడా అక్కడక్కడ కన్పించిందంటున్నారు. ఈడీసీ ఈజిప్ట్ అనే దోమకాటువల్ల ఈవ్యాధిసోకుతుందని ఈదోమ మురుగునీటిలో కాకుండా మంచినీటిలో ఉద్భవిస్తుందని పగలు మాత్రమే సంచరిస్తుందని శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. దీనికితోడు డెంగ్యూ,స్వైన్‌ఫ్లూ వంటి జ్వరాలు వీరవిహారం చేస్తున్నాయి. పరిస్థితి రానురాను తీవ్రరూపం దాలుస్తున్నా పాలకులు మాత్రం శ్రద్ధచూపడం లేదు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పతనం అంచునకు చేరుకుందనే చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందులు, మందు బిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. అవసరం మేరకు సిబ్బంది లేరు. డాక్టర్లు ఉండరు.ఉన్నా సకాలంలో విధులకు హాజరుకారు. సమీక్షలు,పర్యవేక్షణలు అంటూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా అవి నగరాలు,పట్టణాలకే పరిమితమవుతున్నాయి. దీనికి తోడు పేరామిలటరీ సిబ్బంది కొరత అన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని దురదృష్టపు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇక వచ్చీరాని వైద్యంతో కొందరు గ్రామీణప్రాంతంలో చేస్తున్న చికిత్సలతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నకిలీ డాక్టర్లు కూడా పరిస్థితిని మరింత దిగజారుస్తున్నట్టు చెప్పొచ్చు. కనీస విద్యార్హత లేకపోయినా తెల్లకోటు తొడుక్కోవడం, మెడలో స్టెథస్కోప్ తగిలించుకొని డాక్టర్లుగా చెలామణి అవుతూ ఏకంగా క్లినిక్‌నే ప్రారంభిస్తున్నారు. నకిలీ వైద్యులు అనుమతులు లేని క్లినిక్‌ల బాగోతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌యే కాదు దేశమంతా విస్తరించిపోయింది. దేశరాజధానిలో నకిలీ డాక్టర్ల ముఠా గురించి ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలో ఆరేడు నెలలక్రితం కేసు దాఖలైంది. పిత్తాశయంలో రాళ్లు తొలగించడంతోపాటు సిజేరియన్ ప్రసవాలకు సంబంధించిన శస్త్రచికిత్స ఈ ముఠా చేస్తుండేది. ఆ క్లినిక్‌లో సర్జరీ చేయించుకున్న ఇద్దరు రోగులు ప్రాణాలు కోల్పోవడంతో ఈ ముఠాసభ్యుల బాగోతం వెలుగు చూసింది.వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు వైద్యులను మరో ఇద్దరు నకిలీ డాక్టర్లను అరెస్టు చేయడంతో మొత్తం గుట్టురట్టు అయింది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. వైద్యఆరోగ్య శాఖ రోగులకు చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ వ్యాధులకు మూలకారణమైన కలుషిత నీరు సరఫరా కాకుండా పటిష్టమైన ఏర్పాటు చేయాలి. ప్రజారోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వాలపైనే వదలకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా ఈయజ్ఞంలో పాలుపంచుకోవాలి.

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.



అరిస్టాటిల్

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు.అదృష్టం, మానవప్రయత్నం ఈ రెండూ కార్యసాధనకు రెండు చక్రాలు.



డబ్ల్యు.ఎమర్సన్

# పాఠ్యాంశాల రూపకల్పనలో మార్పులు రావాలి

జోస్యుల వేణుగోపాల్

రాయల బాలశిక్షతో మొదలై రాకెట్ల నిర్మాణ, వినియోగ విషయాలదాకా ఎదుగుతూ వచ్చిన విద్యావ్యవస్థలో ఎంత నేర్చుకున్నా నేర్చుకోవాల్సింది ఇంకాఎంతో మిగిలేఉంది. మనిషి నైపుణ్యాన్ని, నాగరికతను పెంచేది, ఉపాధితో డబ్బు సంపాదించేది, ఉన్నతంగా బతకడం కోసం సంస్కృతి సాంప్రదాయాల కలయికల మిళిమితమైన సాంకేతిక విద్య నేర్పడమనేది ముఖ్యం. ఇలా పరిపూర్ణమైన విద్యను బోధించేలా భాష ఏదైనా కేంద్రస్థాయి నుండి విద్యా సిలబస్ విధానంలోమార్పు తీసుకురావాలి. నేడు మాతృభాషలు, మాండలికాలు కూడా ప్రాంతీయ ముద్రలు పడి చులకనగా చూడబడుతున్నాయి. ఒక భాషను, లేదా ఒకనాటి వ్యక్తులు చరిత్రలను, పురాతన ప్రాశస్త్య విషయాలను సిలబస్‌లో చేర్చిన సందర్భంలో ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలు, అభిప్రాయాలు సేకరించకుండా, రాజకీయ లేదా కొన్ని మేధావివర్గాలు తీసుకున్న నిర్ణయాలు కుల, మత, ముద్రలు వేసుకొని తీవ్రమైన బేధాభిప్రాయాలతో విషయం న్యాయస్థానాలకు ఎక్కి,ఏవీ కార్యరూపం దాల్చక విద్యార్థులకు అశనిపాతంగా మారుతున్నాయి.కొన్నిభాషలు మాట్లాడే వాళ్లు మరికొన్ని భాషలు మాట్లాడే వాళ్లకు లోకువ. చరిత్రల్లోని మంచి విషయాల్లో చెడు వెతికేవాళ్లు, చెడునే మంచిలా ఆదర్శంగా తీసుకునేవాళ్ల వల్ల నేటి విద్యావిధానం విధ్వంసానికి గురైంది. తద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం కన్‌ఫ్యూజ్ అయింది. ఎక్కువ డబ్బు సంపాదించాలంటే ఎక్కువగా చదువుకోవాల్సిందే. రాష్ట్రాలు లేక దేశాలు దాటాల్సిందే అన్న భావన ఉంది. రాష్ట్రాల భాషలు, భావాలు, అలవాట్ల మధ్య ప్రాంతీయ సంస్కృతుల వ్యత్యాసాలు సహజమైనందువల్ల దేశవ్యాప్తంగా ఒకే రకమైన సిలబస్‌తో కూడిన విద్యావిధానానికి ప్రాధాన్యత లేకపోవడం ఒక కారణం. ఈ సాంస్కృతి, సాంకేతిక, ప్రాంతీయ అసమానతలతో తయారైన సిలబస్ వల్లవిద్యార్థుల్లో దేశంపట్ల దేశ నాయకులపట్ల ఏకీకృత భావన శూన్యమయింది. కేవలం ఉపాధి కోసమే విద్యను బలవంతంగా చదువుకుంటున్నారు.ఒక రకంగా చెప్పాలంటే చదువు కొనుక్కుంటున్నారు. యువత సంపాదన కోసం కాకుండా సమాజం కోసం బతికేలా తయారవ్వాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పు రావాలి. ఇక బాల్యం నుండి ఆర్థిక ఇబ్బందుల వల్ల అత్తెసరు మార్కులతోనైనా డిగ్రీ పట్టాపుచ్చుకున్న ఎందరో పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు దొరకక ఉసురు తీసుకుంటున్నారు. అన్ని జాతులను,అన్నిజీవరాశులను, ప్రకృతిని, మతాలను, కులాలను, సంస్కృతులను, భాషలను ఏకీకృతం చేసి పాఠ్యాంశాలు రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో పరిపూర్ణత కలిగి,ఉత్తమమైన భావాలు కలిగిన సమాజం ఏర్పడిఉగ్రవాదాలకు, వితండ వాదాలకు తావులేకుండా ఉంటుంది. వివక్ష లేకుండా అన్ని భాషల,అన్ని సంస్కృతుల గొప్పతనాన్ని బోధిస్తూ ఉన్నతస్థాయి శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్, అన్ని రకాల ఉత్పాదక రంగాలను గురించి సబ్జెక్ట్‌ల వారీగా విడగొట్టకుండా ఏకీకృత విద్యావిధానంలోని సిలబస్‌ను చదువుకున్న ప్రతి ఒక్కరూ అన్నిప్రాపంచిక విషయాలపైన అవగాహన పెంచుకొని సమాజంలో గౌరవప్రదమైన సంపాదనతోబతకవచ్చు. కలిమిలేముల పట్ల, కష్టసుఖాల పట్ల, సవివరమైన భావనతో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనే ధైర్యశాలిగా పాఠశాల విద్యలో పునాది పడాలి. ఏ దేశంలోనైనా రాజకీయ వాదనలకు, ఆధిపత్య ధోరణలకు అవకాశమివ్వని విద్య ఆ దేశానికి ఆర్థికపటుత్వాన్ని కలిగిస్తుంది. ●

# ప్రజావాక్కు



### చెక్ డ్యాంలను పునరుద్ధరించాలి

**రాష్ట్రవ్యాప్తంగా** గత అయిదుసంవత్సరాలలో చెక్ డ్యాంలను పట్టించుకున్న పాపానపోలేదు. ఇప్పుడు అవి మరమ్మత్తులకు నోచుకోక, పూడికలతో శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా మిగిలిపోయాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో చెక్ డ్యాంలలో చుక్క నీరు నిలవని దుస్థితి నెలకొంది. దీంతో వన్యప్రాణులు దాహార్తి తీర్చుకోవడానికి సమీప గ్రామాల్లోకి వస్తున్నాయి. అలాగే కొద్దిపాటి భూములు కలిగిఉన్న సన్నకారురైతులకు ఈ చెక్ డ్యాంలు ఎంతో ఉపయుక్తంగా ఉండేవి.భూగర్భజలాలు పెరగడానికి దోహదపడేవి. ప్రభుత్వం ఇప్పటికైనా వాటిని మరమ్మత్తులు చేసి, పూడికలను తొలగించి గరిష్ట స్థాయిలో నీరు నిల్వ ఉండేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పూర్తిస్థాయిలో చెక్ డ్యాంలను పునరుద్ధరించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎర్రమట్టి దిబ్బలకు పెనుముప్పు

**విశాఖ జిల్లాలోని** జాతీయ భౌగోళిక వారసత్వ ప్రదేశం ఎర్రమట్టి దిబ్బల ఉనికి పెనుప్రమాదంలో పడింది.భీమిలి సమీపంలో దాదాపు1200ఎకరాల్లో ఎర్రమట్టి దిబ్బలు విస్తరించి ఉన్నాయి. వీటిలో 262 ఎకరాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జియో హెరిటేజ్ సైట్‌గా ప్రకటించింది. ఈ దిబ్బలకు సమీప భూములకు ఇటీవల కాలంలో మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. భూముల రేట్లు కూడా భారీగా పెరిగాయి. ఇవన్నీ ఎర్రమట్టి దిబ్బల ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. భారీ యంత్రాలతో మట్టి దిబ్బలను తవ్వేశారు. దీంతో సహజంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బల సహజత్వం దెబ్బతింటుంది.ఈ దిబ్బలకు చుట్టుపక్కల తవ్వకాలు సాగడంతో వీటికి భారీ ముప్పు ముంచుకొస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అలవెన్సులు వర్తింప చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ సంస్థలలో పని చేసే వికలాంగులైన ఉద్యోగులు అటెండర్ నుండి ఐఎఎస్ ఆఫీసర్ వరకు ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన హక్కులు,అలవెన్సు లు రాయితీలు2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సామాజిక న్యాయంలో భాగంగా వారికి తప్పకుండా వర్తింపచేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### మారని రోడ్ల దుస్థితి

**తెలంగాణ** రాష్ట్రవ్యాప్తంగా రహదారులు దెబ్బతిన్నాయి. ఎటు చూసినా రాళ్లతేలినదారులు నోళ్లతెరిచిన గుంతలే దర్శనమిస్తున్నాయి. ఈ రోడ్ల వల్ల వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో చాలా చోట్ల రహదారుల మరమ్మతులకు టెండర్లు వేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు.రోడ్ల మీద ప్రయాణంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన ఆర్అండ్‌బి రోడ్లపై ఎవరి ఇష్టానుసారంగా వారు నడిరోడ్డుపైగుంతలు తీయడంవల్ల వాహనదారులుపడే ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గుంతలమయమైన రోడ్ల మరమ్మత్తులకై తగిన చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### లోపభూయిష్టంగా ఉద్యోగ బిల్

**కర్ణాటక** తెచ్చిన ఉద్యోగాలబిల్ లోపభూయిష్టంగా ఉంది. స్థానికులకు మాత్రమే ఉద్యోగాల పేరుతో తీసుకొచ్చే బిల్ కారణంగా రాజ్యాంగ స్ఫూర్తి కొరవడడంతోపాటు భారతీయ వైవిధ్యత దెబ్బతింటుంది. భారత్ ఇవ్వాలా ప్రపంచ వేదికలపైన సూపర్ పవర్‌గా నిలిచింది. అంటే దానికి కారణం ఆ వైవిధ్యత అనే గుర్తుపెట్టుకోవాలి. అంతేకాకుండా రాజ్యాంగపరంగా లభించే సమానత్వం,సంచార స్వేచ్ఛ,ఉద్యోగాలు పొందే స్వేచ్ఛ లాంటివి అన్ని పొందకుండా రాజ్యాంగ స్ఫూర్తి కొరవడుతుంది. అలా కాకుండా రాజ్యాంగ సమాఖ్య లక్షణాలకు అనుగుణంగా లేదా రాజ్యాంగ స్ఫూర్తితో చర్యలు చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### రాజ్యమేలుతున్న కల్తీ ఆహారం

**కల్తీఆహారపదార్థాలు** మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ఎంతకాలంలోగా వినియోగించాలనే వాటిని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు. పాలు,పెరుగు,సుగంధ ద్రవ్యాలు,నెయ్యి డాల్డా, పోపుగింజలు, మసాల దినుసులు, పొడులు, పసుపు, కారం, తదితర వస్తువులతోపాటు పచ్చళ్లు వంటి పదార్థాలు కూడా యధేచ్ఛగా గురవుతున్నాయి. ఆహార తయారీదారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు లేకుండానే తయారు చేసి విక్రయిస్తున్నారు. ఆహార కల్తీ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సిపిఎస్ రద్దు చేయాలి.. ఒపిఎస్ పునరుద్ధరించాలి!

పాకాల శంకర్‌గౌడ్

భారతదేశంలోని రాజస్థాన్,ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాయి. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను గుర్తించి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తుతం ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తాం అని అభయహస్తం కింద గ్యారెంటీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా సిపిఎస్ రద్దు కోసం కార్యాచరణ లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. సిపిఎస్ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాల్సి ఉంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఒపిఎస్‌పునరుద్ధరణ దిశగా ప్రభుత్వంచర్యలు తీసుకుంటుందని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సిపిఎస్ ఉద్యోగి ఉద్యోగంలో ఉండగా మరణిస్తే వారికి వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ల కన్నా తక్కువ ఉన్న సందర్భాలు ఉన్నాయి. సామాజిక ఆర్థిక భద్రత లేక వారి కుటుంబాలు వీధిన పడ్డాయి.వారికుటుంబాలకి భద్రత కల్పిస్తూ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3.69 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. నూతన ఉద్యోగ నియామకాల వల్ల ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో అటెండర్ నుంచి ఐఎఎస్ అధికారులవరకు దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగులు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ పరిధిలో పనిచేస్తున్నారు. 1 జనవరి 2004 తర్వాత నియమితులైన కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీం(ఎన్‌పిఎస్)లేదా (సిపిఎస్)ను వర్తింపచేస్తూభారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ పథకంలో 18నుండి 60 సంవత్సరాల వయసు గల భారత పౌరులు ఎవరైనా చేరవచ్చు.చేరిన ప్రతి వ్యక్తికి పాన్‌కార్డు జారీ చేయబడుతుంది. అప్పటివరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఓపిఎస్‌ను రద్దు చేసి దాని స్థానే సిపిఎస్‌ని తీసుకువచ్చారు. సిపిఎస్ విధానాన్ని కేంద్రప్రభుత్వం సూచనల మేరకు దేశంలోని మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయి. పెన్షన్ల ఆర్థిక భారం ప్రభుత్వాలపై పడకుండా ఉండడానికి ఈ సిపిఎస్‌ని తీసుకువచ్చారు.కాని ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రతను విస్మరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం జీవోఎంఎస్ 653 ప్రకారం 1 సెప్టెంబర్ 2004 నుండి సర్వీసులో చేరిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, విశ్వవిద్యాలయాల ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందుతున్న సంస్థల్లోని ఉద్యోగులు, అటానమస్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిపిఎస్ విధానాన్ని రాష్ట్ర




ప్రభుత్వం అన్వయించుకుంటూ 23ఆగస్టు 2014న జీవోను జారీ చేసింది. దీనితో 1 సెప్టెంబర్ 2004 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సిపిఎస్ పరిధిలోకి తీసుకువచ్చినట్లు అయింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్ పరిధిలో పనిచేయడంవల్ల రిటైర్మెంట్ సమయంలో వచ్చే 50శాతం పెన్షన్, కుటుంబ సభ్యులకు 30 శాతం పెన్షన్, కనీసం 16 లక్షల గ్రాట్యూటీ, కమ్యూటేషన్ వంటి సౌకర్యాలను కోల్పోతున్నారు.నూతన పెన్షన్ విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నప్పటి నుండి దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలు చేయడం ప్రారంభించాయి. ఈ ఉద్యమాల తీవ్రత ఏస్థాయిలో ఉందంటే గల్లీలో ప్రారంభమైన ఉద్యమాలు ఢిల్లీ వరకు చేరాయి. సిపిఎస్ ఉద్యోగి తన బేసిక్ పే డిఏలలో కలిపి 10శాతం మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రభుత్వం నుంచి మరో 10శాతం సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్ట్‌లో జమ చేస్తారు. ఉద్యోగికి కేటాయించిన పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్‌లో ఈ సొమ్ము జమవుతుంది. ఉద్యోగి పదవి విరమణ పొందే వరకు జమ అయిన మొత్తంనుంచి 60శాతం డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు. మిగతా 40 శాతం డబ్బును భారతీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడతారు. దానిపై వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్ కింద రిటైర్డ్ ఉద్యోగికి చెల్లిస్తారు. ఒకవేళ షేర్‌మార్కెట్లో నష్టాలను చవిచూస్తే ఉద్యోగి డబ్బుల నుంచి తీసుకుంటారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల డబ్బులు స్టాక్ మార్కెట్లోపెట్టి లాభనష్టాలపై ఉద్యోగి పెన్షన్ ఇవ్వడం అనేది చాలా విచారకరం. వారి సొమ్ముకు ఆర్థిక భద్రత లేకుండాపోతుంది.సిపిఎస్ విధానం నష్టదాయకంగా ఉందని దాన్ని రద్దుచేసి ఓపిఎస్‌ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలుఏళ్లుగా డిమాండ్ చేస్తున్నాయి. సిపిఎస్‌ని రద్దు చేసుకునే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ ఆథారిటీ (పిఎఫ్ ఆర్ డిఏ) చట్టం ప్రకారం వీలు కల్పిస్తుంది. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా వారి ఉద్యోగుల సామాజిక ఆర్థిక భద్రత కోసం సిపిఎస్‌ని రద్దు చేయాలనుకుంటే చేసుకునే స్వేచ్ఛఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిపిఎస్ ఉద్యోగుల కోసం జీవో ఎంఎస్ నెంబర్ 58 ప్రకారం ఉద్యోగి మరణిస్తే వారి వారసులకు కుటుంబ పెన్షన్ చెల్లించబడుతుందని ఉత్తర్వులు జారీచేశారు. దీనిలో అప్పటివరకు ఉద్యోగ జీతం నుండి మినహాయించబడిన సిపిఎస్ చందా మొత్తం ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఏళ్లుగా సిపిఎస్ రద్దుకోసం పోరాటం చేస్తున్నాయి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు రాష్ట్రంలోని ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తుంది. పిఆర్సీ బకాయిలను కూడా చెల్లిస్తుంది. ఏళ్లుగా సాధ్యం కానీ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు మోక్షం కల్పించింది. 317 జీవో బాధితుల పక్షాన సానుకూల నిర్ణయం తీసుకునే చర్యలు ప్రారంభించి ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా నిలిసింది. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో అభయహస్తంలో ఇచ్చిన గ్యారంటీప్రకారం సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ●

# దేశంలోకి మాదకద్రవ్యాలను అనుమతించం

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జులై 19:** దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ కనీసం ఒక గ్రామ్ మాదకద్రవ్యాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం అనుమతించబోదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గురువారం స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల సరఫరా గొలుసును సమూలంగా ధ్వంసం చేయడానికి యాంటీ నార్కొటిక్ ఏజెన్సీలు కఠినవైఖరి అలంభించాలని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మాదకద్రవ్యాల నిరోధక సంస్థల సీనియర్ అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మనస్ హెల్ప్‌లైన్ నంబర్ '1933' తోపాటు ఈ-మెయిల్ ఐడి ఇన్ఫో.ఎన్‌సిబిమనస్




ఎట్‌దిరేట్ జిఓవి.ఇన్.ను కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రజలు ఉపయోగించుకుని అక్రమ మాదకద్రవ్యాల గురించిన సమాచారాన్ని ఎన్‌సిబి అధికారులకు అందించవచ్చని, అలాగే సదరు ఈ మెయిల్ ఐడి ద్వారా తమకు తెలిసిన సమాచారాన్ని నమోదు చేయవచ్చని ఆయన వివరించారు. అక్రమ మాదక ద్రవ్యాల వ్యాపారం ద్వారా వచ్చే సంపాదనతోపాటు అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారమంతా మాదకద్రవ్య ఉగ్రవాదంగా తయారై దేశ భద్రతకే పెనుముప్పుగా తయార యిందని కేంద్రమంత్రి అన్నారు. మాదక ద్రవ్యాలను ఉపయోగించే వారిని పట్టుకోవడమే కాకుండా మాదకద్రవ్యాల పూర్తి నెట్‌వర్క్‌ను ఛేధించడమే అన్ని రకాల మాదకద్రవ్యాల నిరోధక సంస్థలు తమ లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మన దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రాలను ఏ రూపంలోనూ అనుమతించే ప్రసక్తేలేదని, అలాగే అక్రమ మాదకద్రవ్యాల రవాణా కోసం దేశ సరిహద్దులను ఏ రకంగానూ ఉపయోగించుకునేందుకు అవకాశం ఉండకుండా మాదకద్రవ్యాల నిరోధకసంస్థ (ఎన్‌సిబి) అధికారులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. అక్రమ మాదకద్రవ్యాల సరఫరా చైన్‌ను ధ్వంసం చేయడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ కఠినంగా ఉండాలని, అలాగే అక్రమ మాదక ద్రవ్యాలసరఫరాను అడ్డుకునేందుకు భూ, వాయు, జలమార్గాలను తనిఖీ చేయాలన్నారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో మాదకద్రవాలకు వ్యతిరేకంగా పటిష్టంగా పోరాటం చేస్తున్నదని, అందుకోసం నిర్మాణాత్మక, సంస్థాగతంగా, సమాచారపరంగా సంస్కరణలు చేపట్టిందని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక సంస్థలకు, వాటి అధికారయంత్రాంగానికి మాదకద్రవ్యాలను తీసుకున్నారో లేదో ప్రాథమికంగా గుర్తించేందుకు త్వరలో కిట్‌లను ప్రభుత్వం సమకూర్చనున్నదని, తద్వారా ఆయా సంస్థలు సులభంగా కేసులు నమోదు చేసే అవకాశం కలుగుతుందని కేంద్రమంత్రి అన్నారు.

# బిన్‌లాడెన్ సన్నిహిత నేత పాక్‌లో అరెస్ట్

**ఇస్లామాబాద్, జులై 19:** పాకిస్తాన్ కౌంటర్ టెర్రర్ టీమ్ అధికారులు ఆల్‌ఖైదా నాయకుడిని అరెస్టుచేసారు. ఒసామా బిన్ లాడెన్‌కు అత్యంత విధేయుడిగా కొనసాగిన అమిన్ ఉల్ హఖ్‌ను అరెస్టుచేసినట్లు ప్రకటించారు. 9/11 దాడుల్లో కూడా బిన్ లాడెన్‌కు కీలకంగా పనిచేసి మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించినట్లు చెపుతున్నారు. అల్‌ఖైదాకు సంబంధించి అనేక సంవత్సరాల తర్వాత మొట్టమొదటి సారిగా పాక్ సిటిడి విభాగం అరెస్టుఉచేసిందని తెలుస్తోంది. అయితే పాకిస్తాన్‌లోని అనేక ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థలపై దాడులు విధ్వంసాలకు కుట్రలు పన్నినట్లు సిటిడి అధికారులు వెల్లడించారు. అయితే ఎక్కడ, ఎంతమోతాదులో విధ్వంసానికి కుట్రలు చేసాడన్న వివరాలు అందించలేదు. నిఘా ఏజెన్సీలతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అమిన్ ఉల్ హక్‌ను అరెస్టుచేసింది. అల్‌ఖైదాలో ఇపుడు సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నట్లు పాక్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఆతని పేరు ఐక్యరాజ్యసమితి నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో కూడా చేర్చింది. పాక్ అంతర్గత



వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. బిన్‌లాడెన్‌కు సెక్యూరిటీ కోఆర్డినేటర్‌గా వ్యవహరించినట్లు సిటిడి అధికారులు దర్యాప్తులో తేల్చారు. తాలిబన్ గ్రూపులు,

అల్‌ఖైదా బిన్ లాడెన్ వ్యూ హాల్లో కీలకంగా పనిచేసాడు. ఆయుధ సరఫరా, అమ్మకాలు వంటివికూడా నిర్వహించినట్లు తేలింది. 2011లో బిన్ లాడెన్‌ను హతమార్చిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌లోని ఉత్తర ప్రాంత నగరం అబొట్టాబాద్‌లో నక్కి ఉన్న బిన్‌లాడెన్‌ను నిష్ణాతులైన సైనిక బృందం ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ దాడులు నిర్వహించి హత్య చేసింది.

# జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి సన్నాహాలు

**రాంచి, జులై 19:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి రంగం సిద్ధంచేస్తోంది. సుమారు 25వేల మంది బిజెపి కార్యకర్తలతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈశనివారం రోజంతా సమావేశం నిర్వహిస్తున్నారు. రాష్ట్రవర్కింగ్ కమిటీ సమావేశంతోపాటు కార్యకర్తల సమావేశం కూడా అదేరోజు పూర్తిచేయాలనినిర్ణయించారు. బిజెపి నేతల వివరాలప్రకారం అమిత్‌షా పర్యటన పార్టీ కార్యకర్తల్లో మరింత నైతిక స్థైర్యం పెంచుతుందని చెపుతున్నారు. బిర్సాముండా ఎయిర్ పోర్టులో బిఎస్ఎఫ్ విమానంలో అమిత్‌షా అక్కడకు చేరుకుంటారు. ప్రభాత్ తారా మైదాన్‌లో ఏర్పాటుచేసే సమావేశానికి నేరుగా వెళతారు. సీనియర్ బిజెపి నాయకులు, పార్టీ

**25వేల మంది కార్యకర్తలతో నేడు అమిత్‌షా సమావేశం**

ప్రముఖులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పార్టీకేంద్ర కార్యాలయంలో సమావేశం అవుతారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత మొట్టమొదటిసారి అమిత్‌షా జార్ఖండ్ పర్యటనకు వస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ జైలు నుంచి విడుదలయి ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత కూడా అమిత్‌షా తొలిసారి పర్యటనకు వస్తున్నారు. జార్ఖండ్‌లోని ఐదు గిరిజన స్థానాలను లోక్‌సభ ఎన్నికల్లో కోల్పోవడంపై బిజెపి శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ఇపుడు అమిత్‌షా పర్యటనతో ఆపార్టీశ్రేణుల్లోకూడా పూర్తి విశ్వాసం నింపుతుందని పార్టీ కేడర్ చెపుతోంది. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు కూడా కీలక నాయకులతో సమావేశం అవుతారని చెపుతున్నారు.

అలాగే పార్టీ నిర్మాణక్రమం మరింతగా పటిష్టంచేసేందుకు జెపినడ్డాకూడా సమావేశాలు నిర్వహిస్తారని చెపుతున్నారు. జార్ఖండ్‌లోని 81 నియోజకవర్గాల్లో బిజెపి కేడర్‌కు మరింతగా పట్టు పెరుగుతుందని చెపుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 37స్థానాలనుంచి 25 స్థానాలకు పడిపోయింది. జెఎంఎం 30స్థానాలు గెలిచి కాంగ్రెస్ 16 స్థానాలు, ఆర్జేడి ఒకస్థానంతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ ఏడాది లోక్‌సభె న్నికల్లో బిజెపి సంఖ్య 11నుంచి ఎనిమిదికి పడిపోయింది. జెఎంఎం మూడు, కాంగ్రెస్ రెండు, ఎజెఎస్‌యు ఒకస్థానం గెలిచాయి.

అప్పటి ముఖ్యమంత్రి రఘుబర్‌దాస్‌ను రాష్ట్ర నాయకుడిగా ప్రజలు గుర్తించలేదు. గిరిజన నాయకుడు బాబూలాల్‌మరాండిని రాష్ట్ర బిజెపి చీఫ్‌గా నియమించారు. ఇపుడు గిరిజననేతను నియమించడంద్వారా రాష్ట్రంలో గిరిజన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# మీ నెక్‌బ్యాండ్ ఏది? ఇదేమైనా ఫ్యాషన్ పెరేడా!

## న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఫైర్

**న్యూఢిల్లీ,జులై 19:** కోర్టు హాలులోకి ఒక న్యాయవాది నెక్‌బ్యాండ్ లేకుండా రావడంపై చీఫ్‌జస్టిస్ మండిపడ్డారు. నెక్‌బాండ్లు అనేవి న్యాయవాదుల సాంప్రదాయ ధారణలో కీలకంగా ఉంటాయి. వీటితోపాటు వారు తెల్లప్యాంటు విధిగా నల్ల కోటు కూడా ధరించాల్సి ఉంటుంది. ఈ న్యాయవాది ఒక కూల్చివేతకు సంబంధించి పిటిషన్‌పై మాట్లాడాలని ప్రయత్నించారు. ఇది అత్యవసరమని కూడా చెప్పారు. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ ఇదే సందర్భంలో ఆతని వస్త్రధారణను ప్రశ్నించారు. ఒక ఇమెయిల్ పంపించండి. మీ నెక్‌బ్యాండ్ ఏది ఎక్కడ? ఇక్కడ ఏదైనా ఫ్యాషన్ పెరేడ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. మీరు సరైన వస్త్రధారణలో రాకుంటే మీ పిటిషన్లు విచారించలేమని చీఫ్‌జస్టిస్ సీరియస్‌గా చెప్పడంతో న్యాయవాది ఖంగుతిన్నారు. న్యాయవాదుల వస్త్రధారణకు సంబంధించి బార్‌కౌన్సిల్ డ్రెస్‌కోడ్ విడుదల చేసింది. కోర్టులకు హాజరయ్యే న్యాయవాదులు విధిగా డ్రెస్‌కోడ్ పాటించాలని సూచించారు. బటన్లతో ఉన్న బ్లాక్‌కోట్; బ్లాక్‌షేర్వాని వైట్ బాండ్స్ వంటివివాటితోపాటు అడ్వకేట్ గౌన్లు కూడా విధిగా ధరించాలి. నల్లటి బ్లాక్



ఓపెన్‌బ్రెస్ట్‌కోట్‌తోపాటు తెల్ల షర్టు, వైట్ కాలర్ స్టిఫ్ లేదా సుతిమెత్తని కాలర్‌తో ఉండాలి. విధిగా ఈ దుస్తులు పాటించాలి. సుప్రీంకోర్టు, హైకోర్టు, జిల్లాకోర్టులు, సెషన్స్‌కోర్టులు, సిటీ సివిల్‌కోర్టులు మినహాయించి ఇతర కోర్టుల్లో నెక్‌బాండ్లకు బదులు నల్ల టై వినియోగించవచ్చని సూచిస్తోంది. ఇక మహిళా న్యాయవాదులకు నల్లరంగు పొడుగుచేతుల జాకెట్,పటిష్టమైన తెల్లకాలర్, వైట్ బాండ్లతో ఉండాలి. వారుకూడా అడ్వకేట్ గౌన్లను విధిగా ధరించాలి. పంజాబి దుస్తులు, చురీదార్ కుర్తా, సల్వార్ కుర్తా దుపట్టా ఉన్నా లేకున్నా తెలుపు, లేదా నలుపు రంగుల్లో ఉండాలి. లేదా సాంప్రదాయ దుస్తులు ధరించినా నల్లకోటు, నెక్‌బాండ్లు విధిగా ధరించాల్సి ఉంటుంది.

# బ్యాంకుల్లో ప్రభుత్వ వాటా కుదింపుపై ఉభయసభల్లో చర్చకు అజెండా

## 51% తగ్గకుండానే ఆనాడు 12 బ్యాంకుల విలీనం: జైరామ్ రమేష్


**న్యూఢిల్లీ, జులై 19:** ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కేంద్రం తన వాటాను తగ్గించుకోవడంపై కాంగ్రెస్ పార్టీ బడ్జెట్‌సమావేశాల్లోప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. 12 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో తన వాటాను 51శాతం కంటే తక్కువకు కుదించుకోవడంపై కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది., గడచిన ఏడేళ్లుగా ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థలో విలీనాలు విరివిగా జరిగాయని, ఆనాడు కేంద్ర ప్రభుత్వ వాటాను 51శాతం కంటే తక్కువకాకుండాచూస్తామన్న హామీతోనే అంగీకరించినట్లు పార్టీనేతలు చెపుతున్నారు. 55 ఏళ్ల



క్రితం ఆనాడుప్రధానమంత్రి ఇందిరాగాంధీ 14 బ్యాంకులను ప్రభుత్వరంగంలోకి జాతీయకరణ చేసారని భారత ఆర్థికరంగంలో ఇదొక చెప్పుకోదగిన ఘట్టంగా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. బ్యాంకుల జాతీయకరణ వల్లనే వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిరంగాలు ఇతరప్రాధాన్యతా రంగాలు నేడు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయగలుగుతున్నాయన్నారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సంక్షోభాల్లోకూడా భారత్‌లో ఆర్థికవ్యవస్థ సజావుగా కొనసాగడం ఈఆర్థిక సంస్కరణల ప్రభావమేనన్నారు. గడచిన ఏడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థల్లో అనేక విలీనాలు చోటుచేసుకున్నాయి. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌ను పంజాబ్‌నేషనల్ బ్యాంకులో విలీనంచేసారు. సిడికేట్ బ్యాంకును కెనరా బ్యాంక్‌లోను, అలహాబాద్ బ్యాంకును ఇండియన్ బ్యాంకులోను, యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆంధ్రాబ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకును విలీనాలుచేసారు. విజయాబ్యాంకు, దేనా బ్యాంకులను బ్యాంక్ ఆఫ్ బరోడా విలీనం చేసింది. ఇవికాకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, భారతీయ మహిళా బ్యాంకులను భారతీయ స్టేట్ బ్యాంకు విలీనంచేసుకుంది. ఆనాడు ఈ విలీనాలను కేంద్ర ప్రభుత్వ వాటా 51శాతానికి తగ్గదంటేనే విపక్షాలు అంగీకరించాయన్నారు. 12 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఇపుడు మరింతగా వాటాను కుదించుకునేందుకు కేంద్రం యోచిస్తోందని దీనివల్ల ఆర్థికరంగంలో మరింతగా కష్టకాలం ఎదురవుతుందన్నారు. 1969 జులైలో బ్యాంకుల జాతీయకరణ చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని, రాజకీయ పార్టీలు ఆనాడు భారతీయ జన్‌సంఘ్ వంటివి తీవ్రంగా వ్యతిరేకించినా ఐదునెలల్లోపే జన్‌సంఘ్ మళ్లీ విదేశీ బ్యాంకులను కూడా జాతీయం చేయాలని డిమాండ్‌చేసిందని జైరామ్ రమేష్ గుర్తుచేసారు.

# నేర విచారణ నుంచి గవర్నర్ల రక్షణకు సుప్రీం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 19:** పశ్చిమబెంగాల్ గవర్నర్‌పై ఇటీవల ఓ మహిళ లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో అత్యున్నత న్యాయస్థానం తాజాగా కీలక నిర్ణం తీసుకుంది. నేర విచారణ నుంచి గవర్నర్‌కు మినహాయింపు కల్పించే ఆర్టికల్ 361 రాజ్యాంగ నిబంధనను పరిశీలించేందుకు అంగీకరించింది. బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ తనను లైంగిక వేధింపులకు గురిచేశారంటూ అక్కడి రాజ్‌భవన్‌లో తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్న ఓ మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బాధిత మహిళ గవర్నర్లకు రక్షణ కల్పించే రాజ్యాంగంలోని 361వ అధికరణంపై న్యాయ సమీక్ష చేయాలని అభ్యర్థించారు. నేర విచారణ నుంచి మినహాయింపు ఇచ్చే విషయంలో నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు అంగీకరించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తమ స్పందన తెలియజేయాలంటూ పశ్చిమ



బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ అంశంలో తమకు కోర్టు సాయం చేయాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణిని కోరింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 కింద రాష్ట్రపతి లేదా గవర్నర్ తన అధికారాలు, విధులను నిర్వర్తించే విషయంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరు. ఉద్యోగం విషయంలో ప్రయోజనాలు చేకూర్చుతానన్న నెపంతో గవర్నర్ ఆనంద్‌బోస్ తనను పలుమార్లు వేధించారని ఈ యేడాది మే నెలలో బాధితురాలు పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలను గవర్నర్ కార్యాలయం ఖండించింది. ఎన్నికల వేళ ప్రభుత్వం తనపై ఇలాంటి కుట్రలు పన్నుతోందని గవర్నర్ మండిపడ్డారు.

# కిడ్నీరాకెట్‌ను బట్టబయలు చేసిన ఢిల్లీ క్రైమ్‌పోలీస్

## ఐదు రాష్ట్రాలకు విస్తరించిన మాఫియా

## ఏడుగురిని అరెస్టు చేసి లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం

**న్యూఢిల్లీ,జులై 19:** ఢిల్లీపోలీస్‌క్రైమ్‌బ్రాంచ్ ఐదు రాష్ట్రాల్లో కొనసాగుతున్న కిడ్నీరాకెట్‌ను ఛేదించారు. బంగ్లాదేశీయులను ఊరిస్తూ వారి కిడ్నీలను కొనుగోలుచేస్తు అవసరమైన వారికి భారీ ధరలకు విక్రయిస్తున్న ముఠాను గుర్తించి అరెస్టు చేసారు. ఈ ముఠాకు చెందిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఢిల్లీక్రైమ్ పోలీసులు చెప్పారు. వారిలో ముగ్గురు బంగ్లాదేశీయులు కూడా ఉన్నారు. ఢిల్లీ, ఎన్సీఆర్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఈ మాఫియా పెద్దఎత్తున విస్తరించింది. నిందితులనుంచి అనేక



సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు, సిమ్‌కార్డులు, నగదు అందుకు సంబంధించినపత్రాలు అన్నింటినీ స్వాధీనంచేసుకున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన అంతగా చదువులేని వారిని ఈ ప్రలోభాలకు గురిచేస్తారు. వారినుంచి నాలుగైదు లక్షలకు కిడ్నీలను కొనుగోలుచేస్తారు. కొన్నిసార్లు అయితే వారికి ఉద్యోగాలు కూడా కల్పిస్తామని హామీలిస్తారు. వెంటనే వారిచేత పత్రాలపై సంతకాలుచేయించుకుని వారినుంచి కిడ్నీలను సేకరిస్తారు. వాటిని తిరిగి అవసరమైన బాధితులకు 20 నుంచి 30 లక్షలరూపాయలకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ గ్యాంగ్‌లోనే ప్రముఖంగా నోయిడా ఆసుపత్రికి చెందిన ఒక కన్సల్టెంట్ సర్జన్ డా.విజయకుమారి కూడా ఉన్నారు. ఆమె అక్రమ కిడ్నీ సర్జరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. బంగ్లాదేశీయులకు చెందిన ఒకగ్రూపు నిర్వహిస్తున్న ఈ అక్రమ లావాదేవీ లసమాచారం అందడంతో ఢిల్లీలోని జోసాలా విహార్‌లో దాడులునిర్వహించారు. రస్సెల్, రాకాన్, సుమన్‌మియాన్; రాతేష్‌పాల్‌లను అరెస్టుచేసి మొత్తం కూపీ లాగారు. ప్రతి కిడ్నీమార్పిడికి డా.కుమారి రెండులక్షల రూపాయలు చొప్పున వసూలుచేసారని చెప్పారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనేది అత్యంత సంక్లిష్టమైన వైద్యవిధానం కిడ్నీవ్యాధులతో అంతులేని బాధతో సతమతం అవుతున్న వారు ఇక కిడ్నీ మార్పిడి చికిత్సకే ప్రాధాన్యతనిస్తారు. తమ సమీపబంధువులనుంచి కిడ్నీలను విరాళంగా ఇచ్చే విధాన ంకూడా ఉంది. బంధువులు కాని వారినుంచి కిడ్నీలు సేకరిస్తే సంబంధిత అధికారిక కమిటీనుంచి ధృవీకరణ పొందాలి. వారిలో ఉన్న బలహీనతలను సొమ్ముచేసుకుంటూ వారికి ఎక్కువ ఎరవేసి మరింత ప్రలోభాలకు గురిచేసి కిడ్నీలు అక్రమంగా సేకరించి వాటిని అత్యధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.

# బిల్కిస్‌బానో కేసులో దోషుల పిటిషన్ కొట్టేసిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ, జులై 19:** బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్ వచ్చే వరకు తమకు బెయిల్ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌ల తో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్‌భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్షవిధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2002 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

## బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస

# 39 మంది మృతి, వేలమందికి గాయాలు!



**ఢాకా, జులై19:** బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల కోటా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ హింసలో ఇప్పటి వరకు 39 మంది ఆందోళనకారులు మరణించారు. మరో 2,500మందికి పైగా గాయపడ్డారు. ఒక్కరోజు 19 మంది ఆందోళనకారులు మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం 1971లో జరిగిన యుద్ధంలో మరణించిన వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగ రిజర్వేషన్‌లలో 30శాతం కోటా కల్పిస్తున్నారు. అయితే ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అక్కడి వర్సిటీల విద్యార్థులు ప్రజలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆందోళనకారులు రెండు బస్సులకు నిప్పుపెట్టారు. ఆందోళనకారులు హింసాత్మకంగా మారడంతో పోలీసులు రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొన్ని చోట్ల అధికార అవామీ లీగ్ విద్యార్థిసంఘం నాయకులు.. ఆందోళనకారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఘర్షణలు జరిగాయి. రాంపురా ప్రాంతంలోని టెలివిజన్ భవన్‌లో మీడియా ప్రతినిధులతో సహా చాలా మంది చిక్కుకుపోయారు. పరిస్థితి అదుపు తప్పడంతో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పరిస్థితి సమీక్షించారు. భద్రతా బలగాలను రంగంలోకి దించారు. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేశారు. విద్యాసంస్థలు, మదర్సాలను మూసివేయాలని, మెట్రో రైల్‌సేవలను నిలిపివేయాలని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు తెరవద్దని అధికారులు ఆదేశించారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్‌లో నెలకొన్న కల్లోల పరిస్థితులపై భారత ప్రభుత్వం స్పందించింది. అక్కడున్న భారతీయులంతా సురక్షితమేనని ప్రకటించింది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో షిండే సర్కారును సాగనంపుతాం

## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్

**ముంబై, జులై 19:** మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత అవినీతి సర్కారును ప్రజలు సాగనంపుతారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు.



ఎంవిఎ ప్రభుత్వానికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు పట్టం కడతారని, అవినీతి కాషాయ సర్కారును మట్టి కరిపించేందుకు తాము దృఢ నిశ్చయంతో పనిచేస్తామని చెప్పారు. తాము కలిసికట్టుగా పోరాడుతూ ప్రజల వాణిని వినిపిస్తామని అన్నారు. పార్టీ పటిష్టత కోసం శుక్రవారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలందరూ సుహృద్భావ వాతావరణంలో చర్చించారని తెలిపారు. ఎన్నికల సన్నద్ధత కోసం జరిగిన భేటీలో మహారాష్ట్రలో అవినీతి సర్కార్‌ను పారదోలేందుకు పార్టీ శ్రేణుల్లో ఎన్నడూలేని ఉత్సాహం కనిపించిందని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఎంవిఎ సర్కార్ కొలువు తీరడం ఖాయమని కెసి వేణుగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసి ప్రజా సమస్యలపై పోరాటం తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఏక్‌నాథ్ షిండే సర్కార్ సహజసిద్ధమైన ప్రభుత్వం కాదని, రానున్న ఎన్నికల్లో షిండే సర్కార్‌కు నూకలు చెల్లుతాయని, ఎంవిఎ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని కెసి వేణుగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రపంచవ్యాప్తంగా 8% పెరగనున్న విద్యుత్ డిమాండ్

**న్యూఢిల్లీ, జులై 19:** విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్నందున ఈ ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ ఎనిమిదిశాతం పెరగవచ్చని అంతర్జాతీయ విద్యుత్ఏజెన్సీ (ఐఇఎ) వెల్లడించింది. తీవ్రస్థాయిలో వడగాడ్పులు, టెక్నాలజీ వినియోగం పెరగడంతో అనూహ్యంగా విద్యుత్ డిమాండ్‌పెరిగిందని సంస్థ వెల్లడించింది. వీటికి తోడు విద్యుత్ వాహన వినియోగంలో పెరుగుదల, హీట్‌పంపుల వినియోగంలోకి మరింతగా రావడం వంటివి విద్యుత్ డిమాండ్‌ను పెంచుతున్నట్లు అంతర్జాతీయ సంస్థ అంచనా వేసింది. అదే సమయంలో పునరుత్పత్తి ఇంధన విభాగం కూడా శరవేగంగా ఉత్పత్తి పెంచుకుంటున్నదని, సోలార్ పివిలతో ఉత్పత్తి కొత్తరికార్డులు నమోదుచేస్తున్నట్లు గుర్తించింది. 2024లో ప్రపంచ వ్యాప్తంగా నాలుగుశాతం విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని అదే క్రమంలో 2023లో 2.5శాతం ఉందని అంతర్జాతీయ ఏజెన్సీ మధ్యంతర నివేదికలో ప్రస్తావించింది. 2007 తర్వాత అత్యంత భారీగా విద్యుత్ డిమాండ్ పెరగడం ఇదే మొదటిసారి అని తెలిపింది. ఈ రెండేళ్లలోను పునరుత్పత్తి విద్యుత్ వనరులు శరవేగంగా పెరిగాయని, 2023లో 30శాతంగా ఉన్న ఈ పునరుత్పత్తి విభాగం 2025 నాటికి 35



శాతానికి పెరుగుతుందని అంచనావేసింది. ఒక్క సౌరవిద్యుత్ విభాగమే 2025 ప్రపంచ డిమాండ్‌ను పరిష్కరించగలదని చెపుతున్నది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించే పరిస్థితి వస్తుందని, 2024 కంటే 2025లో మరింతగా తగ్గుతాయని కూడా అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ వివరించింది. చైనాలో ఇపుడు హైడ్రో విద్యుత్ ఉత్పత్తిపై ఫోకస్ పెంచడంతో డిమాండ్ గణనీయంగా తగ్గుతుందని అలాగే అమెరికాలో కూడా మూడుశాతంగా ఉందని, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా విద్యుత్ డిమాండ్‌లో కొంత రికవరీ ఉంటుందని అంచనావేసింది. కృత్రిమ మేథ అమలుతో డేటా సెంటర్లలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్నట్లు ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ విశ్లేషించింది.

# ట్రైనీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్‌పై కేసు నమోదు, యుపిఎస్సీ అభ్యర్థిత్వం రద్దు?

**ముంబయి, జులై 19:** వివాదాస్పద ట్రైనీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్‌కు గట్టి షాక్ తగిలింది. ఆమె వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేసిన యూపిఎస్సీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. నకిలీ పత్రాలు సమర్పించి మోసానికి పాల్పడటంపై కేసు నమోదు చేసింది. అంతేకాకుండా ఆమె యూపిఎస్సీ అభ్యర్థిత్వం రద్దుతో పాటు భవిష్యత్తులో మళ్లీ నియామక పరీక్షలు రాయకుండా డిబార్ చేసేందుకు రంగం సిద్ధం చేసేలా షోకాజ్ నోటీసులు ఇచ్చింది. అధికార దుర్వినియోగం,



యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన పూజా ఖేడ్కర్ అనుచిత ప్రవర్తనపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు యూపిఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. యూపిఎస్సీ పరీక్ష నిబంధనల్ని అతిక్రమించేలా ఆమె నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించామని తెలిపింది. ఆమె తన పేరు, తల్లిదండ్రులపేర్లు, ఫొటోగ్రాఫ్, సంతకం, ఈమెయిల్ ఐడి, మొబైల్ నంబర్,అడ్రస్‌కు సంబంధించిన పత్రాలనీ మార్చడం మోసపూరిత ప్రయత్నాలకు పాల్పడ్డారని యూపిఎస్సీ పేర్కొంది.

## బొగ్గు దిగుమతులను తగ్గించుకునే దిశగా దృష్టి సారించాలి

### కోల్‌కతాలో జరిగిన సిఐఎల్ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచన

**హైదరాబాద్,నజులై 19, ప్రభాతవార్త:** బొగ్గు రంగంలో భారతదేశం ఆత్మనిర్భరత సాధించే దిశగా ముందుకెళ్లోందని, ఈ విషయంలో మరింత సానుకూల ఫలితాలు సాధించేందుకు బొగ్గు దిగుమతుల మీద ఆధారపడకుండా, దేశీయంగా ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కొల్‌కత్తాలో సిఐఎల్(కోల్ ఇండియా లిమిటెడ్) కేంద్ర కార్యాలయాన్ని సందర్శించి కేంద్ర మంత్రి, అనంతరం ఉద్యోగులు, ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భారతదేశం బొగ్గు రంగంలో సాధిస్తున్న ప్రగతిలో సిఐఎల్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. సిఐఎల్ పోషిస్తున్న పాత్రను అభినందించిన కిషన్‌రెడ్డి, రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోడి సంకల్పించిన లక్ష్యాలను చేరుకునేందుకు మరింత కష్టపడి పనిచేయాలన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. దేశీయ అవసరాలకు కొత్త బ్లాకులను గుర్తించడం బొగ్గు ఉత్పత్తిని చేపడుతూనే, పర్యవరణ పరిరక్షణ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన సూచించారు. అనంతరం హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. దేశంలో కాపర్ ఎక్స్‌ప్లోరేసన్‌లో పనిచేస్తున్న ఏకైక సంస్థ అయిన హెచ్‌సిఎల్ రానున్న రోజుల్లో దేశీయ అవసరాలకు తగ్గట్లుగా మరింత ఉత్పత్తిని పెంచడంపై పనిచేయాలన్నారు. జిఎస్ఐ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొని సంస్థ సాధించిన ప్రగతిని రానున్న రోజుల్లో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. తదనంతరం జిఎస్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, నేషనల్ ల్యాండ్‌సైట్, ఫోర్ కాస్టింగ్ సెంటర్‌ను కేంద్ర మంత్రి ప్రారంబించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా వర్షాకాలంలో కొండ ప్రాంతాల్లోని మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల జరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈనప్రమాదాలు తీవ్రను తగ్గించేందుకు ముందుగానే వీటిని గుర్తించేలా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో దీన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించగా, సానుకూల పలితాలు వచ్చాయన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవ్తార:** తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ విధానాలు రూపొందించి అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి మార్గదర్శకత్వం చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ నర్సింగరావు నాయ కత్వంలో కోరుట్ల మునిసిపాలిటి చైర్మన్ అన్నం లావణ్య, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్‌తోపాటు ఆరుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా దీపదాస్ మున్షీ మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చి హామిలను అన్ని అమలు పరిచామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి తెలంగాణలో లౌకిక విలువలు పెంచాలని కోరారు.

## రైతుల చావుకు కారణమైన మోడీని చిరంజీవి అభినందించడం తగదు

### కెటిఆర్ ట్వీట్‌లకు మాత్రమే పనికొస్తాడు: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, జులై 19, ప్రభాతవ్తార:** దేశంలో వ్యవసాయానికి వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి రైతుల చావులకు కారణమైన ప్రధాని మోడీని చిరంజీవి అభినందించడం తగదని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టనష్టాపపై సిన్మాతీసే చిరంజీవి అదే రైతుల క్షేమం కోసం పోరాడిన రాహుల్‌గాంధీకి మాత్రం మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. బిజెపి తీసు కొచ్చిన నల్లచట్టాలపై ఎందుకు చిరంజీవి మాట్లాడటం లేదని జగ్గారెడ్డి ప్రశ్నించారు. చిరంజీవి ఖైదీ నంబర్ 150 రైతు పక్షాన అన్నట్లు సిన్మా తీశాడు కానీ తమ్ముడు పవన్‌కళ్యాణ్ బిజెపికి మద్దతు ఇస్తుంటే ఎందుకు అడ్డు చెప్పలేదని చిరంజీవిని నిలదీశారు. రైతుల పేరుతో సినిమాలు తీసి కోట్లు సంపాదించుకొని బిజెపికి మద్దతు ఇస్తున్నాడు చిరంజీవి అని ఆయన అన్నారు. తెలంగాణలో గురువారం సాయంత్రం 4 గంటలకు రైతులకు సోనియాగాంధీ రాహుల్‌గాంధీ డైరెక్షన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్ రెండులక్షల రుణమాఫి మొదలైందని అని జగ్గారెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి రుణమాఫి చేయగానే రైతుల ఇళ్ళలో సంబరాలు ప్రతిపక్షనేతల ఇళ్లలలో ఆందోళనలు జరిగాయని అన్నారు.

## చార్మినార్ జోన్‌లో 66 మంది జమేదార్లకు ఎఎస్‌ఐలుగా పదోన్నతి

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవ్తార:** చార్మినార్ జోన్ పరిధిలో 66 మంది హెడ్‌కానిస్టేబుళ్ల (జమేదార్లు)కు ఏఎస్‌ఐలుగా పదోన్నతులు కల్పిస్తూ మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. హైదరాబాద్, సైబరాబాద్, వికారాబాద్, సంగారెడ్డిల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు ఈ పదోన్నతులను ఐజి సత్యనారాయణ కల్పించారు. ఈ పదోన్నతులు హడ్‌హాక్ ప్రాతిపదికన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

## ప్రజావాణి సమస్యలకు వేగంగా పరిష్కారం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 19, ప్రభాతవార్త:** వివిధ సమస్యలతో ప్రజావాణిలో దరఖాస్తులు అందిస్తున్న వారి సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా చూస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 545 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 95, పౌర సరఫరాల శాఖకు సంబంధించి 84, విద్యుత్ శాఖకు సంబంధించి 82, హౌసింగ్‌కు సంబంధించి 79, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 47, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. శుక్రవారం పెద్దసంఖ్యలో ప్రజలు ప్రజావాణికి తరలివచ్చి దరఖాస్తులు అందజేసారు.

# స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు సన్నద్ధం

### 17 కోర్సులు, యేటా 20వేల మందికి శిక్షణ
### ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యంతో నిర్వహణ
### హైదరాబాద్‌లోనే హెడ్డాఫీస్, మెయిన్ క్యాంపస్
### బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టేందుకు కసరత్తు
### ముసాయిదాకు పలు మార్పులు
### సూచించిన సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 19:** తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్యాల శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించే సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు, నిర్వహణకు ఎంత ఖర్చు అయినా భరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీపై సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీ,హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్సిటీలను పరిశీలించి,తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర పరిశ్రమల విభాగం నమూనా ముసాయిదాను తయారు చేసింది.ఈ యూనివర్సిటీలో నిర్వహించే కోర్సులు,వాటి వ్యవధి, నిర్వహణకు అవసరమయ్యే మౌలిక వసతులు,నిధులు, వివిధ కంపెనీల భాగస్వామ్యంపై పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. కొత్త యూనివర్సిటీకి 'తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ' అని పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో (పిపిపి మోడల్‌లో) స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పుతారు. లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తి ఉండేలా దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న వివిధ రంగాలు,పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ఎంపిక చేశారు. మొత్తం 17 ప్రాధాన్య రంగాలను గుర్తించారు. ఫార్మా, కన్స్ట్రక్షన్,బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్,ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్,రిటైల్,యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్... తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులను ప్రవేశపెడతారు. తొలి ఏడాది రెండు వేల మందితో ప్రారంభించి,క్రమంగా ఏడాదికి 20వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారు. హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ క్యాంపస్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రాంతీయ ప్రాంగణాలు(శాటిలైట్ క్యాంపస్‌లు) ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. భూదాన్ పోచంపల్లిలో ఉన్న స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న సదుపాయాలను అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సిఎం ఆదేశించారు. సమావేశంలో చర్చించిన అంశాలు,తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పలు మార్పులు,చేర్పులు చేసి ముసాయిదాను సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు.

## పోలీసుల డిపితో ఫోన్‌కాల్స్ వస్తే అప్రమత్తం కండి

### సైబర్ నేరగాళ్ల విషయంలో ప్రజలకు డిజిపి హెచ్చరిక



**హైదరాబాద్, జులై 19, ప్రభాతవ్తార:** సైబర్ నేరగాళ్లు ఇటీవల కాలంలో సామా న్యుల నుంచి డబ్బులు గుంజేందుకు పోలీసుల డిపిని వాడుతూ ఫోన్‌లు చేస్తూ అందినంత డబ్బులు గుంజుతున్న విషయమై డిజిపి జితేందర్ వీడియో ట్విటర్ ద్వారా ప్రజలను హెచ్చరించారు.
మీ అబ్బాయి ముంబయిలో రేప్ కేసులో అరెస్టయ్యాడు, అతన్ని అరెస్టు చేస్తే జీవితం పాడవుతుంది, నేను ముంబయి పోలీసు అధికారిని మాట్లాడుతున్నాను, వెంటనే ఆన్ లైన్‌లో డబ్బులు పంపితే నేను మేనేజ్ చేస్తా.. అని పోలీసు యూనీఫాంతో వున్న ఓ వ్యక్తి విడియో కాల్ ద్వారా ఫోన్ చేస్తాడు. అయితే ఫోన్ అందుకున్న వ్యక్తి నిబ్బరంగా మాట్లాడుతూ మా అబ్బాయి రేప్ కేసులో ఇరుక్కున్నాడా? ఇది నిజమా? ఎక్కడ? ఎప్పుడు? మీరు ఇంతకు ముంబయి నగరంలో ఏ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్నారు? అంటూ ఆరా తీయడంతో ఫోన్‌చేసిన వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని ఫోన్ అందుకున్న వ్యక్తి రికార్డుచేసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాడు. కాగా ఈ వీడియోను డిజిపి జితేందర్ షేర్ చేస్తూ ఇలాంటి సందర్భాలలో కాస్త తెలివిగా వ్యవహరించాలని సూచించారు.
కుటుంబ సభ్యులు నేరం చేసి పట్టుబడ్డారని చెప్పినా, డ్రగ్స్ కొరియర్లు వచ్చాయని బెదిరించినా టెన్షన్‌పడి ఎవరికి డబ్బులు పంప కుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఇలా చేయడం వల్ల సైబర్ నేరగాళ్ల తోక ముడుస్తారని ఆయన తెలిపారు.

## స్టాఫ్ నర్సింగ్ కౌన్సెలింగ్‌లో గందరగోళం

### ఆప్షన్ ప్రకారం బదలీలు చేయడం లేదని నర్సుల ఆందోళన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** సాధారణ బదిలీల్లో భాగంగా వైద్యారోగ్య శాఖ చేపట్టిన స్టాఫ్ నర్సింగ్ కౌన్సిలింగ్‌లో గందరగోళం తలెత్తింది. దరఖాస్తులో తాము పేర్కొన్న ఆప్షన్ ప్రకారం అధికారులు బదిలీలు చేపట్టడం లేదని నర్సులు భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిర్వహించిన నర్సింగ్ కౌన్సిలింగ్ ఆగిపోయింది. బదిలీలకు సంబంధించిన ఇచ్చిన మార్గదర్శకాలను అధికారులు పాటించడం లేదనీ, ఆప్షన్స్ ఇచ్చినప్పటికీ వేకెన్సీ ఉన్న హాస్పిటల్స్‌కు బదిలీ చేయడం లేదని నర్సులు ఆందోళన చేశారు. లాంగ్ స్టాండింగ్ పేరుతో ప్రస్తుతం ఉన్న వాళ్లను బదిలీ చేయడంతో పాటు ఆప్షన్ ఇచ్చిన వాళ్లను సైతం అక్కడికి బదిలీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మరి ఖాళీగా ఉన్న పోస్టులను ఎలా నింపుతారని అధికారులను నిలదీశారు. తాము ఆప్షన్ ఇచ్చిన చోట కాకుండా అధికారులు ఇష్టం వచ్చిన చోట బదిలీ చేసి వెళ్లిపోవాలని బలవంత పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పౌజ్ కేసులు, ఉద్యోగుల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని బదిలీలు చేపట్టాల్సి ఉండగా, అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదన్నారు. కాగా, నర్సుల ఆందోళనతో ఉస్మానియా మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ నిలిచిపోయింది. దీంతో స్టాఫ్ నర్సులు డీపీహెచ్ కార్యాలయానికి భారీ ర్యాలీగా బయల్దేరారు.

## విద్యుత్ సిబ్బందిపై దాడిచేస్తే చట్టరీత్యా చర్యలు

### టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ అధికారులు, సిబ్బందిపై దాడి చేయడం, విధులు నిర్వర్తించకుండా అడ్డగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టిజిఎస్‌పిడిసిఎల్) సిఎండీ ముషారఫ్ ఫరూఖీ హెచ్చరించారు. ఈమేరకు బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలోని మోతీనగర్‌లో జరిగిన సంఘ టనలో గాయపడిన సిబ్బంది గణేష్, శ్రీకాంత్, భాస్కర్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైద్యపరంగా అవసరమైన సహాయాన్ని అందించాలని సర్కిల్ ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ గ్రీన్‌ల్యాండ్స్ సుధీర్‌లను ఆదేశించారు.



గాయపడ్డ విద్యుత్ సిబ్బందిని పరామర్శిస్తున్న సిఎండి ముషారఫ్ ఫరూఖీ

**అసలేం జరిగింది?**

ఎర్రగడ్డ సెక్షన్ పరిధిలోని మోతీనగర్‌లో టి.రాములు అనే విద్యుత్ వినియోగ దారుడికి బిల్లు గత ఫిబ్రవరి నుంచి బిల్లు చెల్లించకపోవడంతో రూ.6858 పెండింగ్‌లో ఉంది. ప్రతినెలా బిల్లు చెల్లించాలని విద్యుత్ సిబ్బంది అడుగుతున్నా దాటవేత సమాధానాలు ఇస్తూ పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. సుమారుగా ఐదునెలలు చెల్లించకపోవడంతో గురువారం విద్యుత్ సిబ్బందికి ఆఇంటికి చేరుకుని ఎంసిబిని నిలిపివేశారు. దీంతో ఆవేశానికి గురైన నివాసితుడు మురళీధర్ అనే వ్యక్తి అక్కడ ఉన్న విద్యుత్ సిబ్బందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈఘటనపై బాధిత ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దాడిచేసి వ్యక్తిని అదుపులోకి తీసుకుని పలుసెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువతకు భవిష్యత్తు

### ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్
### ఇఎస్ఐ కళాశాల మెడికోలకు డ్రగ్స్‌పై అవగాహన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** డ్రగ్స్‌ను ఒకసారి వినియోగిస్తే దానికి బానిసలుగా మారతారనీ, దానికి దూరంగా ఉంటేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారితే శరీరం, మెదడు, కుటుంబ పరువుతో పాటు సమాజంలో గుర్తింపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత గంజాయి ఇతర డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిర్వహిస్తున్న దాడుల్లో ఎక్కువగా ఇంజనీరింగ్, మెడికల్, యూనివర్సిటీ విద్యార్థులు కనిపించారని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టాల వల్ల డ్రగ్స్ విక్రేతలు, రవాణాదారులు, నిల్వ చేసిన వారు సైతం శిక్షార్హులుగా మారతారని తెలిపారు. నార్కోటిక్స్ కిందకు వచ్చిన డ్రగ్స్‌ను వినియోగిస్తే సెక్షన్ 37 కింద కేసు పెడితే నాన్‌బెయిల్ కేసుగా నమోదవుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదనీ, డ్రగ్స్ తీసుకున్నా, కలిగి ఉన్నా ఏడాది శిక్షతో పాటు రూ.20 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు. అలాగే, సెక్షన్ 28 ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్న ప్రాంత యజమాని కూడా నేరస్తుడుగా పరిగణించబడతాడని వివరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఆగస్టు 31 డెడ్‌లైన్‌గా విధించుకున్నామనీ, దీంతో ప్రత్యేకంగా దాడులు నిర్వ హిస్తున్నామని చెప్పారు. మీ స్నేహితులలో ఎవరైనా డ్రగ్స్ దాచిపెట్టినా, రవాణా చేసినా ఎక్సైజ్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సదస్సులో ఈఎస్ఐ మెడికల్ కళాశాల డీన్ కుమార్ చౌహాన్, సుధీర్ శర్మ, ఈఎస్ సౌజన్య, ఎస్సై పటేల్ బానోత్ పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు దేశానికి గర్వకారణం

### ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై ప్రజలకు విశ్వాసం
### రాష్ట్రంలో మళ్లీ మోసపూరిత పాలనే!
### పౌర సన్మానంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

**తాండూరు, జులై 19, ప్రభాతవార్త :** బిజెపి గెలుపు దేశానికి గర్వకారణమని.. ప్రధాని నరేంద్రమోడీ పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని కొండా విమర్శించారు. శుక్రవారం తాండూరులో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి పౌర సన్మానం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డిని గజమాల, పూల మాలలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఎంపి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు దేశానికి గర్వ కారణమన్నారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాల్లో బిజెపి గెలుపు నాయకులు, కార్యకర్తల కృషితోనే సాధ్యమైందని అన్నారు. తాండూరులో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి 4వేల మెజార్టీ వస్తే.. పార్లమెంట్ ఎన్నికల్లో 80వేల ఓట్లు రావడం చరిత్రాత్మకమన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతమంది స్వార్ధ రాజకీయాలకు పాల్పడినా ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బీజేపి అధికారం చేపట్టిందని, దేశప్రజలకు నరేంద్రమోడీ పాలనపై విశ్వాసం చూపించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ మోస పూరిత పాలన పురుడు పోసుకుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా లేకుండానే ప్రజలను, రైతులను మభ్య పెట్టేందుకు ప్రయ త్నం చేస్తుందని మండిపడ్డారు. ఒకేసారి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట మార్చిందని అన్నారు. 40లక్షల మంది రైతులకు రుణమాఫీ కావల్సి ఉండగా కేవలం 10లక్షల మందికే అమలు చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణా ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీలో పాల్గొన్న బి.ఎస్.రాంబాబు, రవీంద్రనాథ్, కృష్ణారావు బ్యాంకు ఉద్యోగులు

## ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆలోచన దుర్మార్గం

### పార్లమెంట్‌లో బిల్లుపెడితే దేశవ్యాప్త ఉద్యమం
### ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ బ్యాంకులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరించేందుకు కుట్రలు పన్న డం దుర్మార్గమని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబిఇఎ)జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు విమర్శించారు. బ్యాంకు ఉద్యోగులు, దేశప్రజలు వ్యతిరే కిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ప్రైవేటీకరణ బిల్లును పార్ల మెంట్‌లో ప్రవేశపెడితే దేశవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. బ్యాంకుల జాతీయాకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఎపిటిబిఇఎఫ్) ఆధ్వర్యంలో సచివాయలం యూనియన్ బ్యాంకుశాఖ నుంచి నెక్లెస్‌రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ గతంలో 26 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉండగా ప్రస్తుతం అవి 12కు తగ్గడం విచారకరమన్నారు. దేశ ప్రజల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించ డంలో ప్రభుత్వరంగ బ్యాంకులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ ప్రగతి, అభివృద్ధి కోసం, ప్రజలకు ఉపయోగపడేవిధంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ జాతీయకరణ చేశారని గుర్తుచేశారు. ఎపిటిబిఇఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్ మాటాడుతూ బ్యాంకుల జాతీయకరణ చేసినరోజు దేశ ఆర్థిక చరిత్రలో ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిటిబిఇఎఫ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి కృష్ణారావు, ఉప ప్రధానకార్యదర్శి సమద్ ఖాన్, బ్యాంక్స్ రిటైరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సేనాపతి మోహన్, వేణుగోపాలచారి, కె.వి.రమణాచారి, తిరువెంగళాచార్యులు

## రేపు 'శ్రీవైష్ణవ సేవాసంఘం' రజతోత్సవాలు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** శ్రీవైష్ణవ సేవా సంఘం అవిర్భవించి 21 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 21న రజతోత్సవ వేడుకలు జరపనున్నట్లు సంఘం అధ్యక్షుడు తిరు వెంగళా చార్యులు, ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్‌లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఐఎఎస్ అధికారి కె.వి.రమణాచార్యులు, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచార్యుల చేతులమీదుగా కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన్నెగూడలోని జిఎంఆర్ సార్థ కన్వెన్షన్‌లో జరిగే ఈవేడుకలకు ముఖ్యఅతిధిగా శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి హాజరువుతారని తెలిపారు. అలాగే విశిష్ట అతిధులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా హాజరవుతారన్నారు. వేడుకల సంద ర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. అలాగే డా.సముద్రాల వెంకటరంగ రామానుజా చార్యులు రచించిన 'ఆర్ష వైజ్ఞానిక ప్రతిభ' గ్రంథావిష్కరణ, అలాగే శ్రీవైష్ణవ సేవా సంఘం -తెలంగాణ రజతోత్సవ ప్రత్యేక సంచిక 'శ్రీ సుదర్శనం'ను ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు, వివిధ జిల్లాలకు చెందిన విశిష్ట వ్యక్తులకు సన్మానం చేస్తామన్నారు. అంతేకాకుండా సాయంత్రం యతిపతి జైత్ర యాత్ర, సంగీత విభావరితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి 4నుంచి 5వేలమంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ డిమాండ్లకు ఓకే.. చర్చలు సఫలం

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** పెండింగ్ బిల్లుల చెల్లింపు, పెంచిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలో అంగన్వాడీలు కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రభుత్వం అంగన్వాడీల మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు (ఐసీడీఎస్) డైరెక్టర్‌తో అంగన్వాడీల చర్చలు విజయవంతంగా ముగిశాయి. ప్రభుత్వంతో చర్చించి డిమాండ్లను పరిష్కరిస్తామని డైరెక్టర్ సానుకూలంగా ప్రకటించడంతో అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనలను విరమించారు. పదవీవిరమణ ప్రయోజనాలను అమలు చేయా లని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోయనట్లయితే మళ్లీ తమ ఆందోళనలను తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అర్థ గణాంక శాఖ బదలీలపై ఆందోళన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగుల బదిలీలు జరుగుతున్నా తమకు మాత్రం న్యాయం జరగడం లేదని అర్థ గణాంక శాఖ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బదిలీలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏ ఉద్యోగి అయినా నాలుగేళ్లకు మించి ఒకే చోట పనిచేయరాదన్న నిబంధన ఉంది. అయితే ఈ నిబంధనను తుంగలో తొక్కి బదిలీల్లో తమకు అన్యాయం చేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. హెల్త్ సర్టిఫికెట్లు, యూనియన్ సిఫారసులు, రిటైన్ వ్యవహారం తదితర పేర్లతో బదలీల్లో గందరగోళంగా చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. వీటిపై ఉనాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని పలువురు ఉద్యోగులు గణాంక శాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది.



న్యూఢిల్లీలో శుక్రవారం మల్టీఏజెన్సీ సెంటర్ సమీక్షా సమావేశంలో పాల్గొని అధికారులతో చర్చలు జరుపుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# ఉగ్ర నెట్‌వర్క్ ఛేదనలో మ్యాక్ కృషి ఎంతో కీలకం

### మల్టీఏజెన్సీ సెంటర్ సమీక్షలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జులై 19:** దేశభద్రతకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు జరుగుతున్న కృషిలో ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేస్తున్న బహుళ ఏజెనీల కేంద్రం(ఎంఎసి)కృషి ఎంతో కీలకంగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. దేశంలోని వివిధ దర్యాప్తు సంస్థలు, సెక్యూరిటీ విభాగాలు, ఐబి వంటి సంస్థల అధిపతులతో అమిత్‌షా కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో మ్యాక్ విభాగం భారీ ఎత్తున సాంకేతిక, నిర్వహణ ప్రక్షాళన చేసిందని, దీనివల్ల ఈ పనితీరు క్షేత్రస్థాయికి సైతం చేరుకోగలుగుతూ లక్ష్యాలనుసాధిస్తోందని అమిత్‌షా ప్రశంసించారు. అదేవిధంగా ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయడం, వాటికి సహకరిస్తున్న మూల వనరులను కూడా అంతంచేయడం దేశ భద్రతకు సవాలుగా మారుతున్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా అమిత్‌షా కోరారు. ఈ కృషిలో భాగంగా మ్యాక్ 24 గంటలు పనిచేసే వేదికగా మారాలని, కార్యాచరణకు మేలుచేసే ఇంటెలిజెన్స్ సమాచారం అందించాలని సూచించారు. యువకులు, సాంకేతికంగా మంచి సామర్థ్యం ఉన్నవారు, అంకితభావంతో పనిచేసేందుకు ఇష్టపడే వారితో ఒక టీమ్‌ను ఏర్పాటు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని విభాగాలనుంచి యువకులను ఎంపిక చేయాలని కోరారు. భారీ డేటా, కృత్రిమ మేధ వంటి అనలిటిక్స్ సాయంతో సాంకేతికంగా మరింత ముందుకు పోవాలని ఆయన కోరారు. కొత్తకొత్తగా ఎదురవుతున్న సవాళ్లను పరిగణనలోనికి తీసుకుని సరైన సమయంలో సరైనరీతిలో స్పందిస్తూ దూసుకుపోవాల్సిన తరుణం ఇదేనన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సెక్యూరిటీ ఏజెన్సీల అధిపతులు, ఇతర నిఘా, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యంగా దేశభద్రతకు అనువైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అమిత్‌షా సూచించారు.

# జూరాలకు చేరుతున్న వరద

### ఆల్మట్టి నుంచి 65వేల క్యూసెక్కుల విడుదల

### శ్రీశైల జలాశయంలో 807 అడుగులకు చేరిన నీటిమట్టం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 19, ప్రభాతవార్త:** కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. దీంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంటున్నది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. శుక్రవారం 48వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, దిగువకు 65వేల క్యూసెక్కులు వదిలారు. అలాగే నారాయణపూర్ ప్రాజెక్టు పరిసరాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా 62వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది.

**జూరాలకు..**

ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయినిగా మారిన జూరాల ప్రాజెక్టుకు వరద ప్రారంభమైంది. జూరాల జలాశయానికి ఎగువన, అటు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల జలశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నది. డెడ్ స్టోరేజీకి చేరిన జూరాలలో వరద ప్రారంభం కావడంతో ఉమ్మడి పాలమూరుకు సాగు,తాగునీటి అవసరాలు తీరనున్నాయి. శుక్రవారం 6గంటల సమాచారం ప్రకారం 65వేల క్యూసెక్కుల వరద డ్యాంకు చేరింది. అవుట్‌ఫ్లో 37905 క్యూసెక్కులుగా నమోదైంది. భారీ వర్షానికి వరద స్వల్పంగా వరద వచ్చిచేరుతున్నట్లు అధికారులు తెలిపారు. జూరాలకు వరద వచ్చి చేరుతుండడంతో అధికారులు విద్యుదుత్పత్తిని ప్రారంభించారు.

**శ్రీశైలం జలాశయానికి..**

శ్రీశైలం డ్యాంకు స్వల్పంగా వరద కొనసాగుతున్నది. 32673 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా తెలంగాణ పవర్ హౌజ్‌కు 7063 క్యూసెక్కుల నీటిని విడుదల చేపి విద్యుదుత్పత్తి ద్వారా నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 3గంటల సమాచారం ప్రకారం శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 807.90 అడుగులు, 33.1089 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

# డిఎస్సీ పరీక్షలకు 94.69 శాతం హాజరు

### 14 జిల్లాల్లో 56 కేంద్రాల్లో కొనసాగుతున్న పరీక్షలు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ-2024 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. గురువారం నుంచి ప్రారంభమైన పరీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. రెండో రోజు 94.69 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలకి 27,061 మంది హాజరు కావాల్సి ఉండగా.. 25,625 మంది హాజరయ్యారు. మరో 1436 మంది హాజరు కాలేదు. మొత్తంగా పరీక్షలకి 94.69 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. శుక్రవారం ఎస్‌జీటీ పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 14 జిల్లా కేంద్రాల్లో.. 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయి.

# తెలంగాణను వీడని వానలు.. నిండుతున్న జలాశయాలు

### భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి

### నీట మునిగిన కాళేశ్వరం పుష్కరఘాట్

### లక్ష్మీబ్యారేజ్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

### భద్రాచలం ఏజెన్సీకి వరద ముప్పు

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా జలాశయాలు నీటితో నిండిపోయాయి. భద్రాచలం వద్ద గోదావరినీటి మట్టం క్రమేపీ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం 23.2 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 25.6 అడుగులకు చేరుకుని రాత్రి 8 గంటలకు 27.3 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం వద్ద 8.54 మీటర్ల గోదావరి ప్రవహిస్తోంది.

ఏపీ కూనవరం శబరి వద్ద 5.83 మీటర్ల గోదావరి ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరితో రామాలయం పక్కనున్న గోదావరి స్నానఘట్టాలు నీటమునిగాయి. దీంతో భక్తుల స్నానాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పర్ణశాల వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారంఉదయం నాటికి భద్రాచలం వద్ద గోదావరి 30 అడుగులు దాటే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ వెల్లడించింది. ఇదిలా ఉండగా భద్రాచలం ఏజెన్సీ చర్ల తాలిపేరు ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టుకు ఎగువ భాగాన ఉన్న ఛత్తీస్‌ఘడ్ నుంచి భారీగా వరద నీరు ప్రాజెక్టులోకి చేరుకోవడంతో శుక్రవారం ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టులో ఉన్న 25 గేట్లకు గాను 18 గేట్లు రెండు అడుగుల పై మేర ఎత్తి 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. గోదావరి 43 అడుగులు దాటితే భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు.

48 అడుగులు దాటితే రెండవ ప్రమాద హెచ్చరిక, 53 అడుగులు దాటితే మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం గోదావరి క్రమేపీ పెరుగుతున్న నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగంతో వరద సమీక్షా సమావేశం నిర్వహించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ కిన్నెరసాని నది పరివాహక ప్రాంతంలో పర్యటించి రక్షణ చర్యల గురించి అధికారులకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి ప్రభావిత ప్రాంతంగా ఉన్న భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. ఇదిలా ఉండగా ... జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుష్కరఘాట్‌లు వరద నీటితో నిండిపోయాయి. కాళేశ్వరం వద్ద గోదావరి 8.320 మీటర్ల ఎత్తున ప్రవహిస్తోంది. లక్ష్మీబ్యారేజీ వద్ద నీటి ప్రవాహం కొనసాగుతుంది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ 85 గేట్లు ఎత్తి 3,10,080 క్యూసెక్కుల వరద నీటిని శుక్రవారం అధికారులు దిగువ భాగానికి విడుదల చేశారు. ఈ నెల 21వ తేదీ వరకు కూడా తుఫాన్ ప్రభావం ఉన్న నేపథ్యంలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. ప్రధానంగా భద్రాచలం ఏజెన్సీకు వరద ముప్పు పొంచి ఉంది.



పాల్వంచ కిన్నెరసాని ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

# తెలంగాణ సర్కార్ చేసిన రైతు రుణమాఫీ దేశానికి ఆదర్శం

### భట్టి విక్రమార్క కమిటీ పటిష్ట సూచనలతో రైతుభరోసా అమలు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు బాంధవుడు

### తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు మల్లు, బలరామ్‌నాయక్, రఘురాంరెడ్డి

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 31వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసి దేశంలోనే ఆదర్శంగా నిలబడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాల అమలుతో నెంబర్ వన్ ముఖ్యమంత్రి అయ్యారని తెలంగాణ ఎంపిలు మల్లు రవి, బలరామ్‌నాయక్, రఘు రాంరెడ్డి కితాబునిచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ భట్టి విక్రమార్క కమిటి పటిష్టమైన సూచనలతో రైతు భరోసా అమలు చేస్తామని వారు వెల్లడించారు. మల్లురవి తొలుత మాట్లాడుతూ రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని గ్లోబల్ ప్రచారం చేశారని అందుకే పార్లమెంట్ ఎన్నికలలో కొన్ని సీట్లు ఓడిపోయామని ఆవేదన చెందారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోగా రెండులక్షల రుణమాఫీ చేయబోతున్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణరైతులకు రేవంత్ రైతుబాంధవుడైనాడని ఆయన అన్నారు. 69లక్షల మందికి రైతులకు 31వేల కోట్లు రూపాయలు మాఫీ చేసి లబ్ధికలిగించారని ఆయన అన్నారు. యుపిఎ హయాంలో మన్మోహన్‌సింగ్ హయాంలో రైతు ఋుణమాఫీ చేసిన చరిత్ర ఉందని ఆయన తెలిపారు. ఎనిమిది కాంగ్రెస్‌ఎంపిలు అన్నినియోజకవర్గాలలో ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాలుచేపడుతున్నామని మల్లురవి తెలిపారు. సంక్షేమ పథకాలకు తెలంగాణ రోల్ మాడల్ అని ఏడునెలలో 39వేల కోట్లు ఇచ్చామని ఆయన తెలిపారు. బిఆర్‌ఎస్ గతంలో ఆదివాసిలకు గిరిజనలకు చేసింది ఏమిలేదని బలరామ్ నాయక్‌అన్నారు. కెటిఆర్ గిరిజనఅభివృద్ధిపై నాతో చర్చకురావాలి అని బలరామ్ నాయక్ సవాల్ చేశారు. క్షేత్రస్థాయి ప్రజల మనోగతం తెలిసి ఎరిగేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి దేశప్రధానినికలిసి తెలంగాణ కు రావాల్సిననిధుల కోసం ఒత్తిడి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం ఎంపి రఘురామిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముందే ఋుణమాఫీ ప్రాసెస్ మొదలైందని ఆయన అన్నారు. 3756రోజులు పనిచేసిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏం ప్రజల కోసం చేసింది అని రఘురామిరెడ్డి ప్రశ్నించారు.ఖమ్మంలో 69వేల లోన్ అకౌంట్లలో 300కోట్లరూపాయలు విడుదలైనాయని ఆయన తెలిపారు. ఏడు నెలలలో అన్ని గ్యారెంటీలు కాంగ్రెస్ అమలు చేసింది.

# ఎప్ సెట్ కౌన్సెలింగ్‌కు టాప్ ర్యాంకర్లు దూరం!

### ఇంజినీరింగ్‌లో 75,200 మందికి సీట్ల కేటాయింపు

### 89 కాలేజీల్లో 100 శాతం సీట్ల అలాట్‌మెంట్

### ఆప్షన్లు ఇచ్చిన వారిలో 20,535 మందికి సీటు రాలేదు

### కంప్యూటర్ సైన్స్ కోర్సులో 99 శాతం సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును శుక్రవారం చేపట్టారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలో కేటాయించారు. రాష్ట్రంలోని 7 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 82 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. అయితే ఎప్ సెట్-2024లో టాప్ ర్యాంకర్లు కౌన్సెలింగ్‌లో పాల్గొనలేదు. టాప్-100 ర్యాంకర్లలో కేవలం ఒక్కరు మాత్రమే వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఇక టాప్-200లో ఇద్దరు.. టాప్-500లో 12 మంది ఆప్షన్లను ఇచ్చారు. టాప్-1000లోపు 86 మంది పాల్గొనగా.. 5వేల లోపు ర్యాంకర్లలో కేవలం 1908 మంది మాత్రమే ఆప్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలో కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 3494 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 96,238 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 95,735 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 75,200 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5854 సీట్లకు గానూ 5213 సీట్లను మొదటి విడతలో కేటాయించారు.. మరో 641 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 89.1 శాతం సీట్లు కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 195 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 187 సీట్లను కేటాయించారు. మరో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

మొత్తం సీట్లలో 95.9 శాతం సీట్లను కేటాయించారు. ఇక 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1368 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1362 సీట్లను కేటాయించారు. మరో 6 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 99.6 శాతం సీట్లను కేటాయించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 71,277 సీట్లకు గానూ 68,438 సీట్లను కేటాయించారు. మరో 2,839 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 96 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,200 సీట్లను కేటాయించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 20,535 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి విడత సీట్ల కేటాయింపులో 6038 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 23 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 1, 2 తేదిల్లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 53,890 సీట్లు ఉండగా వాటిలో 53,517 సీట్లు మొదటి విడతలో కేటాయింపు చేశారు. మరో 373 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి.

మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 99.31 శాతం సీట్లు మొదటి విడతలోనే కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,344 సీట్లు ఉండగా.. వాటిలో 15,127 సీట్లు కేటాయించారు. మరో 1217 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 92.55 శాతం సీట్లను మొదటి విడతలో కేటాయించారు. ఇక కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7339 సీట్లు ఉండగా.. వాటిలో 5689 సీట్లను కేటాయించారు. మరో 1650 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్సుల్లో 77.52 శాతం సీట్లను మొదటి విడతలో కేటాయించారు. ఇక ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1121 సీట్లు ఉండగా.. వాటిలో 867 సీట్లను కేటాయించారు. మరో 254 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 77.34 శాతం సీట్లను కేటాయించారు. ఓవరాల్‌గా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 78,694 సీట్లకు గానూ 75,200 సీట్లను కేటాయించారు.

# నేడు హైదరాబాద్‌లో మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ క్రిటికల్ మినరల్ రోడ్‌షో

### డిఎంఎఫ్ పోర్టల్‌ను ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,నజులై 19, ప్రభాతవార్త:** ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకునేందుకు సృజనాత్మక విధానంలో ముందుకెళ్లడం, అంతర్జాతీయంగా అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అలవర్చుకోవడం తదితర అంశాల ద్వారా మైనింగ్ రంగంలో మరింత అభివృద్ధి సాధించే లక్ష్యంతో కేంద్ర గనులశాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని బేగంపేటలో మినరల్ ఎక్స్ ప్లోరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్ షో జరగనుంది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌం డేషన్ (డిఎంఎఫ్) పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.దేశవ్యాప్తంగా డిఎంఎఫ్‌కు సంబంధించి సంపూర్ణసమాచారం ఈ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

# ఆదాయంలో బిఆర్‌ఎస్ టాప్.. ఖర్చులో 2వ స్థానంలో వైసిపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 19:** 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఆదాయంతో ప్రాంతీయ పార్టీల్లో బిఆర్‌ఎస్ టాప్‌లో నిలిచింది. రూ.737.67 కోట్ల ఆదాయంతో బిఆర్‌ఎస్ అగ్రస్థానంలో నిలిచింది. ఖర్చులో మాత్రం పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ రూ.181.18 కోట్లతో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రూ.79.32 కోట్లతో వైఎస్సార్ కాంగ్రెస్ నిలిచింది.

# జల విలయంలో విలవిల

>>నెట్టిందని అందరూ నొచ్చుకుంటున్నారు. పెదవాగు ప్రాజెక్ట్ తెగిన ప్రభావం 20 కి పైగా గిరిజన గ్రామాల ప్రజలకు నిలువనీడ లేకుండా చేసింది. కట్టుబట్టలతో వీధిన పడ్డారు. ప్రతీ గ్రామంలో 50శాతానికి పైగా ఇళ్లు నేలమట్టమయ్యాయి. పాడిపశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు ఇక చెప్పక్కర్లేదు. సర్వే జరిగితే తప్ప ఎన్ని పోయాయో తెలియదు. ఇకపోతే పంటపొలాలన్నీ చెరువుల్ని తలపిస్తున్నాయి. పెద్దఎత్తున ఇసుక మేట వేసి ఇప్పట్లో అవి సాగుకు పనికిరావనిపిస్తున్నది. వరద తాకిడికి గురైన అనేక గ్రామాల్లో పక్కా భవనాలు సయితం నీటమునిగి శుక్రవారానికి కూడా బయటకు కనిపించడంలేదు. ఎవర్ని కదిలించినా విషాదగాథలే. కావడిగుండ్ల- గుబ్బలమంగమ్మ అటవీ ప్రాంతంలో 'క్లౌడ్ బరస్ట్' అయిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**త్వరలోనే నష్టం అంచనాలు**

ఒకటి రెండు రోజుల్లో మంత్రుల బృందం వరద పీడిత ప్రాంతాల్లో పర్యటించనున్నది. అదే క్రమంలో నష్టం అంచనాలను తెలుసుకునేందుకు రెవెన్యూ,వ్యవసాయ, హార్టికల్చర్ విభాగాలు సంయుక్తంగా సర్వే చేపట్టనున్నాయి. ఇందుకు ఒక నిపుణుల కమిటీని కూడా వేస్తున్నారు. అతి తక్కువ సమయంలో ఈ కమిటి తన నివేదికను తయారు చేసేలాచూస్తున్నారు.

**ఇరిగేషన్ అధికారులపై చర్యలు తప్పవా**

అశ్వారావుపేట ఇరిగేషన్ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమౌతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. నిజానికి ఈ విపత్తు ప్రకృతి ప్రకోపమే అయినప్పటికీ, ఇందులో మానవతప్పిదం నామ మాత్రమైనప్పటికీ, ఈమధ్య ఇదే శాఖ చేసిన మరమ్మతులు వారి నెత్తిమీదకు తెచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకటికాదు రెండుకాదు ఏకంగా రూ1.20 కోట్ల నిధులతో క్రస్ట్ గేట్ల మరమ్మతులు చేపట్టారు. అయినా ఒ పక్క ప్రళయం ముంచుకొస్తున్నా, ఒకేసారి అనూహ్యంగా 69వేల క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లోగా రిజర్వా యర్‌ని మింగేందుకు దుముకుతున్నా, మూడవ క్రస్ట్‌గేట్‌ని ఎత్తలేకపోయారనే అపప్రద వారిపై పడింది. ఇందుకు అక్కడ అమర్చిన విద్యుత్ మోటారు మొరాయించడమే కారణం.

# భారత్ చేతిలో పాక్ మహిళలు చిత్తుగా ఓటమి

### 14 ఓవర్లకే ఉమన్ ఇండియా విక్టరీ

### ఆసియాకప్‌లో మహిళా జట్టు జైత్రయాత్ర షురూ

**దంబుల్లా(శ్రీలంక), జులై 19:** మహిళల ఆసియా కప్‌లో భారత్ జట్టు అదిరే బోణీ కొట్టింది. తొలిమ్యాచ్‌లోనే చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. దంబుల్లా స్టేడియంలో ఆల్‌రౌండ్‌షోతో పాకిస్థాన్ మహిళల జట్టును మట్టికరిపించి రెండు పాయింట్లు సాధించింది. దాయాది నిర్దేశించిన 109 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఓపెనర్లు స్మృతి మంధాన (45), షెఫాలి వర్మ(40)లుచేసి భారత ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించారు. దాంతో 14 ఓవర్లలోనే భారత్ మ్యాచ్‌ముగించింది. మహిళల ఆసియాకప్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ విజయంతో ఆరంభించింది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాపై విజయమిచ్చిన ఆత్మ విశ్వాసాన్ని కొనసాగిస్తూ మెగా టోర్నీలో పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించింది. తొలుత బౌలర్ల విజృంభణతో పాకిస్థాన్‌ను స్వల్పస్కోరుకే కట్టడిచేసిన టీమిండియా ఆ తర్వాత ఓపెనర్ల విధ్వంసంతో అలవోకగా గెలిచింది. 109 పరుగుల ఛేదనలో ఓపెనర్లు స్మృతి మంధాన 45 పరుగులు,షెఫాలివర్మ 40 పరుగులుచేసిమెరుపు ఇన్నింగ్స్‌తో పాకిస్థాన్ బౌలర్లను వణికించారు. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలు కొడుతూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. బౌలర్ మారినా తగ్గేదేలేదంటూ తమ స్ట్రోక్స్‌తో ఉతికి ఆరేసారు. పవర్‌ప్లేలో భారత జట్టు 57 పరుగులుచేసింది. ఈ జోడీని విడదీసేందుకు అష్టకష్టాలు పడ్డ పాక్ జట్టుకు 10వ ఓవర్‌లోబ్రేక్ లభించింది. సైదా ఆరూబ్ బౌలింగ్‌లో లాంగాఫ్‌లో షాట్‌కొట్టబోయి మంధాన ఔట్ అయింది. అప్పటికీ ఇండియా విజయానికి 24 పరుగులు కావాలి. అయితే స్వల్ప వ్యవధిలో షెఫాలి, దయలాన్ హేమతలతలు 14 పరుగులకే పెవిలియన్‌చేరారు. ఈ దశలో జెమీమా రోడ్రిగ్స్ ఆరుపరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఐదుపరుగులుచేసి ఇద్దరూ నాటౌట్‌గానే నిలిచి విజయలాంఛనం ముగించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 19.2 ఓవర్లలో 108 పరుగులుచేసింది. భారత బౌలర్లలో దీప్తిశర్మ మూడు వికెట్లతో మెరిసింది. రేణుకసింగ్, పూజావస్త్రాకర్, శ్రేయాంకలు తలా రెండు వికెట్లు సాధించారు. సిద్రా అమీన్ 25 పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచింది. ఫాతిమా 22పరుగులు,తౌబా హసన్22 పరుగులుచేసి రాణించారు. వీరు మినహాయిస్తే ఇతర బాటర్లు అందరూ విఫలం అయ్యారు. టాస్ గెలిచినపాక్ కెప్టెన్ నిదథర్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌ను పూజావస్త్రాకర్ ఔట్‌చేసి భారత్‌కు తొలిబ్రేక్‌ను అందించింది. ఆలియారియాజ్ ఆరు, కెప్టెన్ నిదాథర్‌ఎనిమిది పరుగులుచేసి వెంటవెంటనే ఔట్ అయ్యారు. దాంతో పాకిస్థాన్‌కు ఆరంభంలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. సిద్రా అమీన్, తౌబా హసన్ ప్రతిఘటన ఇవ్వడంతో పాక్ స్కోరు 100 దాటింది. చివరిలో ఫాతిమా సనా సిక్సర్లు బాదడంతో మ్యాచ్‌కు ఊపువచ్చింది. అయితే వీరిద్దరూ ఔట్ కావడంతో పాక్‌జట్టు కుప్పకూలింది.





**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీ చేయబడిన నోటీసు**

(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 19-07-2024

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు 2018 యొక్క నిబంధనలకు లోబడి **"యుగ తులసి పార్టీ"** అధ్యక్షులు అయిన **శ్రీ కె. శివకుమార్** గారు తమ పార్టీని **"రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా"** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) **శ్రీ కె. లక్ష్మయ్య** ఉపాధ్యక్షులు, (2) **శ్రీమతి కె. శైలజ గారు** ప్రధాన కార్యదర్శి (3) **శ్రీ జె. రమేశ్** గారు కోశాధికారి, మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము ఇ.నెం. 5-9-296, ఫ్లాట్ నెం. 310, ప్రసాద్ అపార్ట్‌మెంట్, గన్‌ఫౌండ్రి, అబిడ్స్, హైదరాబాద్ - 500001. తెలంగాణ. సదరు పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, పిటిఐ బిల్డింగ్ ఎదురుగా, A.C. గార్డ్స్, హైదరాబాద్-500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను (15) రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రంలో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు **"యుగ తులసి పార్టీ"**ని ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

**కె. శివకుమార్**
అధ్యక్షులు
**యుగ తులసి పార్టీ**

# డిసెంబర్‌లో 'కన్నప్ప' విడుదల



డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్ మీద దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలె విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప క్రేజ్ మరింతగా పెరిగింది. కన్నప్ప ఓ విజువల్ వండర్‌లా ఉండబోతోంది. అందరికీ అర్థమైంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకునేలా ఉండబోతోందని తెలుస్తోంది. ఇక కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా కన్నప్ప విడుదల గురించి విష్ణు మంచు మరోసారి క్లారిటీ ఇచ్చారు. కన్నప్ప చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేస్తామని ఇదివరకే ప్రకటించారు. తాజాగా మరోసారి ఈ విషయాన్ని విష్ణుమంచు నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన వేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. కన్నప్ప ఈ ఏడాది డిసెంబర్‌లోనే వస్తుందని చెప్పేశారు. ప్రస్తుతం విష్ణుమంచు ట్వీట్ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటువంటి గ్రాండియర్‌తో కన్నప్ప చిత్రం రానుంది.

మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇంక అప్డేట్లు రానున్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన శరత్‌కుమార్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో ఆయన నాథనాధుడిగా కనిపించనున్నారు. కంటిన్యూగా

# రామ్‌చరణ్‌కు ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్ అవార్డ్

ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టి వల్ ఆఫ్ మెల్‌బోర్న్ (ఐఎఫ్‌ఎఫ్‌ఎం) 15 ఎడిషన్‌కు గెస్ట్ ఆఫ్ హానర్ అవార్డును గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ అందుకోనున్నారు. మెల్‌బోర్న్‌లో జరగనున్న ఈ ఇండియన్ సినీ అవార్డులకు రామ్‌చరణ్ తన స్టార్ పవర్‌ను జోడించటం అనేది ఆసక్తికరంగా మారింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో భారీ విజయాలను దక్కించుకుని రామ్‌చరణ్ ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని దక్కించుకున్నారు. ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ అనేది ఆస్ట్రేలియాలోని విక్టోరియన్ రాష్ట్ర ప్రభుత్వం యేటా నిర్వహించే అధికారిక చలన చిత్రోత్సవం. ఈ వేడుకలు 15-25 ఆగస్టు 2024 వరకు జరుగనున్నాయి. రామ్‌చరణ్ నటించిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను సృష్టించటమే కాదు, అందులో 'నాటు నాటు..' పాటకు ఆస్కార్ అవార్డును సొంతం చేసుకుంది. ఇది ఇండియన్ సినిమాకు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఇది రామ్‌చరణ్‌కు విజయాన్ని అందించటంతో పాటు భారతీయ సినిమాపై తిరుగులేని ప్రభావాన్ని చూపించింది. అలాగే రామ్‌చరణ్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఇండియన్ సినిమాల్లో లెజెండ్రీ నటులైన చిరంజీవి తనయుడిగా రామ్‌చరణ్ ఇప్పుడు తనదైన ముద్ర వేశారు. ఆయన ఇండియన్ సినిమాకు చేసిన కృషి అసాధారణమైనది. అలాంటి నటుడు ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్‌లో పాల్గొనటం అనేది ఆయనకు మరింత గుర్తింపు తెచ్చి పెట్టడమే కాదు, ఇండియన్ సినిమాకు చేసిన సపోర్ట్‌కు మరో మెట్టుకు ఎక్కించేలా ఉంది.



ఈ ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ వేడుకల్లో గౌరవ అతిథిగా ఉండటంతో పాటు.. ఇండియన్ సినిమాకు ఆయన చేసిన సేవకుగానూ ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్ అంబాసిడర్‌గా అందుకోనున్నారు. ఈ ఫెస్టివల్‌లో చరణ్ పాల్గొనటం అనేది ఆయన గౌరవాన్ని మరింతగా పెంపొందిస్తోంది. తద్వారా చలన చిత్ర పరిశ్రమలో తన అద్భుతమైన ప్రయాణాన్ని ఇది తెలియజేస్తుంది. ఈ సందర్భంగా రామ్‌చరణ్ స్పందిస్తూ.. 'మన భారతీయ చిత్రాల్లో వైవిధ్యాన్ని, గొప్పదనాన్ని ఇలాంటి ఓ అంతర్జాతీయ వేదికగా ఘనంగా నిర్వహిస్తుండటం ఆనందంగా ఉంది. అలాంటి ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో భాగం కావటం అనేది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ వేదికపై మన చిత్ర పరిశ్రమ తరఫున నేను ప్రాతినిథ్యం వహించటం ఆనందంగా వుంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు, సినీ ప్రముఖులతో కనెక్ట్ కావటం అనేది మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ట్రిపులార్ సినిమా ప్రపంచ వ్యాప్యంగా ఎలాంటి విజయాన్ని దక్కించుకుందో అందరికీ తెలుసు. ఆ సినిమాను ఆదరించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. మెల్‌బోర్న్‌లో ఆ సినిమాకు సంబంధించిన క్షణాలను ప్రేక్షకులతో పంచుకోవటం నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్ని కలిగిస్తోంది. మెల్‌బోర్న్‌లో మన జాతీయ జెండాను ఎగురవేసే అద్భుతమైన అవకాశం కోసం నేను ఎదురుచూస్తున్నాను' అన్నారు.

ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ డైరెక్టర్ బౌమిక్ లాంగ్ మాట్లాడుతూ 'ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ 15 ఎడిషన్ సినీ వేడుకల్ల రామ్‌చరణ్ పాల్గొనబోతుండటం అందరిలో ఆసక్తిని పెంచటంతో పాటు మాకెంతో గౌరవంగా ఉంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో నటుడిగా ఆయన క్రియేట్ చేసిన బెంచ్ మార్క్ ఇండియన్ సినిమాలో ప్రభావంతమైన నటుల్లో ఒకరిగా నిలబెట్టింది. ఆయన్ని మెల్‌బోర్న్‌కు సాదరంగా స్వాగతించటానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం. అలాగే ఆయన విజయాలను ఇక్కడ మరింత ఘనంగా జరుపుకోబోతున్నాం' అన్నారు.

ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ 15వ ఎడిషన్‌లో రామ్‌చరణ్ పాల్గొనబోతుండటం అందరిలోనూ ఆసక్తిని పెంచుతోంది. అలాగే అందరికీ మరచిపోలేని అనుభూతి కలిగిస్తుందని కమిటీ తెలియజేసింది. ఈ 15వ ఎడిషను చాలా వైభవంగా ఓ మైలురాయిలా నిలిచిపోయేటట్లు సెలబ్రేట్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సదరన్ హైమీస్ఫియర్‌లో జరిగే అతి పెద్ద ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ ఒకటి.

రీసెంట్‌గా 'గేమ్ చేంజర్' సినిమా షూటింగ్ రామ్‌చరణ్ పూర్తి చేశారు. శంకర్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా కియారా అద్వానీ కథానాయిక. త్వరలోనే ఆర్‌సి 16ను ప్రారంభించనున్నారు. ఇందులోజాన్వీకపూర్ హీరోయిన్. అలాగే ఆర్‌సి 17సుకుమార్ దర్శకత్వంలోతెరకెక్కనుంది.

# 'మట్కా' లెన్తీ ఆర్‌ఎఫ్‌సి షెడ్యూల్ పూర్తి

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న తన పాన్ ఇండియా మూవీ మట్కా కోసం తన బెస్ట్‌ను అందిస్తున్నారు. కరుణకుమార్ దర్వకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న మట్కా వరుణ్‌తేజ్‌కి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మట్కా ఆర్‌ఎఫ్‌సిలో కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. వింటేజ్ వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా వింటేజ్ మ్యాసీవ్ సెట్‌లలో షూటింగ్ జరిగింది. చాలా కీలకమైన సన్నివేశాలు, హై - ఆక్టేన్ యాక్షన్ సీన్స్, రెట్రో థీమ్స్‌సాంగ్స్ షూటింగ్ జరిగింది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్ నోరా ఫతేహీను రెట్రో అవతార్‌లో, కలర్‌ఫుల్ పబ్‌సెట్‌లో ఎలిగెంట్ పోజులో ప్రజెంట్ చేస్తోంది. నోరా అద్భుతమైన డ్యాన్సర్, మట్కాలోని రెట్రో సాంగ్స్ ఆమెలోని అల్టిమేట్ డ్యాన్స్‌ని చూపుతాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్ అదిరిపోయే సెట్‌లో నెంబర్ ఆఫ్ డ్యాన్సర్‌తో చాలా గ్రాండ్‌గా షూట్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా కొత్త షెడ్యూల్ వైజాగ్‌లో శరవేగంగా జరుగుతోందని మేకర్స్ అనౌన్స్‌చేశారు. 1958 నుంచి 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే కథలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. ఈ మూవీలో చాలా ఛాలెంజింగ్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, వింటేజ్ వైజాగ్ రిక్రియేషన్ హైలైట్‌లుగా ఉంటూ వరుణ్‌తేజ్ కెరీర్‌లో 'మట్కా' ఒక మైల్‌స్టోన్ మూవీ కాబోతోంది.



నటీనటులు: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్రవిజయ్, పిరవి శంకర్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది:

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీతాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్స్, ఎస్‌ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జివి ప్రకాష్‌కుమార్, డీవోపీ: ఎ కిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కేజానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్ : కిలారి లక్ష్మి, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.

# 'శ్వాగ్' నుంచి ఫస్ట్ సింగిల్

శ్రీవిష్ణు, హసిత్ గోలీ కాంబినేషన్‌లో వచ్చిన ఫస్ట్‌మూవీ 'రాజరాజ చోర'తో బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చారు. సైడ్- స్ప్లిట్టింగ్ ఎంటర్టైనర్ 'శ్వాగ్' కోసం వారు రెండోసారి చేతులు కలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ సాగర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సింగరో సింగను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్‌ని ప్రారంభించారు. సోషల్ మీడియా సెన్సేషన్ అయిన సింగరేణి అకా సింగగా శ్రీవిష్ణు పాత్రను పరిచయం చేశారు. వివేక్ సాగర్ ఎక్స్‌ట్రార్డినరీ కంపోజిషన్, నిక్లేష్ సుంకోజీ ఆకట్టుకునే లిరిక్స్, బాబా సెహగల్, వైకోమ్ విజయలక్ష్మి ఎనర్జిటిక్ వోకల్స్ పాట ఇన్స్టంట్‌గా నచ్చేలా చేస్తుంది. ఈ పాటలో శ్రీ విష్ణు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్ ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఇందులో విజువల్స్ అలరిస్తున్నాయి. హీరో పాత్రను పరిచయం చేయడంలో దర్శకుడు హసిత్ గోలీ క్రియేటివ్ ఐడియాని ఈ పాట అద్భుతంగా చూపిస్తుంది. వింజమర వంశలో క్వీన్ రుక్మిణిదేవి హీరోయిన్‌గా రీతూ వర్మ నటిస్తున్నారు. వేదరామన్ శంకరన్ డీవోపీ కాగా, విప్లవ్ నైషధం ఎడిటర్. జిఎంశేఖర్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తుండగా, నందు మాస్టర్ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. వివేక్ కూచిభోట్ల సహనిర్మాత. శ్వాగ్ మూవీ థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరాజాస్మిన్ దక్షనాగర్కర్, శరణ్యప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్‌శ్రీను, గోపరాజురమణ.



సాంకేతిక సిబ్బంది:

నిర్మాత: టి.జి. విశ్వప్రసాద్, రచన అండ్ దర్శకత్వం: హసిత్‌గోలి, సహనిర్మాత: వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతిప్రసాద్, సినిమాటోగ్రాఫర్: వేదరామన్ శంకరన్, సంగీతం: వివేక్‌సాగర్, ఎడిటర్: విప్లవ్ నైషధం, ఆర్ట్‌డైరెక్టర్: జిఎమ్ శేఖర్, స్టైలిస్ట్: రజనీ, కొరియోగ్రఫీ: శిరీష్‌కుమార్, స్టంట్స్: నందుమాస్టర్, పబ్లిసిటీ డిజైన్స్: భరణిధరన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనునాగ వీర, లిరిక్స్: భువన చంద్ర, రామజోగ్యశాస్త్రి, జొన్నవిత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, కో - డైరెక్టర్: వెంకీ సురేందర్(సూర్య), విఎఫ్‌ఎక్స్ అండ్ డిఐ: దక్కన్ డ్రీమ్స్, కలరిస్ట్: కిరణ్, విఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్: వి మోహన్ జగదీష్(జగన్), కార్టూన్ అనిమే: థండర్ స్టూడియోస్, డైరెక్షన్ టీం: ప్రణీత్, భరద్వాజ్, ప్రేమ్, శత్యామ్, కరీముల్లా, స్వరూప్ తదితరులు.

# కల్కి 2898 ఎడి ఆల్-టైమ్ రికార్డ్

ప్రభాస్, అమితాబ్ బచ్చన్, నాగ్ అశ్విన్ సైన్స్‌ఫిక్షన్ మాగ్నం ఓపస్ కల్కి 2898 ఎడి రికార్డులు బద్దలుకొడుతోంది. ఈ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద అదరగొడుతోంది. తాజాగా కల్కి 2898 ఎడి టిక్కెట్టు పోర్టల్ బుక్ మై షో సేల్స్‌లో ఆల్ - టైమ్ రికార్డ్ సృష్టించింది. 12.15 మిలియన్ టిక్కెట్ సేల్స్‌తో పోర్టల్ హయ్యస్ట్ సేల్స్ మూవీగా ఇప్పుడు కల్కి నిలిచింది. 12.01 మిలియన్ల టిక్కెట్ సేల్స్‌తో జవాన్ గతంలో బెస్ట్‌గా ఉంది. సైన్స్‌ఫిక్షన్ మాగ్నం ఓపస్ కల్కి కేవలం 20 రోజుల్లోనే ఈ రికార్డును బద్దలు కొట్టింది. గవర్నమెంట్ హాలీడే కావడంతో ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. నాల్గవ వీకెండ్‌లో అద్భుతంగా పికప్ అవుతోంది. వీక్ డేస్‌లో కూడా సినిమా చాలా స్టడీగా ఉంది. వైజయంతీ మూవీస్ ప్రొడక్షన్ వెంచర్ కల్కిజోరు తగ్గడం లేదు. రిపీట్ వాల్యూతో సినిమా లాంగ్‌రన్ ఉంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో కల్కి మరికొన్ని రికార్డులను బద్దలు కొట్టనుంది.



# 'ది గోట్' సెకండ్ సింగిల్ రిలీజ్

దళపతి విజయ్, వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్9 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ విజలేస్కో సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ నిన్ను కన్న కనులే రిలీజ్ చేశారు. యువన్ శంకర్ రాజా ఈ పాటని బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. ఫ్యామిలీ బాండింగ్‌ని చాలా వండర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేస్తూ రామజోగ్య శాస్త్రిలిరిక్స్ అందించగా యువన్ శంకర్ రాజా, ఎస్పీ చరణ్, చిత్ర తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. ఈ సూపర్ మెలోడీ హిట్ ఇన్స్టంట్ హిట్‌గా నిలితచింది. విజయ్ ద్విపాత్రాభినయం చేస్తూ ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షి చౌదరి, వైభవ్, యోగిబాబు, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ వాసుదేవన్, అకిలన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థనుని సినిమాటోగ్రఫీ అందించారు.

పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది.



# 26న 'ఆపరేషన్ రావణ్' సినిమా

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్‌కుమార్ ముఖ్యపాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆపరేషన్ రావణ్' సినిమా వారం రోజుల ముందుగా ఈ నెల 26వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఇటీవల రిలీజ్ చేసిన 'ఆపరేషన్ రావణ్' ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సస్పెన్స్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. 'ఆపరేషన్ రావణ్' సినిమాలో రాధికా శరత్‌కుమార్, చరణ్‌రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నటీనటులు: రక్షిత్ అట్లూరి, సంగీర్తన విపిన్, రాధికాశరత్‌కుమార్, చరణ్‌రాజ్, కాంచి, రాకెట్‌రాఘవ, రఘుకుంచె, కెప పాల్ రాము, విద్యాసాగర్, టీవీ5 మూర్తి, కార్తీక్ తదితరులు.

సాంకేతిక బృందం: సంగీతం: శరవణ వాసుదేవన్, డైలాగ్స్: లక్ష్మీలోహిత్‌పూజారి, ఎడిటర్: సత్య గిద్దుటూరి, ఆర్ట్: నాని.టి, ఫైట్స్: స్టంట్ జాషువా, కొరియోగ్రఫీ: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొల్లేటి, పిఆర్‌ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), నిర్మాత: ధ్యాన్ అట్లూరి, రచన- దర్శకత్వం: వెంకట సత్య తదితరులు.



## మాళవిక మోహనన్ న్యూ లుక్



# పిల్లల తలరాతను మార్చేది గురువే !



బదిలీపై వెళ్లిన ఆ టీచరమ్మకి అసలు అక్కడ స్కూలే లేదని తెలిసింది. నిర్వాసితులైన వారికి నీడే కష్టం..మరిబడి గురించిన ఆలోచన ఎక్కడుంటుంది? కొత్తూరి శ్రీలత మాత్రం అక్కడున్న విద్యార్థుల భవితవ్యం గురించే ఆలోచించి ఏం చేశారో తెలుసా? తల్లిదండ్రుల తర్వాత పిల్లల తలరాతను మార్చే మంత్ర దండం గురువే. అక్షరాలా అది నిజమని నిరూపించారు. ఆదిలాబాద్‌లోని కుమురం భీం ప్రాథమిక టీచర్ కొత్తూరి శ్రీలత. 2018 బదిలీల్లో భాగంగా కుమురం భీం కాలనీ పాఠశాలకి పోస్టింగ్‌పై వెళ్లారామె. అక్కడ అసలు బడే లేదని తెలిసి ఆశ్చర్యపోయారు. ఆక్రమణల తొలగింపులో భాగంగా అధికారులు ఆ కాలనీని ఖాళీ చేయించటంతో అక్కడున్న పాఠశాల కాస్తా మూతపడింది. విద్యాశాఖ రికార్డుల్లో మాత్రం అదే పేరుతో పాఠశాల ఉంది. దాంతో శ్రీలత తాను ఇంతకు ముందు పనిచేసిన సాంగడి బడికే డిప్యూటేషన్‌పై తిరిగి వెళ్లిపోయారు. ఈలోగా ఖాళీ చేయించిన కుమురం భీం కాలనీ నిర్వాసితులకు మరోచోట ప్రభుత్వం పట్టాలు జారీ చేసింది. కానీ బడి ప్రస్తావన మాత్రం రాలేదు. శ్రీలత మాత్రం అక్కడున్న నిర్వాసిత పిల్లల గురించే ఆలోచించి.. తన భర్త అశోక్‌తో కలిసి సర్వే చేశారు. 40 మంది చదువు అందని విద్యార్థులని గుర్తించారు. తన ఏడాది డిప్యూటేషన్ రద్దు చేయించుకొని తిరిగి కుమురం భీం కాలనీకి వచ్చారు. ఓ ఇంటిని అద్దెకు తీసుకొని తనే నెలకి మూడున్నర వేల రూపాయల అద్దెచెల్లిస్తూ అక్కడ ఆగిపోయిన చదువుకు ప్రాణం పోశారు. విద్యార్థుల ఆటపాటలతో ఆ బడికి పండగ వాతావరణం తెచ్చారు. కొవిడ్ సమయంలోనూ ఏ ఆటంకం రాకుండా చూసుకున్నారు. దాంతో బడిలో పిల్లలే కాదు వాళ్ల తల్లిదండ్రులూ ఈ టీచరమ్మని ప్రేమించడం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆ బడిలో విద్యార్థుల సంఖ్య 83 మందికి పెరిగింది. పిల్లలందరికీ మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. ఏకోపాధ్యాయురాలినని భావించకుండా విద్యార్థులను సొంతబిడ్డలా భావిస్తూ పాఠాలు చెబుతున్న విషయం నాలుగేళ్ల కిందటనే అప్పటి కలెక్టర్ దివ్యదేవరాజన్ దృష్టికి వెళ్లింది. దాంతో శ్రీలతని ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తించి వెన్నుతట్టారు. బడి కోసం నాలుగు గుంటల స్థలాన్ని కేటాయించారు. అదింకా మంజూరు కాకపోవడంతో ఇప్పటికీ శ్రీలతే అద్దె చెల్లిస్తూన పాఠశాలను కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలిసి, ప్రస్తుత కలెక్టర్ పక్కాభవనం కోసం రూ.20 లక్షలు మంజూరు. ఉద్యోగం ఎవరైనా చేస్తారు. కానీ కొందరే బాధ్యతగా నా అనుకుని చేస్తారు. అలాంటి వాళ్లలో ఈ శ్రీలత ఒకరు. □

# అనాథల సంక్షేమం కోసం పాటుపడుతూ..



**కన్నవాళ్లెవరో తేలీదు.. అనాథలా పెరిగింది. అష్టకష్టాలూ పడి చదువుకుంది.. కానీ ఉద్యోగార్థం రాసిన అర్హత పరీక్షలో మహిళా రిజర్వేషన్ వర్తించదన్నారు. అయితే అమృతా కర్వందే అందరిలా ఊరుకోలేదు.. మహారాష్ట్ర ప్రభుత్వంతో పోరాడింది. ఎట్టకేలకు అనుకున్నది సాధించింది.. అదిలానో తెలుసుకుందాం.**

నాకు ఊహ వచ్చేటప్పటికే గోవాలోని 'మాతృఛాయ' అనాథాశ్రమంలో ఉన్నాను. రిజిస్టర్ 'అమృత కర్వందే' అని నా పేరు రాసి మరీ నా తండ్రి అక్కడ వదిలేశాడట. అలా అందరూ ఉండీ అనాథగా పెరిగాను. పుణె సేవాసదన్, అహ్మద్‌నగర్ అంటూ ప్రాంతాలు మారుతూనే ఉన్నాను. పద్దెనిమిదేళ్లు వస్తే ఏ అనాథాశ్రమల్లో ఉండనివ్వరు. దాంతో నాకు పెళ్లి సంబంధాలు చూశారు. పెళ్లి చేసుకుంటే.. మళ్లీ నేను మరొకరిమీద ఆధారపడాలి. అలా ఉండకూడదంటే నాకంటూ ఓ గుర్తింపు ఉండాలి. అందుకే బాగా చదివి స్థిరపడాలి అనుకున్నా. తప్పనిసరి పరిస్థితుల్లో హోమ్ నుంచి బయటకు వచ్చేశాను. రావడమైతే వచ్చాను కానీ పై చదువుకి డబ్బుల్లేవు. రైల్వే ప్లాట్‌ఫామ్ మీదే ఉంటూ.. చిన్నచిన్న దుకాణాల్లో పనిచేసేదాన్ని. వంటమనిషిగానూ పనిచేశా. అలా దాచుకున్న డబ్బుతో నైట్ కాలేజీలో చేరి ఎలాగో డిగ్రీ చేశా. పుణెలో ఎంఎ ఎకనామిక్స్ చేయాలని 'సావిత్రీబాయ్ ఫులే' యూనివర్సిటీ ప్రవేశపరీక్ష రాశా. కుల ధ్రువపత్రం లేదన్న కారణంతో రిజర్వేషన్ వర్తించదన్నారు. ఓపెన్ క్యాటగిరీలో రూ.16 వేలు చెల్లించాలన్నారు. అంత డబ్బు లేక వేరే కాలేజీలో చేరాలనుకున్నా. ఆ ప్రిన్సిపల్‌కు నా సమస్య చెబితే చేర్చుకున్నారు. అలా మాస్టర్స్ చేశా. దీంతోపాటు మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కీ ప్రిపేర్ అయ్యా. పరీక్ష రాస్తే 100కి 39 మార్కులొచ్చాయి. మహిళాలకు కటాఫ్ 35 మార్కులు కాబట్టి, సాధించగలననుకున్నా. తీరా లిస్ట్‌లో నా పేరు లేదు. కారణం అడిగితే అధికారులెవరూ స్పందించలేదు. చివరికెలాగో ఓ అధికారిని సంప్రదిస్తే అనాథను కావడంవల్ల రిజర్వేషన్ రాదనీ జనరల్ క్యాటగిరీ ప్రకారం కటాఫ్ 46 మార్కులు రావాలనీ చెప్పారు. అలా అర్హత సాధించలేకపోయా. అనాథ అనే కారణంతో మహిళలకొచ్చే రిజర్వేషన్‌లోకి నేను రాననే ఆలోచన నన్ను నిలవనివ్వలేదు. నాలాంటి మరెందరో కోటి కలలతో చదువుకుంటున్నారు. వారికీ ఇలా జరగకుండా నావంతుగా ఏదైనా చేయాలనిపించింది. నా ప్రయత్నంగా అధికారులు, మంత్రులను కలవడానికి ఎంతో ప్రయత్నించా. వీలు కాలేదు. చివరకు అప్పటి మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు వినతి పత్రిమివ్వ గలిగాను సమస్య వివరించి నాలాంటి వారందరికీ న్యాయం జరిగేలా చూడమని అభ్యర్థించాను. దాన్ని పరిశీలించింది ప్రభుత్వం. అనాథలకు విద్య, ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం 2018లో ప్రకటించింది. దీనివల్ల నాలాంటి ఎందరికో ప్రయోజనం చేకూరుతుంది. అనాథల సంక్షేమానికి పాటుపడటమే లక్ష్యంగా ఎన్జీవోలతో కలిసి పనిచేస్తున్నా. అలాగే పేద పిల్లలకు పుస్తకాలు, దుస్తులు వంటివాటితోపాటు ఉచిత విద్యాబోధననీ అందిస్తున్నా. ఇందుకుగానూ 'శారద దుర్గ స్త్రీ శక్తి' సహా' పలు పురస్కారాలనూ అందుకున్నా. కలెక్టరు అయ్యి పేదల సంక్షేమం కోసం పాటుపడటం నా లక్ష్యం. □




# అందమైన ఆర్గాంజా ఫ్యాషన్



పట్టు పరికిణీలో ఆడపడుచులు బుట్ట బొమ్మలా ఉన్నా.. లెహంగాలు తెచ్చే అందమే వేరు. అందులోనూ రంగు రంగుల పూల డిజైన్లతో, తక్కువ బరువుతో ఉండే ఆర్గాంజా లెహంగాలు భలే లుక్ ఇస్తాయి. అందుకే ఆ తరం, ఈ తరం అనే తేడా లేకుండా కాలేజీ అమ్మాయిల నుంచి నడివయసు వాళ్లవరకూ వీటిని వేసుకుని మురిసిపోతున్నారు. ఎంబ్రాయిడరీ, క్రిస్టల్, మిర్రర్, క్రష్డ్, శాటిన్.. అంటూ రకరకాల లెహంగాలు అతివల మనసు దోచేస్తున్నాయిప్పుడు. అల్లంత దూరాన ఉన్నా కూడా.. ఆకాశంలో తారల్లా మెరిసిపోతున్నారు. ఒకప్పుడు పెళ్లిళ్లు, వేడుకలంటేబ్రైట్, బోల్డ్ రంగులే. కానీ, ప్రస్తుతం మ్యూటెడ్, పేస్టల్ షేడ్స్ ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఈ పూల ఆర్గాంజా లెహంగా ఒక్కటన్నా ఉండాల్సిందే అనుకుంటున్నారంతా. ఇక ఫ్యాషన్ ప్రియుల సంగతి చెప్పనక్కర్లేదు. వాళ్ల వార్డ్‌రోబ్‌లో అయితే, ఆర్గాంజా లెహంగా తప్పక ఉండాల్సిందే. అందుకే హల్దీ, మెహందీ, సంగీత్‌లకు మోడ్రన్‌గా కనిపించాలనుకుంటే ఫ్లోరల్ డిజైన్‌లను ఎంచుకుంటున్నారు ముద్దుగుమ్మలు. ఏ రిసెప్షనో, స్నేహితురాలి పెళ్లికో అయితే, కొంచెం గ్రాండ్‌గా బ్లౌజ్‌కూ, స్కర్ట్ బోర్డర్‌కూ జరీ, సీక్విన్స్ ఎంబ్రాయిడరీ లాంటివి చేయించి.. పెళ్లి కళ అంతా మాదే అనేస్తున్నారు. పైగా సందర్భమేదైనా ఫ్యాషనబుల్‌గా, హుందాగా ఉండడంతోపాటు సౌకర్యంగానూ ఉంటాయివి. వీటి మీదకు మరీ హెవీ జ్యుయెలరీ అవసరం కూడా ఉండదు. కాబట్టి, మెడలో ఓ చిన్న చోకర్ వేసుకుని జుట్టు వదిలేస్తే చాలు. సింపుల్ లుక్‌లో మెరిసిపోతారంతే. పైగా వేసవి, వర్షాకాలాల్లో ఎలాంటి చిరాకు లేకుండా హాయిగా, తేలిగ్గా ఉండి గాల్లో తేలుతున్న ఫీలింగ్‌నీ కలిగిస్తాయి మీరూ ప్రయత్నిస్తారా మరి!









# ఇడ్లీ ఏటీఎమ్ !




వేడివేడి ఇడ్లీలు తిన్నప్పుడు ఉండే మజానే వేరు. ఇంట్లో చేసుకుంటే తప్ప బయట వేడివేడిగా తినడం కొద్దిగా కష్టమే. అందులోనూ ఏ రాత్రిపూటో తినాలనుకుంటే మరీ కష్టం. ఆ ఇబ్బంది లేకుండా ఇక నుంచి అర్ధరాత్రి కూడా వేడివేడి పొగలు కక్కే ఇడ్లీలను తినొచ్చు. అదెలా అంటారా? ఇడ్లీ ఏటిఎమ్‌కెళ్లి బటన్ నొక్కితే చాలు. మీరెన్ని కోరుకుంటే అన్ని అప్పటికప్పుడు వండిన రుచికరమైన వేడి ఇడ్లీలు.. చట్నీతో కలిసి అందుతాయి. బాగుంది కదా! ఈ ఏర్పాటు బెంగళూరుకు చెందిన ఫ్రెష్‌హాట్ రోబోటిక్స్ అనే స్టార్టప్ సంస్థ ఈ ఇడ్లీ ఎటిఎమ్‌ని లేదా ఇడ్లీ బాట్‌ని. ప్రారంభించింది. 2016లో శరణ్‌హితమత్ అనే ఆయన ఆరోగ్యం బాగోలేని తన కూతురుకి తినిపించడం కోసం ఇడ్లీలు కొందామని ఊరంతా తిరిగినా ఎక్కడా దొరకలేదట. మరోసారి స్నేహితుడు సరేష్ చంద్రశేఖర్‌తో కలిసి బయటకు వెళ్లినప్పుడు చల్లారి పోయి గట్టిగా రాళ్లలా మారిన ఇడ్లీలు పలకరించాయట. దీనికి అప్పటికప్పుడు తయారు చేసే మెషీన్ ఇడ్లీలే మార్గమని చెప్పి ఇద్దరూ కలిసి ఈ ఇడ్లీ బాట్‌ని తయారుచేశారు. మెనూలో ఆర్డర్ ఇస్తే ఒక నిమిషంలో ఇడ్లీలని ఇచ్చేస్తుంది. ఒకేసారి 72 ఇడ్లీలను పన్నెండు నిమిషాల్లో తయారుచేయగలదు. త్వరలో దోసబాట్, రైస్ బాట్ కూడా చేయాలనుకుంటున్నారు వీళ్లు. □

**చెలి చిట్కా**

బూడిద గుమ్మడి కాయగాని లేదా కొబ్బరికాయగాని పసుపురాసి బొట్టు పెట్టి వీధిగుమ్మం ముందు వేలాడగట్టిన ఆ ఇంటి వారికి నరఘోష దృష్టి దోషం తగలదు.

**ఆరోగ్య భాగ్యం**

# అధిక ఆకలి



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

**ఆకలి ఎక్కువగా ఉండడం, కంట్రోల్ లేకుండా ఎక్కువగా తినడం,** ఎంతతిన్నా కడుపు నిండనట్లుండడాన్ని పాలీఫేజియా, హైపర్ ఫాజియా, బులేమియా అని అంటారు.

**రకాలు:** ఇది కంటిన్యూగా నెలలు, సంవత్సరాలుంటే పర్‌సిస్టెంట్ హైపర్‌ఫాజియా అంటారు. కొందరిలో ఆగి ఆగి వస్తుంది. దీన్నే ఇంటర్‌మిటెంట్ హైపర్ ఫాజియా అంటారు. అతిగా జాగింగ్ చేసిన, పనిచేసినా, జిమ్ చేసినా, ఆపరేషన్ తర్వాత, గర్భిణీల్లో, అనారోగ్యం నుండి కోలుకుంటున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉండాన్ని హైపర్ పాగియా (పాలీఫాగియా) అంటారు. అలాగే కొందరిలో నిద్ర పట్టకపోయినప్పుడు బిజీగా ఉన్నప్పుడు రాత్రిళ్ళు తీరిక దొరికేసరికి ఆకలి ఎక్కువుగా ఉండి తెల్లవారేవరకు నిద్ర రాకుండా ఉండడానికి తింటుంటారు. దీన్నే నైట్ డైనింగ్ సింద్రోమ్ అని అంటారు.

**కారణాలు:..** జెనిటిక్ వ్యాధులు, జన్యుపరమైన రుగ్మతలు కడుపులో టేప్‌వార్మ్స్ ఉన్న, గ్రెలీన్ హార్మోన్ ఎక్కువైనా, డయాబెటిస్, రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినా లేదా పెరిగినా, హైపర్ థైరాయిడ్‌జిమ్, గ్రేవ్స్ డిసీజ్, ఆందోళన, డిప్రెషన్ అధిక వత్తిడి వల్ల కార్టిసాల్ హార్మోన్ ఎక్కువైన ఆకలి పెరుగుతుంది. బహిష్టుకి ముందు, పాలిచ్చేటప్పుడు, పిసిఓడి, గర్భం ఉన్నప్పుడు, కార్టికోస్టిరాయిడ్స్, ఇన్సులిన్, ఓరల్ పిల్స్, ఆంటి డిప్రెషన్, ఆంటి సైకోటిక్ మందులు వాడేటప్పుడు ఆకలి ఎక్కువవుతుంది. పాంక్రియాజ్, మెదడులో కంతులున్నప్పుడు తక్కువ కేలరీలున్నా ఆహారం తీసుకోవడం, వల్ల ఎక్కువగా కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల కూడా ఆకలి ఎక్కువవుతుంది.


**లక్షణాలు :** విరేచనాలు, అధిక బరువు లేదా బరువు తగ్గడం, వాంతులు, వికారం, గుండెలో మంట, చిరాకు, పొట్ట ఉబ్బరం, దాహం ఎక్కువ. అధిక మూత్ర విసర్జన, అధిక చెమటలు, నర్వస్‌నెస్, తలనొప్పి, మణుకు, కళ్ళు తిరగడం, నిద్రలేమి ఏకాగ్రత లేకపోవడం, మూడ్ ఛేంజ్స్. సరిగా పనిచేయలేక పోవడం తరచు జబ్బు పడడం, నీరసం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

**రిస్క్ :,.** ఆడవారిలో జెనిటిక్ వ్యాధులున్నా, ఫ్యామిలీ హిస్టరీ ఉన్న, ఆల్కహాల్ త్రాగే వారిలో, డైటింగ్ చేసేవారిలో, దీర్ఘ కాలిక వ్యాధులున్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** నెగటివ్ థాట్స్ రావడం, గుండా జబ్బులు, పంటి, చిగుళ్ళ వ్యాధులు, బహిష్టులు ఇరెగ్యులర్‌గా రావడం, జీర్ణాశయ సమస్యలు, బైపోలార్, డిప్రెషన్ వ్యాధులు, మంధ్యత్వం, ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం, హాని కల్గించుకోవడం, ఆల్కహాల్, డ్రగ్స్ వాడడం, స్థూలకాయం, కృశించిపోవడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు : హోమియో చికిత్స :** ఏ కారణం వల్ల అధిక ఆకలి వచ్చిందో గమనించి చికిత్స చేయాలి. షుగర్, థైరాయిడ్ వ్యాధుల్ని కంట్రోల్‌లో ఉంచాలి. తగిన విశ్రాంతి అవసరం. ఆహారంలో ప్రోటీన్స్ క్రొవ్వు పదార్థాలు తక్కువగా ఉన్న, నీరు సరిగా త్రాగక పోయినా, పీచు పదార్థాలు లేకపోయినా, ఎక్కువగా పండిపదార్థాలు తీసుకోకుండా లైఫ్ స్టయిల్ అలవాట్లని మార్చుకోవాలి ఆల్కహాల్, మందుల వాడకాన్ని మానివేయాలి. బ్రౌన్‌రైస్, క్యారట్, కీర, టమోటా, బీట్‌రూట్ వెజటబుల్ సలాడ్స్, కూరగాయల జ్యూస్‌ల్ని త్రాగాలి. భోజనానికి ముందు నీళ్ళు త్రాగడం, తేలికపాటి వ్యాయామలు చేయడం, మంచిది. ఉదయం అల్పాహారం మానివేయరాదు. ప్రాసెస్ట్ ఫుడ్, జింక్ ఫుడ్ తినరాదు. స్నాక్స్‌గా శనక్కాయ గింజలు, వాల్‌నట్స్, డ్రై ఫ్రూట్స్, బాదం, జీడిపప్పు, కొబ్బరి, మొలకెత్తిన గింజలు, అవిసె గింజలు, పాలు, పెరుగు, మజ్జిగ, ఓట్స్, తృణ ధాన్యాలు కొద్ది కొద్దిగా తీసుకోవాలి. సోడా, టీ, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్, చాక్‌లెట్స్ కాండీలు, స్వీట్స్ తినరాదు. ఫైబర్ ఉన్న ఆపిల్, కివి, ఆరెంజ్, పియర్, పుచ్చకాయ, ద్రాక్ష తీసుకోవాలి. బచ్చలి, మెంతి, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలు తరచుగా తీసుకోవాలి. స్ట్రెస్ తగ్గించుకోవడానికి సంగీతాన్ని వినడం, బుక్స్ చదవడం, యోగా, నడక, ఎక్సర్‌సైజ్‌లు చేయాలి. ఆహారాన్ని స్పీడ్‌గా తినకుండా మెల్లగా నమిలి తినాలి. అన్ని పోషకాలు సులభంగా జీర్ణమయ్యే విధంగా చూసుకోవాలి. అవసరమైతే కౌన్సిలింగ్ తీసుకోవాలి. □

# వయసు తగ్గిస్తుంది..



**తేలిగ్గా జీర్ణమై, గొప్ప పోషకాలను అందించేవాటిలో పిస్తా ముందుంటుంది.** ఇందులో ఎ, బి3,బి5, బి6, సి, ఇ-విటమిన్లు, ప్రోటీన్లు, ఫ్యాట్, పీచు, చక్కెర, పొటాషియం, మెగ్నీసియం, మాంగనీస్, కాపర్ భాస్వరం, ఫోలేట్, ఐరన్, జింక్, కాల్షియంలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. కంటిచూపు మెరుగవు తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఊబకాయం రాదు. పిస్తాపప్పులు వృద్ధాప్యంలో వచ్చే అనేక సమస్యలను నివారిస్తాయి. రక్తపోటును క్రమబద్ధం చేస్తాయి. న్యూరోడీజెనరేటివ్ సమస్యను, కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తాయి. కంటి ఆరోగ్యానికి మేలు చేసే కెరొటినాయిడ్స్ వీటిలో పుష్కలంగా ఉన్నాయి. అలాగే ఈ పప్పుల్లో యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. పిస్తాలోని ఎమినో యాసిడ్స్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచితే..కె-విటమిన్ వయసును కనిపించనివ్వదు. వేయించి, ఉప్పు చల్లిన పిస్తా పప్పులు ఎక్కువ రుచిగా ఉండే మాట నిజమే కానీ పచ్చివి మరింత శ్రేష్టం. ఐస్‌క్రీమ్, పుడ్డింగ్, స్వీట్లు, కుకీస్. వంటి వాటికి పిస్తాపప్పులు అదనపు రుచిని తెస్తాయి. పిస్తా తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాదు, రోజంతా ఉత్సాహంగా ఉండేట్లు చేస్తుంది. ఇవి మేలు చేసేవే అయినపనపటికీ వాతంతో బాధపడే వారు, మూత్రపిండాల సమస్య ఉన్నవారు చాలా తక్కువ తినాలి. నట్ ఎలర్జీ ఉన్నవాళ్లు వీటికి పూర్తిగా దూరంగా ఉండాలి. □

# విగ్రహాల విశిష్టత



**శిల, లోహ విగ్రహాలకు** భిన్నంగా పూరీ దేవాలయంలో దేవతామూర్తులు కర్రతో రూపుదిద్దుకోవటం విశేషం. దారువుతో (కొయ్య) తయారైనందువల్ల ఇక్కడి మూలమూర్తిని దారుబ్రహ్మం అంటారు. అలాగే ఒకే దారువు సుదర్శనమూర్తితో కలిపి నాలుగు విగ్రహాలుగా అయ్యిందని పురాణోక్తి. ఈ విగ్రహాల శిల్పరీతి అపురూపం. ఇక్కడి దేవతలు వదన ప్రధాన దేవతలు. అంటే భావ ప్రకటనకు స్థానమైన ముఖాలే ప్రధానంగా ఉన్న విగ్రహాలు. ఈ ప్రతిమల్లో జ్ఞానేంద్రియాలే ప్రముఖంగా కనిపించటం విశేసం. వీటిని తొలుత చతుర్ముఖ బ్రహ్మ ప్రతిష్ఠించాడన్నది పురాణ వచనం. ఆయన విధించిన నియమాల ప్రకారం-పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ప్రతి అధిక ఆషాఢంలో పూజారులకు కలలో కనిపించే విశేష దారువులు సేకరించి కొత్త విగ్రహాలను మలుస్తారు. పాత ప్రతిమల స్థానంలో కొత్త విగ్రహాలను ప్రతిష్ఠించటం ఆనవాయితీ. ప్రధానమూర్తి నయనాలు గుండ్రంగా, రెప్పలు లేకుండా ఉంటాయి. పరమాత్ముడు రెప్ప వేయకుండా అనుక్షణం కాపాడుతాడు అనటానికిది సాక్ష్యం. పూరీ జగన్నాథుడికి చక్ర నయనుడు అని కూడా పేరు. నల్లని జగన్నాథుడు తెల్లని బలభద్రుడు, పసుపుపచ్చని సుభద్రమ్మలతో పాటు స్తంభాకృతిలో ఉన్న మరో దారువుపై చక్రాయుధ దైవమైన సుదర్శనస్వామి ఈ ఆలయంలో దర్శనమిస్తాడు. □

**ఆధ్యాత్మికం**

# ఈ పండులో పోషకాలు మెండు!



**డ్రాగన్ ఫ్రూట్.. ఈ మధ్య ఎక్కడ చూసినా ఈ విదేశీ పండు చర్చే. ఇప్పుడు మన దగ్గరా వీటిని విస్తారంగా పండిస్తుండటంతో అందరికీ అందుబాటులోకి వచ్చేసింది. మరి ఇంతకీ ఇది చేసే మేలెంటో తెలుసుకుందాం..**

✦ ఇందులో పీచు, మాంస కృతులు, ఇనుము, జింక్, మెగ్నీసియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. నిస్సత్తువ నుంచి బయటపడాలంటే ఈ పండు ముక్కలు కాసిన్ని తింటే చాలు. అలానే రక్తహీనతను అధిగమించాలన్నా ఐరన్ అధికంగా ఉండే వీటిని తీసుకోవచ్చు.

✦ డ్రాగన్ పండులో ఉండే పిటయా అనే పోషకం రోగనిరోధకతను పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ని నాశనం చేసి క్యాన్సర్ ముప్పుని అడ్డుకుంటాయట. ఇక, ఇందులోని ప్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటివి చక్కెర స్థాయుల్ని అదుపు చేస్తాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ని మెరుగుపరుస్తాయి.

✦ ఇక దీని గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మేలు చేసే కొలెస్ట్రాల్‌ని పెంచితే, మెగ్నీసియం గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు, పీచు సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాదు.. బరువూ అదుపులో ఉంటుంది. □

# టీమిండియా కెప్టెన్‌గా సూర్య

## శ్రీలంక పర్యటనకు జట్టు ఖరారు

## ఈ సిరీస్‌కు ఐదుగురు ప్లేయర్లు ఔట్

## జింబాబ్వేలో మెరిసినా హ్యాండిచ్చిన సెలక్టర్లు



**న్యూ ఢిల్లీ:** త్వరలో శ్రీలంకతో జరగబోయే పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం భారత జట్టును ప్రకటించింది. వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనుండగా, టీ 20, వన్డే రెండు జట్లకు శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపియ్యాడు. టీ20 జట్టు కెప్టెన్సీని ఆశించిన హార్థిక్ పాండ్యాకు మొండి చెయ్యి ఎదురైంది. వన్డే జట్టుకు హర్షిత్ రాణా కొత్తగా ఎంపికయ్యాడు. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ వన్డేల్లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. కోహ్లీ కూడా వన్డే జట్టులో ఉన్నాడు. రిషబ్ పంత్, రియాన్ పరాగ్, శుభ్‌మన్‌గిల్, మహ్మద్‌సిరాజ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్, ఖలీల్ అహ్మత్ రెండు జట్లకు ఎంపికయ్యారు. హార్దిక్‌కు మాత్రం వన్డే జట్టులో చోటు దక్క లేదు. ఇక ఇటీవల జరిగిన జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసి టీమిండియా విజయానికి కారకులైన ఆటగాళ్లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) సెలక్టర్లు హ్యాండిచ్చారు. శ్రీలంక పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో టీమిండియా ప్లేయర్లను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ సిరీస్‌తో చాలా మంది ప్రపంచ కప్ గెలిచిన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వచ్చారు. అయితే జింబాబ్వే సిరీస్‌లో అదరగొట్టి రాణించిన ఐదుగురు ప్లేయర్లను మాత్రం పక్కనపెట్టడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. ఈ నెలాఖరులో భారత్ జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు భారత జట్టును ప్రకటించగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే మెరికల్లాంటి ప్లేయర్లను పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. జింబాబ్వే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో ఎడమ చేతి వాటం ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీ సాధించాడు.

కేవలం 46 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. దీంతో పాటు, బౌలింగ్‌లోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన కనపరిచాడు. ఇటాంటి ప్రదర్శన చేసినా అభిషేక్ శ్రీలంక టూర్‌లో లేదు. ఇక లంక పర్యటన కోసం భారత్ టీ 20 జట్టు నుండి యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తొలగించబడ్డాడు. ఇటీవల ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ కోసం జింబాబ్వేలో పర్యటించిన భారత్ జట్టులో రుతురాజ్ సభ్యుడిగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో అతడు 4 మ్యాచ్‌ల్లో 133 పరుగులు చేసి బాగానే ఆకట్టుకున్నా లంక పర్యటనకు మాత్రం ఛాన్స్ దక్కలేదు. ఫాస్ట్ బౌలర్ ఆవేశ్ ఖాన్ జింబాబ్వేలో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడేందుకు అనుమతించినప్పటికీ 6 వికెట్లు పడగొట్టగలిగాడు. దీనితర్వాత కూడా అవేశ్ జట్టులో భాగం కాలేదు.

ఇక ముఖేశ్ కుమార్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో 4 వికెట్లు కూడా తీశాడు.

ఇది అతని కెరీర్‌లో అత్యు త్తమ ప్రదర్శన కూడా కావడం విశేషం. అయినా లంక పర్యటలో టీమిండియాలో చోటు దక్క లేదు. జింబాబ్వే పర్యటనలో టీ 20 ప్రపంచ కప్ హీరోల్లో ఒకడైన కులదీప్ యాదవ్‌కు విశ్రాంతి లభించింది. అందువల్ల అతను శ్రీలంకతో జరిగిన జట్టులో తిరిగి వస్తాడని అందరూ భావించారు కానీ కుల్దీప్ జట్టులో భాగం కాలేదు. వన్డేల్లో అవకాశం వచ్చినా టీ 20కి దూరమయ్యాడు.



## మెగా వేలంలో ఆ ఐదుగురిపైనే గురి

### ఆటగాళ్ల కొనుగోలుకు ఒక్కో ఫ్రాంచైజీకి రూ. 120 కోట్లు!

**న్యూ ఢిల్లీ:** ఆ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) రంగం సిద్ధం చేస్తోంది. ఈ సీజనుకు ముందుగా మెగా వేలం జరగనుండటంతో ఫ్రాంచైజీల రిటైన్ లిస్టులో బోర్డు మరి కొద్ది రోజుల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. తదుపరి వాటిపై ఒక ప్రకటన విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2022 మెగా వేలం మాదిరిగానే 3+1 (ఆంటిఎం)కే భారత్ క్రికెట్ బోర్డు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఈ ప్రతిపాదన కన్ఫర్మ్ అయితే ఫ్రాంచైజీలు అన్నీ కూడా ఐదు సీజ్లనకు సరిపడా బలమైన టీమ్స్‌ను రూపొందించిచాల్సిన పని పడుతుంది. అలాగే రిటైన్ చేసుకునే జాబితాలో కూడా పలు కీలక మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. ఈ క్రమంలోనే సన్ రైజర్స్ హైదరాబాద్ తమ జట్టులో రిటైన్ చేసుకునే జాబితాను ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు సమాచారం అందింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మతో పాటుగా, షాబాజ్ అహ్మద్‌లను రిటైన్ చేసుకుంటుందనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక రైట్ టూ మ్యాచ్ కార్డు కింద హైదరాబాద్ ఆల్ రౌండర్ నితీస్ రెడ్డిని తమ సన్ రైజర్స్ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆ ఫ్రాంచైజీ నిర్వహకులు కావ్యా మారన్ దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే జరిగితే దాదాపు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజ్ స్టార్ ప్లేయర్స్ అందరూ మెగా వేలంలోకి రానున్నారు. ఇక్కడ ఆరెంజ్ ఆర్మీ ఏ మాత్రం దిగులు పడాల్సిన పనిలేదని దీనిపై స్పష్టత కూడా ఇచ్చినట్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్యాట్ కమిన్స్, క్లాసన్, మార్క్‌రమ్, ఫిలిప్స్, జాన్సన్, వాషింగ్టన్ సుందర్, నటరాజన్, హసరంగా, భువనేశ్వర్ కుమార్ లాంటి ఆటగాళ్లను మళ్లీ వేలంలో తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇదే సందర్భంలో కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ లాంటి దిగ్గజ ఆటగాళ్లు మెగా వేలంలో వస్తారనే ప్రచారం జరుగుతుండటంతో కావ్య మారన్ వారిపై ఎక్కువ సొమ్ము వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క అనేక ఫ్రాంచైజీలు తదుపరి మూడు సీజన్లకు రిటైన్ చేయాల్సిన ఆటగాళ్ల సంఖ్యను పెంచాలని భారత్ క్రికెట్ బోర్డును కోరాయి. పాతనిబంధనల ప్రకారం గరిష్టంగా నలుగురు ప్లేయర్లను ఉంచుకునేం దుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చింది. ఇందులో ముగ్గురు భారతీయులు, ఇద్దరు విదేశీ ఆటగాళ్ల కంటే ఎక్కువ ఉండకూడదు. అయితే దీన్ని పెంచాలని పలు ఫ్రాంచైజీలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. ఇక అన్ని ఫ్రాంచైజీల సిఇఒలు ఆటగాళ్ల జీతం పరిమితిని పెంచాలని కోరాయి. ఇది ఐపీఎల్ 2023 నుండి 2024 వరకూ 5 శాతం పెరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కనీసం 10 శాతం పెరుగుదలను చేసే అవకాశాలను బిసిసిఐ పరిశీలిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల మేరకు ఒక ఫ్రాంచైజీ 25 మంది ఆటగాళ్లను (గరిష్టంగా 8 ఓవర్సీస్) కొనుగోలు చేయవచ్చు. అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలకు 110 నుండి 120 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా.

## ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత్‌కు షాక్

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడా సమాఖ్య (ఫిఫా) ర్యాకింగ్స్‌లో భారత్ జట్టుకు షాక్ తగిలింది. మూడు స్థానాలు దిగజారి 124వ ర్యాంక్ దక్కించుకుంది. ఇక ఆసియా టీమ్‌ల జాబితాలో బ్లూ టైగర్స్ 2వ ర్యాంక్‌తో సరిపెట్టుకుంది. తాజాగా ఫిఫా ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాకింగ్స్‌లో అర్జెంటీనా అగ్ర స్థానంలో సొంతం చేసుకుంది. వరుసగా రెండో ఏడాది కోపా అమెరికా కప్ కొట్టడం మెస్సీ సేనను నంబర్ 1 చేసింది. ఫ్రాన్స్ రెండో స్థానంలో నిలవగా, యూరో ఛాంపియన్‌షిప్ గెలుపొందిన స్పెయిన్ మూడో స్థానానికి దూసుకొచ్చింది. ఇక నిరుడు స్వదేశంలో వరుస ట్రోఫీలు గెలిచిన భారత్ ఫుట్ బాల్ జట్టు ఆ తర్వాత తేలిపోయింది. సునీల్ ఛెత్రీ కెప్టెన్‌గా, ఇగర్ స్టిమాక్ హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడు టీమిండియా ప్రపంచ వ్యాప్తంగా 100 లోపు, ఆసియాలో 15 లోపు ర్యాంక్‌లో ఉండేది.

## ఒలింపిక్స్‌లో భారత్‌కు 35 పతకాలు!

**న్యూ ఢిల్లీ:** పారిస్ వేదికగా 2024 ఒలింపిక్స్ ఈవెంట్ అట్టహాసంగా ప్రారంభమవుతోంది. ఇందులో వివిధ దేశాలకు చెందిన ప్లేయర్లు పతకాల వేట కోసం బరిలోకి దిగుతున్నారు. అయితే ఈ సారి భారత్ అథ్లెట్లు ఎక్కువ పతకాలు సాధిస్తారన్న అంచనాలు భారీగానే ఉన్నాయి. వాస్తవానికి భారతదేశం ఒలింపిక్స్‌లో స్వాతంత్ర్యానికి ముందు 1900 సంవత్సరం నుండే పాల్గొంటోంది. అప్పటి నుండి 25 సమ్మర్ ఒలింపిక్స్‌లో మొత్తం 35 పతకాలను గెలుచుకుంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలను కొల్లగొట్టే లక్ష్యంతో భారత్ అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. మొత్తం పతకాల సంఖ్యలో భారత్ సాధించిన సంఖ్య అంతగా ఆకర్షణీయంగా లేకపోయినప్పటికీ ఆల్ టైమ్ టేబుల్లో మాత్రం 57వ స్థానంలో ఉంది. అలాగే భారత్ ఎప్పుడూ వింటర్ ఒలింపిక్స్ పతకాలు గెలవలేదు. ఇక 1896, 1904, 1908, 1912 సమ్మర్ ఒలింపిక్స్‌లో భారత్ పాల్గొన లేదు. ఇక ఇప్పటి వరకూ ఒలింపిక్స్‌లో భారత్ ప్రస్థానాన్ని చూస్తే బ్రిటీస్ పాలనలో ఉండగానే 1900లో భారత్ ఒలింపిక్ అరంగేట్రం చేసింది.

# టెస్టుల్లో ఇంగ్లండ్ విధ్వంసం

## వెస్టిండీస్‌పై ప్రపంచ రికార్డ్



**న్యూ ఢిల్లీ:** టెస్టుల్లో ఇంగ్లండ్ దూకుడును ఏ మాత్రం తగ్గకుండా అత్యున్నత ప్రదర్శనతో అదరగొడుతోంది. ప్రత్యర్థి ఎవరైనా, గడ్డ ఎక్కడైనా బజ్ బాల్ ఆట తీరుతో ఫ్యాన్స్‌ను టెన్షన్లకు గురి చేస్తోంది. ప్రస్తుతం వెస్టిండీస్‌పై సొంత గడ్డపై జరుగుతున్న టెస్టుల్లోనూ ఇంగ్లండ్ ఓ రేంజ్‌లో రెచ్చిపోతోంది. టెస్టులో టీ 20 బ్యాటింగ్ చూపిస్తూ సరికొత్త తీరుకు నాంది పలుకుతోంది. ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమైన రెండో టెస్టులో కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులను పూర్తి చేసుకుంది. ఓపెనరల్ బెన్ డకెట్ చెలరేగడంతో ఇంగ్లండ్ టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకున్న జట్టుగా ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇంగ్లండ్ కేవలం 42 ఓవర్లలోనే 50 పరుగులను బాదేసింది. ఇప్పటి వరకూ ఈ రికార్డ్ ఇంగ్లండ్ పేరిట ఉండటం విశేషం. 1994లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ 4.3 ఓవర్లలో 50 పరుగులు చేసింది. తాజాగా వెస్టిండీస్‌పై చెలరేగడంతో తమ రికార్డ్‌ను తామే బద్దలు కొట్టుకుంది. తొలి ఓవర్లో ఇంగ్లండ్ నాలుగు పరుగులు చేసి క్రాలి వికెట్‌ను కోల్పోయింది. అయితే జయదేశ్ సీల్స్ వేసిన రెండో ఓవర్‌లో డకెట్ నాలుగు ఫోర్లు కొట్టడంతో 19 పరుగులు వచ్చాయి. మూడో ఓవర్లో 12 పరుగులు, నాలుగో ఓవర్లో 9 పరుగులు వచ్చాయి. ఇక ఐదో ఓవర్ తొలి రెండు బంతులకు 6 పరుగులు రావడంతో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు పూర్తి చేసి వరల్డ్ రికార్డ్ నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ డకెట్ 32 బంతుల్లో హాఫ్ సెంచరీ చేయడం విశేషం డకెట్ జోరుతో ఇంగ్లండ్ ప్రస్తుం 24 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లు నష్టానికి 126 పరుగులు చేసింది. క్రీకజ్‌లో పోప్ 45 పరుగులు, రూట్ 7 పరులుగులతో ఉన్నారు. 71 పరుగులు చేసి డకెట్ ఔటయ్యాడు.

# విండోస్ సేవల్లో అంతరాయం..

**ముంబై, జులై 19:** మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రపంచవ్యాప్తంగా పలువురు యూజర్లకు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. ల్యాప్‌టాప్/పిసి స్క్రీన్‌లపై ఈ ఎర్రర్ కనిపించి వెంటనే సిస్టమ్ షట్‌డౌన్ గానీ, రీస్టార్ట్ అవుతోంది. దీంతో యూజర్లు ఎక్స్ వేదికగా ఈ సమస్యను తెలియచేస్తూ పోస్టులు పెడుతున్నారు. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియాలోనూ ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ, బ్యాంకులు తదితర సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోంది. విమాన సేవలు ఆలస్యం, క్యాన్సిలేషన్లకు గురవుతున్నాయి. అమెరికా ఫ్రంటీయర్ ఎయిర్‌లైన్స్ సంస్థ కొన్ని విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోనూ ఇండిగో, ఆకాశ, స్పైస్‌జెట్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సేవలపై దీని ప్రభావం పడింది. మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక కారణాల అంతరాయం వల్ల బుకింగ్, చెక్-ఇన్ సేవల్లో అంతరాయం ఏర్పడొచ్చని ఆయా విమానయాన సంస్థలు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాయి. విండోస్‌లో తలెత్తిన సాంకేతిక అంతరాయంపై మైక్రోసాఫ్ట్ స్పందించింది. మైక్రోసాఫ్ట్ 365 యాప్స్, సర్వీసుల్లో తలెత్తిన సమస్యను పరిష్కరిస్తున్నామని పోస్ట్ చేసింది. మా ప్రయత్నాల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపింది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా అనేకసేవల్లో అంతరాయం ఏర్పడుతోంది. విమాన సర్వీసుల దగ్గరి నుంచి బ్యాంకింగ్ వరకు అనేకరంగాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్య వెంటనే పరి ష్కారం కాకపోతే పెద్దఎత్తున గందరగోళం తలెత్తే సూచనలు కనిపిస్తున్నాయి. భారత్‌లో అనేక దేశీయ విమానయాన సంస్థల్లో చెకిన్, బుకింగ్ సహా విమాన సర్వీసుల వివరాల్లో అంతరాయంఏర్పడింది. ఆస్ట్రేలియాలో వార్తా సంస్థల ప్రసారాల్లోనూ ఇబ్బందులు తలెత్తాయి. బ్రిటిష్ న్యూస్ ఛానెల్ స్కైన్యూస్ కూడా వార్తలను ఎయిర్ చేయడంలో అవాంతరాలు ఎదుర్కొంది. ఆస్ట్రేలియాలోని వూల్‌వర్త్స్ అనే సూపర్‌మార్కెట్ సేవల్లోనూ అంతరాయం తలెత్తింది. పాయింట్ ఆఫ్ సేల్స్‌లో కస్టమర్ల బ్యాంకు కార్డులు కూడా పనిచేయడం లేదు. కొన్ని దేశాల్లో ఆన్‌లైన్‌తో అనుసంధానమై ఉన్న పోలీసుల వ్యవస్థలు సైతం క్రాష్ అయ్యాయి. లండన్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో కూడా సమస్యలు తలెత్తాయి. అక్కడి మెట్రో సర్వీసులు కూడా నిలిచిపోయినట్లు సమాచారం. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలు సైతం దెబ్బతిన్నాయి. అమెరికాలో 911 అత్యవసర సర్వీసుల్లోనూ ఇబ్బందులు ఏర్పడ్డాయి.



## రూల్స్ మార్చిన హెచ్‌సిఎల్ టెక్..

**ముంబై, జులై 19:** భారత ఐటి రంగంలో మార్పులు మెరుపు వేగంతో కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఇన్నాళ్లుగా అనేక ఫ్లెక్సిబిలిటీలను అందుకున్న టెక్కీలకు కష్టకాలం మొదలైంది. గతంలో కఠినమైన రూల్స్ పెట్టే సంస్థగా టిసిఎస్ పేర్కొందినప్పటికీ, తాజా చర్యలతో హెచ్‌డిఎల్ టెక్నాలజీస్ కూడా తానేమీ తక్కువ కాదని చెప్పకనే చెబుతోంది. దీంతో టెక్కీలు ఆందోళనలో ఉన్నారు. దేశంలోని మూడవ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ కొత్త పాలసీని విడుదల చేసింది. దీని ప్రకారం ఉద్యోగుల సెలవులను ఆఫీసులో వారి హాజరుతో అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. దీనిపై తమకు సమాచారం ఉందం టూ మనీకంట్రోల్ పేర్కొంది. కరోనా తర్వాత దాదాపుగా దేశంలోని అన్ని ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి క్యాంపస్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో హైబ్రిడ్ విధానాన్ని అమల్లోకి తెచ్చి వారంలో మూడు రోజులు తప్పకుండా ఆఫీసుల నుంచి పనిచేయాలని సూచించాయి. ఆ తర్వాత టిసిఎస్‌వంటి సంస్థలు వారంలో 5 రోజులు తప్పక ఆఫీసులకు రావాల్సిందేనని ఉద్యోగులను ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో హెచ్‌సిఎల్ టెక్ తన ఉద్యోగులను వారానికి మూడు రోజులు, నెలలో 12 రోజులు ఆఫీసులకు రావాలని సూచించింది. అయితే ఇకపై దీనిని పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడైంది. దీని ప్రకారం ఉద్యోగి కార్యాలయానికి హాజరుకాని ప్రతి రోజు వారి సెలవులను కత్తిరించబడతాయని విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ అభివృద్ధి సంస్థ హైబ్రిడ్ వర్క్ మోడల్‌కి మారిన ఐదు నెలల తర్వాత వస్తోంది. కంపెనీ తీసుకున్న పాలసీ ప్రకారం ఉద్యోగి హాజరును వారి సెలవులకు అనుసంధానించినట్లు హెచ్‌ఆర్ ఈ వారం నుంచి మెయిల్ ద్వారా బృందాలకు తెలియచేస్తున్నట్లు వెల్లడైంది. ఇక్కడ విషయం ఏమిటంటే ఉద్యోగి ఆఫీసులకు రాకుండా పనిచేసినప్పటికీ వారు సెలవులో ఉన్నట్లుగా పరిగణించబడతున్నందున చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ లీవ్ బ్యాలెన్స్ పూర్తయితే అవి వేతనంతో కోతలకు దారితీస్తాయని వారు చెబుతున్నారు. మూడేళ్లలోపు కంపెనీలో పనిచేస్తున్న హెచ్‌సిఎల్ టెక్ ఉద్యోగులు 18 వార్షిక సెలవులతో పాటు ఒక పర్సనల్ లీవ్ పొందేందుకు అర్హులు.



## 20వ అంతస్తు నుంచి దూకిన బిజినెస్ టైకూన్

**వాషింగ్టన్, జులై 19:** అమెరికా వ్యాపారవేత్త జేమ్స్ మైఖేల్ క్లైన్ ఎత్తైన భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. 2000లో ఫాండాంగో మూవీ టికెటింగ్ వ్యాపారాన్ని ప్రారంభించిన ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ 64యేళ్ల జేమ్స్ మైఖేల్ క్లైన్ మంగళవారం ఉదయం మాన్‌హాటన్‌లోని కింబర్లీ హోటల్ 20వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక వార్తా నివేదిక పేర్కొంది. న్యూయార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రకటన ప్రకారం, పోలీసు అధికారులు ఉదయం 10:19 గంటలకు హోటల్‌కు చేరుకుని ఎత్తు నుంచి పడిపోయిన వ్యక్తిని గుర్తించి దర్యాప్తు చేపట్టారు. ఆయన గదిలో సూసైడ్ నోట్ లభించినట్లు తెలుస్తోంది. మైఖేల్ క్లైన్‌కు భార్యపమేలా బిక్లైన్, ఆరుగురుపిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఎన్‌బిసి యూనివర్సల్, వార్నర్ బ్రదర్స్ యాజమాన్యంలో ఉన్న ఫాండాంగోను 2011లో వీడిన తర్వాత, క్లైన్ తన అక్రెటివ్ కంపెనీ ద్వారా అక్యుమెన్, ఇన్సూరియన్, అకోలేడ్‌లను స్థాపించారు. హెడ్జ్ ఫండ్ బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్‌తో సహాఅనేక టెక్ కంపెనీలు, వెంచర్ కేపిటల్ వ్యాపారాలను క్లైన్ నిర్వహించారు. జక్స్‌టాపోస్‌కి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. జంతు సంరక్షణ న్యాయవాది అయిన ఆయన నేషనల్ ఫిష్ అండ్ వైల్డ్ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్‌గా కూడా పనిచేశారు.



# వాణిజ్యం


## రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జులై 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలకు బ్రేక్ వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. వచ్చే వారం కేంద్ర బడ్జెట్ ప్రకటన నేపథ్యంలో ముఖ్యంగా మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో ఒక సెషన్‌లో ఏకంగా రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం రూ.454.4 లక్షల కోట్ల నుంచి రూ.446.4 లక్షల కోట్లకు తగ్గింది. సెన్సెక్స్ ఉదయం 81,585.06 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 738.81 పాయింట్లు క్షీణించి 80,604.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 269.95 పాయింట్ల నష్టంతో 24,530.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.66గా ఉంది. ఇన్ఫోసిస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్స్ ధర కాస్త క్షీణించి 2,414.30 డాలర్ల వద్ద కొనసాగింది. మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన అంతరా యం ప్రభావం తమపై లేదని బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు ప్రకటించాయి. తమ సేవలు యథావిధిగా కొనసాగినట్లు వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించాయి. మైక్రోసాఫ్ట్ తలెత్తిన సాంకేతిక అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్ సేవలతో పాటు లండన్ స్టాక్ ఎక్ఛేంజీలూ ప్రభావితమైన నేపథ్యంలో ఈ మేరకు ప్రకటన విడుదలచేశాయి.



## పేటిఎం నష్టాలు రూ.840 కోట్లు..

**ముంబై, జులై 19:** పేటిఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ నష్టాలు మరింత పెరిగాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఈ కంపెనీ రూ.838.9కోట్ల ఏకీకృత నష్టాన్ని నివేదించింది. క్రితంయేడాది ఇదే మూడునెలల కాలంలో రూ.357 కోట్ల నష్టాన్ని నివేదించింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికపు ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.2,464 కోట్ల నుంచి 33.5 శాతం తగ్గి రూ.1,639 కోట్లకు చేరింది. 'ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ఓనర్‌షిప్ ప్లాన్' నుంచి రూ.545 కోట్లను పక్కన పెడితే తమ ఆదాయం, ఎబిటా అంచనా లకు అనుగుణంగానే ఉందని కంపెనీ తెలిపింది. రెండో త్రైమాసికంలో ఇది మరింత మెరుగవుతుందని పేర్కొంది. వ్యయాల సర్దుబాటు, కార్యకలాపాలు మెరుగవడం అందుకు దోహదం చేస్తుందని తెలిపింది. ఉద్యోగులపై చేసే వ్యయంలో యేటా రూ.400-500 కోట్లు పొదుపు చేయాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. త్రైమాసిక ప్రాతిపదికన ఈ వ్యయంలో తొమ్మిది శాతం తగ్గుదల నమోదైనట్లు కంపెనీ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం రూ.280 కోట్లని కంపెనీ తెలిపింది. మార్కెటింగ్ సేవల నుంచి రూ.321 కోట్లు అందినట్లు వెల్లడించింది. క్రితం త్రైమాసికంతో పోలిస్తే ఇవి తగ్గినట్లు పేర్కొంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో కొన్ని సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు గుర్తుచేసింది. దీంతో చెల్లింపుల ద్వారా వచ్చే ఆదాయం రూ.900 కోట్లుగా నమోదైనట్లు చెప్పిం ది. ఆంక్షల తర్వాత దెబ్బతిన్న కొత్త వారి చేరిక క్రమంగా గాడినపడుతు న్నట్లు వెల్లడిం చింది. పాతవ్యాపారుల వద్ద ఉన్న డివైజ్‌లను కొత్తవారికి అనుసంధాని స్తున్నట్లు తెలిపింది. ఫలితంగా డివైజ్ సబ్‌స్క్రిప్షన్ ఆదాయం పెరుగుతుం దని ఆశాభావం వ్యక్తం చేసింది.



## యూజర్స్ ధోరణిపై ఆర్‌బిఐ, సెబి ఆందోళన..

**న్యూఢిల్లీ, జులై 19:** ప్రజలు తమ పొదుపును ఇన్వెస్ట్ చేసేందుకు కేపిటల్ మార్కెట్‌లను ఎంచుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. బ్యాంకుల్లో పార్క్ చేయడం లేదా పెట్టుబడి పెట్టడం కంటే మార్కెట్స్‌ను మెరుగైనవిగా భావిస్తున్నట్లు చెప్పారు. మోడరన్ బిఎఫ్ఎస్ఐ సమ్మిట్ 2024లో ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ కుటుంబాలు సాధారణంగా పెట్టుబడులకు బ్యాంకులను మొదటి ఎంపికగా చూసేవని దాస్ గుర్తుచేశారు. కానీ కాలం మారుతున్న క్రమంలో కేపిటల్‌మార్కెట్లు, ఇతర ఆర్థిక మధ్యవర్తులకు ప్రాధాన్యత పెరుగుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో వినియోగదారుల ప్రవర్తనలో గుర్తించదగిన మార్పు కనిపించినట్లు పేర్కొన్నారు. మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్స్ వల్ల మంచి రాబడులే కాకుండా పలు ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా లభిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సాంప్రదాయ పెట్టుబడి సాధనాల నుంచి దూరంగా మ్యూచు వల్ ఫండ్స్, ఇతర సేవింగ్స్ పథకాల్లోకి ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రవాహం పెరుగుతూ పోతోందని ఆర్‌బిఐ గవర్నర్ వెల్లడించారు. ఈ మార్పు బ్యాంకింగ్ రంగంపై గణనీయమైన ప్రభావం చూపించనున్నట్లు చెప్పారు. క్రెడిట్, డిపాజిట్ల మధ్య అంత రాన్ని తగ్గించడానికి బ్యాంకులు ప్రత్యామ్నాయ పద్ధతులను అన్వేషిం చాలని సూచిం చారు. ఇదే సమయంలో స్టాక్ మార్కెట్లలో ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్‌లో పెరుగుతూ పోతున్న ధోరణిపై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబికూడా ఆందోళన వ్యక్తం చేసింది. హెడ్జింగ్ కోసం ఉద్దేశించిన ఫ్రేమ్ వర్క్‌ను స్పెక్యులేషన్ పంథాలో ఉపయోగించడం సరికాదని భావిస్తోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.